10-11Pg1exHMNWJQEVRS 1ONG_10-11Pg1exHMNWJQEVRS.qxd 09/Nov/25 11:49 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-11-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 279 పేజీలు: 12 వెల: 6.50

# పేదల ఇంటివద్దకే వైద్యసేవలు

**5 కోట్ల మంది ప్రజల హెల్త్ కార్డులు ఆన్‌లైన్**

**ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికే 'సంజీవని'**

**శంకర ఐ ఫౌండేషన్ సేవలు నిరుపమానం**

**సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రం ప్రారంభించిన సిఎం చంద్రబాబు**



ఆదివారం శంకర ఆస్పత్రిలో ఐ కేర్ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** అనారోగ్యమే నిజమైన పేదరికమని, అందుకే ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఐదు దశాబ్ధాలుగా శంకర ఆస్పత్రి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర కంటి ఆస్పత్రిలో నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని, నిస్వార్థంగా సేవలు చేసే ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

రాబోయే రోజుల్లో ఆరోగ్యం విషయంలో ప్రపంచానికి ఏపి ఒక రోల్ మోడల్‌గా ఉంటుందనే అభిప్రాయాన్ని సిఎం చంద్రబాబు వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు శంకర్ కంటి ఆసుపత్రి చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం సంజీవని పథకాన్ని తీసుకువచ్చింది. రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది హెల్త్ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతాం. ఈ పథకం ద్వారా ప్రతి పేదవాని ఇంటి వద్దకే వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటి వరకూ దాదాపు 32,000 వైద్య శిబిరాలను నిర్వహించి 30 లక్షల మందికి కంటి శస్త్రచికిత్సలు చేసిన ఘనత శంకర కంటి ఆసుపత్రికి దక్కుతుంది. భవిష్యత్తులో వైద్యసేవలను అందరికీ చేరువచేసే విధంగా కృషి చేస్తాం" అన్నారు. >>2



ఆదివారం పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ భేటీ అయిన దృశ్యం

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ భేటీ

**బీహార్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మంత్రి**

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి :** కేంద్ర విద్యాశాఖ మంత్రి, బీహార్ బిజెపి ఎన్నికల ప్రచార కర్త ధర్మేంద్ర ప్రధాన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాట్నాలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బీహార్‌లో ఎన్‌డిఏ విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారు. గతేడాది హర్యానా, ఒడిశా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయంలో ప్రధాన్ కీలక పాత్ర వహించారు. ఇప్పుడు బీహార్‌లో ఎన్‌డిఏ విజయం కోసం తీవ్రంగా కృషిచేస్తున్నారు. బీహార్‌లో మరోమారు ఎన్‌డిఏ సర్కారును గెలిపించేందుకు ప్రధాన్ చేస్తున్న నిర్మాణాత్మక కృషిని మంత్రి లోకేష్ >>2

## ఎస్ఐ, కానిస్టేబుళ్ల భర్తీకి ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ కానిస్టేబుళ్లు, సబ్‌ఇన్స్పెక్టర్(ఎస్ఐ) పోస్టుల భర్తీకి సంబంధించి ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆ మేరకు ప్రభుత్వ కార్యదర్శి వాడ్రేవు వినయచంద్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పోలీసు శాఖలో స్పెషల్ పోలీసు విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అనుమతిని ఇవ్వాలని కోరుతూ డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ప్రభుత్వానికి లేఖ రాసారు. ఈ అంశాన్ని పరిశీలించిన తరువాత సిఎం చంద్రబాబు ఆర్థిక శాఖకు సంబంధిత లేఖను పంపించారు. ఈ శాఖ అన్ని >>2

## అమరావతిలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం

**మొత్తం 3.50 కి.మీ దూరం**

**విజయవాడ, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. రాజధాని నుండి మహానగరం విజయవాడకి నేరుగా కనెక్టివిటి ఏర్పాటు చేసే చర్యల్లో భాగంగా దీనిని చేపట్టనున్నారు. మొత్తం 3.50 కిలోమీటర్ల దూరం కారిడార్‌ను నిర్మించనున్నారు. ఇందులో అమరావతి నుండి విజయవాడ వైపు మొదటి ర్యాంపు 232 మీటర్ల దూరం ఉండనుంది. గుంటూరు వైపు నుండి అమరావతికివచ్చే రెండోర్యాంపు 280 మీటర్లదూరం నిర్మించనున్నారు. విజయవాడ నుండి అమరావతివైపు మూడోర్యాంపు 115 మీటర్లదూరం నిర్మిస్తారు. 2.46 కిలోమీటర్ల దూరం ఎలివేటెడ్ >>2



కుంకీ ఏనుగుకు ఆహారం తినిపిస్తున్న డి. సిఎం పవన్ కల్యాణ్

## మియావకీ ఫారెస్ట్ ప్లాంటేషన్‌కు శ్రీకారం

**ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రం సందర్శన**

**కుంకీ ఏనుగుల ప్రదర్శనను తిలకించిన డి. సిఎం పవన్**

**కుంకీల బాధ్యత చూసే మావటీలకి రూ.50 వేలు బహుమానం**

**పలమనేరు, నవంబరు 9 ప్రభాతవార్త:** మదపుటేనుగుల దాడుల నుంచి పంట పొలాలను, మనుషులను రక్షించేందుకు ప్రత్యేకంగా కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చిన కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం సందర్శించారు. చిత్తూరు >>2



10-11pg2exHMNWJQE 2_10-11pg2exHMNWJQE.qxd 09/Nov/25 11:46 PM Page 1




ఆదివారం అంగోలాలోని లువాండ చేరిన రాష్ట్రపతి ముర్ముకు అక్కడి సైనికాధికారులు ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం

# ఫారెస్ట్ ప్లాంటేషన్‌కు శ్రీకారం

>> జిల్లా, పలమనేరు నియోజకవర్గం, ముసలమడుగు వద్ద ఉన్న శిక్షణ కేంద్రానికి విచ్చేసిన ఆయన ఏనుగుల శిక్షణ, సంరక్షణ తదితర అంశాలను స్వయంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక నుంచి తెచ్చిన నాలుగు కుంకీ ఏనుగులతోపాటు గతంలో ఇదే శిక్షణ కేంద్రంలో ఉన్న మూడు కుంకీలు ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాయి. శిక్షణలో కుంకీ ఏనుగులు చూపుతున్న మెలకువలు, ఇటీవల జరిగిన ఆపరేషన్ల తీరును అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కుంకీ ఏనుగులు ప్రత్యేకంగా చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. క్రమబద్ధంగా కుంకీ ఏనుగులు వరుసగా వస్తూ ఘీంకారం చేస్తూ పవన్ కళ్యాణ్‌కి సెల్యూట్ చేశాయి. అనంతరం అడవిలో లభ్యమయ్యే వివిధ రకాల కలపను ఏనుగుల సహాయంతో ఎలా బయటకు తీసుకువచ్చేది ఏనుగుల చేత ప్రదర్శింపజేశారు. మానవ, ఏనుగుల మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు మదపు టేనుగుల గుంపు, నివాసాలు, పంట పొలాల వైపు వస్తున్నప్పుడు వాటిని ఎలా నియంత్రించాలో ప్రత్యక్షంగా కుంకీ ఏనుగుల చేత చేయించిన ప్రదర్శన ఆకట్టుకుంది. మదపుటేనుగులు అదుపు తప్పినప్పుడు వాటికి ఓ ప్రత్యేకంగా మత్తు ఇచ్చి వాటి కోపాన్ని ఎలా అణిచివేస్తారు అన్నది మావటీలు పవన్ కళ్యాణ్‌కి చూపించారు. మత్తు ఇచ్చే ఇంజెక్షన్ గన్‌ను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కుంకీ ఏనుగులు చేసిన ప్రదర్శనలు ఉప ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏనుగులకు ఆయన స్వయంగా బెల్లం ఆహారం అందించారు. అనంతరం గజరాజుల ఆశీర్వచనం తీసుకున్నారు.

**ముసలమడుగు ఏనుగుల క్యాంపు ప్రారంభోత్సవం**

అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో ముసలమడుగులో ఏర్పాటుచేసిన నూతన ఏనుగుల క్యాంపును డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. అందుకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఏనుగుల క్యాంపులో ఏర్పాటు చేయనున్న గజారామం నగర వనానికి పునాదిరాయి వేశారు. సౌరశక్తితో పనిచేసే వేలాడే అటవీ ఏనుగుల నిరోధక కంచె నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమిపూజ చేశారు.

**మియావకీ తరహా ప్లాంటేషన్‌కి శ్రీకారం**

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు పెంచడం ద్వారా అడవిని పెంపొందించే మియావకీ తరహా ప్లాంటేషన్‌కు, ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్ర వద్ద డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ఉసిరి మొక్కను నాటి పవన్ కళ్యాణ్ ఈ దట్టమైన అడవుల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీటరుకు ఒక్కటి చొప్పున నాటిన మియావకీ ప్లాంటేషన్‌ను స్వయంగా మొబైల్‌లో వీడియో తీసుకున్నారు. మధ్యన పొదలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**మావటీలకి ఉప ముఖ్యమంత్రి రూ.50 వేలు బహుమానం**

కర్ణాటక ప్రభుత్వం నుంచి కుంకీ ఏనుగులను స్వీకరించేటప్పుడు వీటిని జాగ్రత్తగా చూసుకుంటామని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ విధంగానే పలమనేరు ఎలిఫెంట్ క్యాంపులో మావటీలు.. కుంకీల సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్నారు. వారి పని తీరు మెచ్చుకుంటూ, పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులు రూ.50 వేలు బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, అనంతపురం, తిరుపతి ఫారెస్ట్ కన్జర్వేటర్లు యశోద బాయి, చిత్తూరు డిఎఫ్ఓ సుబ్బురాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పేదల ఇంటివద్దకే వైద్యసేవలు

>> **దృష్టిని ప్రసాదిస్తూ మానవాళికి అద్భుతమైన సేవ..**

మానవ సేవనే మాధవ సేవ అని నమ్ముతుంది కాబట్టే...కంచి పీఠం దేశ వ్యాప్తంగా కంటి ఆస్పత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు స్థాపించిన కంచి పీఠం ఆది నుంచి హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడుతోంది. అందులో భాగంగానే ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించారు. హిందూ ధర్మాన్ని తిరిగి బలమైన శక్తిగా మలిచారు. 1977లో ప్రారంభమైన శంకర కంటి ఆస్పత్రి సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో జరిగే స్వర్ణోత్సవ కార్యక్రమానికి నేను హాజరవుతాను. 50 ఏళ్ల వ్యవధిలో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 14 ఐ హాస్పిటల్స్ నిర్మించడం సాధారణ విషయం కాదు. ఇప్పటి వరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం గొప్ప విషయం. దేశవ్యాప్తంగా 2,268 మంది సిబ్బంది పనిచేస్తుండగా 2,576 పడకలు ఉన్నాయి. ఇంత గొప్ప సేవా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న శంకర ఆస్పత్రిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 2003 నుంచి గుంటూరులోని శంకర కంటి ఆస్పత్రి సేవలు అందిస్తోంది. ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇప్పటికి 4 లక్షలకు పైగా ఉచిత కంటి శస్త్రచికిత్సలు, 9లక్షల మందికి పరీక్షలు నిర్వహించారు. 300 పడకల సామర్థంతో, రోజుకు 2,500 నుంచి 3,000 వరకు రోగులకు సేవలు అందిస్తున్నారు. శంకర యొక్క గ్రామీణ సేవా ప్రాజెక్ట్ 'గిఫ్ట్ ఆఫ్ విజన్' కింద ఇప్పటివరకు 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి సేవా గుణానికి నిదర్శనమని సిఎం చంద్రబాబు అన్నారు.

**పేదలకు సేవ చేసే సంస్థలకు ఎల్లప్పుడూ సహకారం..**

జగద్గురు శ్రీఆదిశంకరాచార్య ఆకాంక్షించినట్టు పేదరికంలేని సమాజమేలక్ష్యంగా ముందుకెళ్తున్నాం. రాష్ట్రంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలి. వినూత్నంగా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తెస్తున్నాం. ప్రతి ఒక్కరికీ రూ. రెండున్నర లక్షల ఆరోగ్య భీమా, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు విలువైన వైద్య సేవలు ఈ పాలసీ కింద అందిస్తాం. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ 'సంజీవని' కేంద్రాలు త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం కాపాడడానికి శంకర కంటి ఆస్పత్రిసేవలను స్వాగతిస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు.

**కంచి కామకోటి పీఠం సేవలు అద్వితీయం..**

ఆధ్యాత్మికంగా భక్త జనావళి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ధర్మం, జ్ఞానం, సేవ మూల సిద్ధాంతాలుగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ పీఠాన్ని కొనసాగిస్తున్నారు. సామాజికంగాను పేదలను, ఆపన్నులను ఆదుకునేందుకు కంచి కామకోటి పీఠం విశేషంగా పని చేస్తోందన్నారు. అంతకుముందు ఆస్పత్రిలోని శంకర ఆస్పత్రిలోని పలు విభాగాలను సిఎం చంద్రబాబు సందర్శించి వాటి వివరాలు తెలుసుకున్నారు. శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీకి సిఎం చంద్రబాబు నాయుడు ముకుళిత హస్తాల నమస్కరించి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం సిఎం చంద్రబాబుకు శాలువా తంజావూరు పెయింటింగ్‌ను ఆస్పత్రి నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, ఎమ్మెల్యేలు, శంకర ఐ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

# ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి లోకేష్ భేటీ

>> అభినందించారు. బీహార్‌లో మరోమారు ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటు కాగలదన్న నమ్మకాన్ని లోకేష్ వ్యక్తంచేశారు. ఇక ఆయన మీడియాతో మాట్లాడుతూ బీహార్ బిజెపి ఎన్నికల ప్రచార బాధ్యతలు చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. 'గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బిజెపి గెలుపులో ప్రధాన్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఎ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందించాను" అని లోకేశ్ పేర్కొన్నారు. బీహార్‌లో మరోసారి ఎన్డీఎ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఎ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ వెంట ఎంపీలు సానా సతీష్, గంటి హరీష్, కలిశెట్టి అప్పలనాయుడు ఉన్నారు.

# డిసిఎం పవన్ కాన్వాయ్ తగిలి మహిళకు గాయాలు



**పలమనేరు, నవంబరు 9, ప్రభాతవార్త:** చిత్తూరుజిల్లా పలమనేరులో కుంకీ ఏనుగుల శిక్షణకార్యక్రమంలో పాల్గొన్న డిసిఎం పవన్ కల్యాణ్ తిరుగుప్రయాణంలో కాన్వాయ్‌లో కారు ఓ మహిళకు తగిలింది. ఆదివారం ఉదయం ఏకంగా ఆ కారుచక్రం మహిళ కాలుపై వెళ్లడంతో తీవ్రగాయాలయ్యాయి. పలమనేరు పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది. పవన్ తిరుగుప్రయాణంలో ఆయన్ను చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున గుమికూడారు. అక్కడ వారినిపోలీసులు అదుపుచేయలేక హేమలత అనే మహిళకు తగిలి కాలుకి బలమైనగాయాలయ్యాయి. సెక్యూరిటీ సిబ్బంది తోసేయడంతో ఆమె కాలు విరిగింది. పలమనేరు ఆస్పత్రిలో ఆమె కాలుకి శస్త్రచికిత్స చేసివైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# ఉత్తర్వులు జారీ

>> అంశాలను క్షుణంగా పరిశీలించిన మీద ఎస్ఐ పోస్టులు 26, కానిస్టేబుళ్ల పోస్టులు 291 ఖాళీల భర్తీకి ప్రభుత్వం అనుమతినిస్తూ జీవో జారీ చేసింది. ఇక పోలీసు శాఖ ఈ దిశలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాల్సి ఉంది.


ఆదివారం పెదకాకాని శంకర ఆసుపత్రిలో శ్రీ విజయేంద్ర సరస్వతిస్వామి ఆశీస్సులు తీసుకుంటున్న సిఎం చంద్రబాబు

# ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం!

>> కారిడార్ ఏర్పాటు చేస్తారు. దీనిలో రైల్ ఓవర్ బ్రిడ్జి 99.6 మీటర్లు ఉండనుంది. మొత్తం ప్రాజెక్టులో ఒక మేజర్, ఒక మైనర్ వంతెనలు ఉండనున్నాయి. రెండోచోట్ల వాహనాలకు వీలుగా అండర్‌పాస్‌లు కల్పిస్తారు. ఒకచోట ట్రంపెట్ ఇంటర్ ఛేంజ్ నిర్మించనున్నారు. ఉండవల్లి సమీపంలోని కొండవీటి వాగు లిఫ్ట్ సమీపంలో ప్రారంభమయ్యే ఈ కారిడార్ మణిపాల్ ఆస్పత్రి వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారితో కలవనుంది. ఈ మేరకు ఆర్వీ అసోసియేట్స్ రూపొందించిన మాస్టర్‌ప్లానులో పొందుపరిచారు.

దీని ప్రకారం ఉండవల్లి సమీపంలోని కొండవీటివాగు లిఫ్ట్ సమీపంలో ఉన్న గుంటూరు పంపింగ్ స్టేషన్ ట్యాంకు వెనుకభాగం నుండి కారిడార్ ప్రారంభమవుతుంది. ఇక్కడ దీనికి జంక్షన్ ఏర్పాటు చేయనున్నారు. అక్కడ నుండే రెండోవైపు ప్రస్తుతం కొండవీటివాగుకు కృష్ణాపశ్చిమ కాలువ దగ్గర నిర్మించిన గేట్ల పక్కనే మరో స్టీల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దీనికోసం ఇటీవల పిల్లర్లు కూడా వేశారు. ఈ బ్రిడ్జి కెవెల్‌రావు కాలనీ వైపు పాత జాతీయ రహదారిపై దిగుతుంది. దీనికోసం అక్కడ నివాసాలు ఖాళీ చేయాలని ఇటీవల మున్సిపల్ అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు. కృష్ణా పశ్చిమ కాలువపై ఉండవల్లి వద్దనున్న వంతెన మీదుగా నిర్మాణం జరుగుతుంది. సీతానగరం కొండకు దక్షి ణ భాగానికి ఆనుకుని బోట్‌యార్డు మీదుగా. కొల్‌కతా చెన్నై ట్రంక్‌రైల్వే లైను దాటుకుని కారిడార్‌ను నిర్మించనున్నట్లు మాస్టర్ ప్లానులో చూపించారు. దీనికోసం అక్కడ ఆర్‌ఓబి నిర్మించనున్నారు. అనంతరం ఎన్‌టిఆర్ కట్టమీదుగా మణిపాల్ ఆస్పత్రి వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై కలువనున్నారు. దీనికోసం అక్కడ ట్రంపెట్ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు త్రీఆర్మ్ రోడ్డు నిర్మిస్తారు. దీనిలో ఒకటి విజయవాడ వైపుకు, రెండోది గుంటూరువైపుకు అనుసంధానం చేయనున్నారు.

# రాష్ట్రానికి అతిపెద్ద ఆర్థిక వనరు వ్యవసాయమే: సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** రైతు సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సిఎం చంద్రబాబు మీడియాతో నేడు ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ రైతాంగ సంక్షేమం ఇతర అంశాలపై మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు, రాష్ట్రానికి,దేశానికి వ్యవసాయమే అతిపెద్ద ఆర్థిక వనరు అనే విషయం ప్రభుత్వం విస్మరించదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుంది. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. రైతుకు ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గి ఉత్పత్తి పెరగాలి. 2014-2019 మధ్య కాలంలో వ్యవసాయ రంగం జిఎస్‌డిపిలో 16.6 శాతం వృద్ధి రేటు సాధించింది. గత ఐదేళ్ల పాలనలో 10 శాతానికి తగ్గిపోయింది. 2024-25లో 15.45 శాతానికి పెంచాం. గత ప్రభుత్వ అసమర్థ పాలనతో రైతులు రోడ్డున పడ్డారు. రబీలో 48 లక్షల ధాన్యం కొనుగోలుకు రూ. 6 వేల కోట్లు మాత్రమే చెల్లించి రూ. 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బకాయిలు క్లియర్ చేశాం. 2024 -25లో 55 లక్షల 79 వేల టన్నుల ధాన్యాన్ని రూ. 12,857 కోట్లకు కొనుగోలు చేశాం. 8 లక్షల రైతులకు 24 గంటల్లోనే వారి అకౌంట్లకు నగదు జమ చేశాం. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.7 వేలు జమ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో టెక్నాలజీ వినియోగించి ఇటీవల తుఫాను నష్టాన్ని గణనీయంగా తగ్గించాం. విపత్తుల్లో నష్టపోయిన రైతులకు 2014-19లో హెక్టారుకు రూ. 20 వేలు అందిస్తే గత ప్రభుత్వం దాన్ని రూ. 17 వేలకు తగ్గించింది. ఎన్డీయే ప్రభుత్వం రాగానే రూ. 25 వేలకు పెంచాం. మూడేళ్లు పంటల బీమా సొమ్ము ఎగ్గొట్టినవారు విమర్శలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే 95 శాతం పంట బీమా చెల్లించాం. మామిడికి రూ. 240 కోట్లు అదనంగా గిట్టుబాటు ధర ఇచ్చాం. పొగాకుకు రూ. 273 కోట్లు ఖర్చుచేశాం. కోకోరైతుకు రూ. 14 కోట్లు ఇచ్చాం. కాఫీకి 50 కేజీల చొప్పున ఎకరాకు రూ. 5 వేలు ఇచ్చాం. మిర్చికి రూ. 130 కోట్లు, టమాటాకు రూ. 12 కోట్లు, ఉల్లి దెబ్బ తిన్న చోట హెక్టారుకు రూ. 50 వేల చొప్పున రూ.100 కోట్లు వ్యయం చేశామని ముఖ్యమంత్రి వివరించారు. సమర్థ నీటి నిర్వహణ, ముందస్తు చర్యల వల్ల రిజర్వాయర్లు 95 శాతం నిండాయి. గత ప్రభుత్వంలో రిజర్వాయర్ల గేట్లను కూడా నిర్వహించలేకపోయారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో జలాశయాలను పూర్తిచేశాం. రాయలసీమలో కరువును జయించాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాట ధర కల్పిస్తున్నాం. డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ, మిగిలిన వారికి 50 నుంచి 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. కౌలు రైతులు అధైర్యపడొద్దు. ఆత్మహత్యలు చేసుకోవద్దు. అన్ని విధాలా ఆదుకుంటాం. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల మార్పిడి చేసుకోవాల్సిన అవసరం ఉంది. మనం పండించిన పంటలను కొన్ని దేశాలు దిగుమతి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. అందుకు కారణం రసాయన ఎరువుల వాడకమే. సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు, పంటలకు సేంద్రీయ ఎరువులను మాత్రమే వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు సూచించారు. జాతీయంగా, అంతర్జాతీయంగా ఎక్కువ డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై అధ్యయనం చేసి, ఎగుమతులకు అనుగుణంగా ఉన్న పంటలనే సాగు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. పంటల డిమాండును ముందే అంచనావేసి అందుకు అనుగుణంగా సాగుచేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశాలు జారీచేసామన్నారు. రైతులు ప్రధానంగా కేంద్రం ప్రారంభించిన పూర్వోదయ పథకాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. ఉండవల్లి నివాసంలో ఉద్యాన పంటలు, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చంద్రబాబు శనివారం చర్చించారు. పూర్వోదయ మిషన్‌లోభాగంగా వ్యవసాయ అనుబంధరంగాల్లో రూపొందించాల్సిన ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా మార్కెట్ పరిధిని విస్తరించాలి. ప్రధాన పంటలతో పాటు అంతరపంటల ద్వారా కూడా రైతుల ఆదాయం రెట్టింపు చేయొచ్చు. మన వాతావరణంలో పండించగలిగే పంటల్ని అధ్యయనంచేసి, వాటిపై రైతులకు అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి రైతునూ పరిశ్రమలకు అనుసంధానం చేసేలా ప్రణాళికలు రూపొందించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు.. ఈ విధంగా చేసినట్లయితే ఏ విధమైన పంటనష్టం వాటిల్లదని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈమేరకు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలని అన్నారు. వీటికి కేంద్రం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. ఉద్యానరంగ రైతులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇలా అందరికీ కలిసొచ్చేలా ఓ వర్క్‌షాప్ నిర్వహించే ఆలోచన జరుగుతుందన్నారు. అన్ని రకాలైన ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబులిటీ వచ్చేలా చూడాలన్నారు.,.

రాష్ట్రంలో ఆక్వాకల్చర్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఆక్వా ఉత్పత్తుల సాగు అంతకు రెట్టింపయ్యేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. రైతు సేవాకేంద్రాల పరిధిలో ఏయే పంటలు ఉన్నాయనే విషయాన్ని విశ్లేషించి, రైతులకు అవగాహన కల్పించేలా కేంద్రాల్లోని సిబ్బందిని సన్నద్ధం చేయాలన్నారు.

# భారత్‌పై దాడులకోసం పాక్‌లో రహస్య ఆర్మీ!

**న్యూఢిల్లీ, నవంబరు 9:** భారతదేశంలో దశాబ్దాలుగా జరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల వెనుక పాకిస్థాన్‌కు చెందిన ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ)లోని ఓ రహస్య విభాగం కీలక పాత్ర పోషిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఎస్-1 అనే కోడ్ పేరుతో పనిచేస్తున్న ఈ యూనిట్, 1993 ముంబై వరుస పేలుళ్ల నుంచి ఇటీవల జమ్మూకశ్మీర్‌లోనిపహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వరకు అనేక దుశ్చర్యలకు సూత్రధారి అని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఎస్1 అంటే సబ్ వెర్షన్ 1. పాకిస్థాన్‌లో సరిహద్దు ఉగ్రవాదాన్ని నడిపించే అతిపెద్ద శక్తి ఇదేనని తెలుస్తోంది. ఈ రహస్య విభాగానికి పాకిస్థాన్ సైన్యానికి చెందిన ఒక కల్నల్ స్థాయి అధికారి నాయకత్వం వహిస్తుండగా, గాజీ 1, గాజీ 2 అనే కోడ్ పేర్లతో ఇద్దరు అధికారులు క్షేత్రస్థాయి ఆపరేషన్లను పర్యవేక్షిస్తున్నారు. ఇస్లామాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ యూనిట్ కార్యకలాపాలకు అవసరమైన నిధులను ఎక్కువగా మాదకద్రవ్యాల విక్రయం ద్వారానే సమకూర్చుకుంటున్నట్లు సమాచారం. ఈ ఎస్1 యూనిట్‌లోని సిబ్బంది అన్ని రకాల బాంబులు, ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌ల (ఐఇడి) తయారీలో నిపుణులు. చిన్నపాటి ఆయుధాలను వాడటంలోనూ వీరికి పూర్తి నైపుణ్యం ఉంది. అంతేకాకుండా, భారతదేశంలోని చాలా ప్రాంతాలకు సంబంధించిన సమగ్రమైన మ్యాప్‌లు వీరి వద్ద ఉన్నాయని నిఘా వర్గాలు భావిస్తున్నాయి.

గత 25యేళ్లుగా ఈవిభాగం చురుగ్గా పనిచేస్తున్నప్పటికీ, దీని పూర్తి కార్యకలాపాల స్వరూపాన్ని భారత భద్రతా ఏజెన్సీలు ఇటీవలే డీకోడ్ చేయగలిగాయి. కేవలం భారత్‌లో దాడులు చేయడమే లక్ష్యంగా పనిచేసే ఎస్-1, పాకిస్థాన్‌లోని జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి అన్ని ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగిఉంది. ఈ యూనిట్ సిబ్బంది ఉగ్రవాద శిక్షణా శిబిరాల్లో పొడవాటి గడ్డాలు పెంచి, స్థానిక సంప్రదాయ దుస్తులు ధరించి ఉగ్రవాదులతో కలిసిపోతారు. తాము ఎస్-1 విభాగానికి చెందిన వారమన్న విషయాన్ని అత్యంత రహస్యంగా ఉంచుతారు. శిక్షణ తీసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు కూడా తమ ట్రైనర్లు ఎవరనేది తెలియకుండా జాగ్రత్త పడతారు. గడిచిన రెండు దశాబ్దాల్లో ఎస్1 వేలాది మంది ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**వారం - వర్జ్యం**

10-11-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
షష్ఠి రా.10.13
పునర్వసు సా.6.54, విశాఖ కార్తె
వర్జ్యం : రా.2.44-తె.4.18
దు.వ.12.16-1.02
2) మ.2.33-3.19
రాహుకాలం - ఉ.7.30-9.00

**వారాఫలం**

మేషం : [illegible]
వృషభం: [illegible]
మిథునం: [illegible]
కర్కాటకం: [illegible]
సింహం: [illegible]
కన్య: [illegible]
తుల : [illegible]
వృశ్చికం: [illegible]
ధనుస్సు: [illegible]
మకరం: [illegible]
కుంభం: [illegible]
మీనం: [illegible]

# ముగిసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్9:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీలతో పాటు అన్ని రాజకీయ పార్టీల ప్రచారం ఆదివారం సాయంత్రం ముగిసింది. బరిలో ఉన్న అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించేందుకు ఇక ఓటరు తీర్పే మిగిలి ఉంది. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు మొత్తం 58 మంది పోటీ పడుతున్న ఈ ఉపఎన్నికల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. సాధారణ ఎన్నికల్లో కంటే ఈ ఉప ఎన్నికలో ఓటింగ్ శాతం పెరుగుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది. ఈనెల 11న జరిగే పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికలఅధికారి ఆర్వీ కర్ణన్ ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు జరిగాయి. కాంగ్రెస్ తరఫున సిఎం ఎ.రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలంతా విస్తృతంగా ప్రచార చేశారు. బిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు,మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు విస్తృతంగా ప్రచారం చేశారు. బిజెపి నుంచి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు,నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు.

# బీహార్ అభివృద్ధికి యువత ఎన్డీయేను గెలిపించాలి

**గుంటూరు, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకమైంది. బీహార్ సర్వతో ముఖాభివృద్ధికి మరోమారు బీహార్ యువత ఎన్డీయేను గెలిపించాల్సిందిగా ఎపి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాట్నా వెళ్లిన లోకేష్... అక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నేను ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ఇక్కడకు రాలేదు. బాధ్యతాయుతమైన భారతీయుడిగా ఇక్కడకు వచ్చాను. బీహార్‌లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకమైందన్నారు. బీహార్ యువత మరోమారు ఎన్డీయేని ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చానని తెలిపారు. మూడు కారణాలతో ఇక్కడ ప్రజలు ఎన్డీయేని గెలిపించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019లో 'ఒక్క ఛాన్స్' పేరుతో వైఎస్సార్సీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం వల్ల శాంతిభద్రతలు క్షీణించి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయన్నారు. దానివల్ల మారాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, అటువంటి పరిస్థితులు బీహార్‌లో తెచ్చుకోవద్దని బీహార్ యువతకు విజ్ఞప్తి చేస్తున్నా అని పేర్కొన్నారు.

బీహార్ అభివృద్ధి కోసం ఎన్డీయేను మరోమారు గెలిపించాలని, బీహార్‌లో మూడు కారణాల వల్ల ఎన్డీయేని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. లీడర్ షిప్ ట్రాక్ రికార్డు - స్వచ్ఛమైన, అవినీతిరహిత పాలన కోసం ఎన్డీయేని గెలిపించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ బీహార్ రూపురేఖలు మార్చేశారని, బీహార్‌లో నాని (నరేంద్ర మోడీ జీ, నితీష్ కుమార్ జీ) నాయకత్వం ఉందన్నారు. ఎపిలో నరేంద్ర మోడీ, నాయుడు నాయకత్వం ఉందని తెలిపారు.

విజన్, సమర్థతతో వారు పాలన చేస్తున్నారని, ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బీహార్ పాత్ర చాలా పెద్దదని పేర్కొన్నారు. బీహార్ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే ఆయన లక్ష్యమన్నారు. రెండో విషయానికొస్తే... డబుల్ ఇంజన్ సర్కారు - బీహార్,

## 'ఒక్కఛాన్స్' పేరుతో ఎపి నష్టపోయింది

### బీహార్‌లో అటువంటి పరిస్థితి రావద్దు: మంత్రి లోకేష్

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల కేంద్రబడ్జెట్‌లో భారీగా నిధులు లభిస్తున్నాయని. మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలకు కేంద్రం సహకరిస్తోందన్నారు. అంతేగాక కేంద్రం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో రాష్ట్రాల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి ఆస్కారమేర్పడుతుంది. చివరగా మూడో కారణం..ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యమన్నారు. గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయని, బీహార్ లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీష్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదం ప్రకటించారని, అందుకు తగ్గట్టుగానే మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తు న్నారన్నారు. బీహార్‌లో ఒక పార్టీ ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెబుతోందని, ఆచరణ సాధ్యం కాని హామీలను బీహార్ యువత నమ్మవద్దన్నారు. ఎన్డీయే భాగస్వామిగా చెబుతున్నామని. రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారతజాతి బలోపేతమవుతుందన్నారు. ప్రధాని మోడీ బీహార్ రూపురేఖలు మార్చేశారన్నారు. సమావేశంలో బీహార్ స్టేట్ మీడియా విభాగం హెడ్, ఎమ్మెల్సీ సంజయ్ మయూక్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, గంటి హరీష్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్'పై అధికారులకు శిక్షణ

## రాష్ట్ర చీఫ్ ఎలక్టొరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) - 2026 అమలు కోసం ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు వివేక్ యాదవ్ తెలిపారు. ఆయన అన్ని జిల్లాల అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ప్రధాన ఎన్నికల అధికారి, సాంకేతిక బృందంతో కలిసి 2022 రోల్‌తో 2025 ఓటర్ల మ్యాపింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎపి స్వాన్ నెట్‌వర్క్ ద్వారా ఇఆర్‌ఒఎస్, ఎఇఆర్‌ఒఎస్, బిఎల్‌ఒలు, సూపర్ వైజర్లకు సంబంధిత ఇఆర్‌ఒ/ఎఇఆర్‌ఒ కార్యాలయాల నుంచి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 11, 12, 13, 14 తేదీల్లో ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. 11న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు, 12న కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, ఎన్‌టిఆర్, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాలకు, 13న గుంటూరు, బాపట్ల,పల్నాడు, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, 14న కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎన్నికల అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. షెడ్యూల్ ప్రకటించిన తేదీల్లో ఆయా ఎన్నికల అధికారులు వారివారి స్థానాల్లో తప్పనిసరిగా వీడియోకాన్ఫరెన్స్‌కు హాజరుకావాలని వివేక్ తెలిపారు.

# మాజీ పోలీసు అధికారుల చుట్టూ పరకామణి వివాదం!

### నేడు సిఐడి విచారణకు ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐ

### కర్త,కర్మ,క్రియలెవరనేది నేడు వెలుగుచూసే అవకాశం



**తిరుపతి,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవునికి భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించే తిరుమలలోని పరకామణిలో 2023లో విదేశీకరెన్సీ చోరీ కేసు వివాదంలో ఇప్పుడు పూర్వ తిరుమల పోలీస్ అధికారులను సిఐడి విచారణ చేయనుంది. ఈ చోరీ కేసులో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారు,ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తరువాత నిందితుడ్ని అరెస్టుచేయకుండా 41ఎ నోటీస్ ఇచ్చి పంపడం వెనుక ఉన్న కారణాలు ఏంటనే కోణంలో విచారణ సాగనుందనేది తెలుస్తోంది. సాధారణంగా చిన్నదొంగతనం చేస్తేనే నిందితుడ్ని అరెస్ట్‌చేసి జైలుకు పంపే పోలీసుఅధికారులు ఏకంగా టిటిడి పరకామణిలో 920 అమెరికన్ డాలర్లు చోరీచేసిన కేసులో ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించాల్సి వచ్చిందనేది ఇప్పుడు సర్వత్రా అనుమానం వ్యక్తమవుతోంది. దీంతో అప్పట్లో టిటిడిలో ఉన్న ఓ ఉన్నతాధికారి, సివిఎస్ఒ, పరకామణి ఏవిఎస్ఒలతోబాటు గతంలో తిరుమల వన్‌టౌన్ సిఐగా పనిచేసిన జగన్మోహన్‌రెడ్డి, టూటౌన్ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మీరెడ్డిలను హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. నేడు తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి గృహంలో పోలీస్ అధికారులను సిఐడి పలు ప్రశ్నలు సంధించి సమాచారం రాబట్టనుంది. నిందితుడైన సివి రవికుమార్ చోరీచేస్తూ పట్టుబడిన ఉదంతంలో గత ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ లోక్‌అదాలత్‌లో కేసు రాజీచేసుకోవడం వెనుక దాగివున్న అసలు కథను ఇప్పుడు గుట్టు విప్పడానికి చూస్తున్నారు. గత రెండురోజుల క్రిందట నిందితుడు సివి రవికుమార్ అతని కుటుంబసభ్యులను సమగ్రంగా సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీ,డిఎస్పీల బృందం వేర్వేరుగా విచారణ చేపట్టి అనేక కోణాల్లో సమాధానాలు రాబట్టింది. ఆ సమాధానాలతో ఇప్పుడు పోలీస్ అధికారులను విచారణ చేస్తున్నారు.ఇప్పటికే రవికుమార్ వినియోగించిన సెల్‌ఫోన్‌నంబర్‌పై ,అతని కుటుంబసభ్యుల ఫోన్‌కాల్స్‌పై, వాట్సాప్ ఛాటింగ్‌లు, ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాల వివరాలు, ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించిన అన్ని రికార్డులను సిఐడి స్వాధీనం చేసుకుని పరిశీలిస్తోంది. 2023లో హుండీకి సమర్పించుకునే విదేశీ కరెన్సీని రవికుమార్ చేతివాటం చూపి చోరీచేశాడనే కోణంలో గత ఏవిఎస్ఒ ఫిర్యాదుపై నమోదైన 24/2023 ఎఫ్ఐఆర్ కేసును తిరిగి పునర్విచారణ చేసేందుకు చర్యలు తీసుకోనున్నారు. అలాగే పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కు నోటీసులు పంపి విచారణ చేయడానికి సిఐడి రంగం సిద్ధం చేసుకుంటోంది. 2023మేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు.అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగించి రాజీచేసుకున్నారనేది ,తదనంతరం జరిగిన లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు, ఎరవకి ఎంత ముట్టిందనేది ఇప్పుడు సిఐడి నిగ్గుతేల్చాల్సిన విషయం. ఏళ్ళతరబడి పరకామణిలో పనిచేసిన రవికుమార్ ఎంత కాలంగా ఈ తతంతంగం నడిపించాడు, భారీ మొత్తంలో దేవుని సొమ్మును చోరీచేసుకెళ్ళాడనేది రెండవదఫా విచారణలో తేల్చనున్నారు. నేడు పోలీస్ అధికారులను విచారణ చేయనున్న సిఐడి బృందం ఆ తరువాత కేసు రాజీ వెనుక ఉన్న పాత్రధారులు ఎవరనేది, ఏమేరకు చేతులుమారి, ఎందరు లబ్ధిపొందారనేది తెలిపోనుంది. తీగలాగితే డొంక కదలనుందనేది టిటిడి వర్గాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది.

# ఇళ్ల దరఖాస్తులకు గడువు 30 వరకు పొడిగింపు

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సొంతిల్లు లేని పేదలకు శాశ్వత గృహాలను అందించే క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. అర్హత కలిగిన వారికి ఇళ్ల మంజూరు చేయడానికి వీలుగా దరఖాస్తు గడువును మరింత పొడిగించింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అసంపూర్తి ఇళ్లను పూర్తి చేయించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. దీనిలో భాగంగా వీటికి అదనపు సాయం ప్రకటించింది. మరోవైపు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద ఆసక్తి, అర్హత కలిగిన వారికి ఇళ్లను మంజూరు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. దీనికి తొలుత కేంద్రం ఈనెల 5 వరకు మాత్రమే గడువు ఇచ్చింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వ కోరిక మేరకు నెలాఖరు వరకు పొడిగించింది. తద్వారా మరో మూడు వారాలపాటు దరఖాస్తుకు అవకాశం ఉంది. దీనివల్ల మరింత మందికి మేలు జరగనుంది.

ఈ పథకంలో అర్బన్, మున్సిపాలిటీ ప్రాంతాల్లో ఉన్న వారికి కేంద్రం తోపాటు, రాష్ట్రం కలిపి రూ. 2.89 లక్షలవరకు ఇస్తున్నాయి. ఇందులో ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్ నిధులు కలిపి ఉన్నాయి. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి కేవలం రూ. 1.59 లక్షలు మాత్రమే వస్తుంది. పీఎంఏవై ద్వారా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోడానికి సిద్ధంగా ఉన్నవారి వివరాలను యాప్‌లో నమోదు చేయిస్తున్నారు.ప్రభుత్వం గడువు పెంచడంతో అర్హులైన వారందరికీ మేలు జరుగుతుంది. ఇది కాకుండా గ్రామీణ పరిధి కింద ఇళ్లు నిర్మించుకో డానికి 298 మంది సిద్ధంగా ఉన్నారు. యూడీఏ కింద దరఖాస్తు చేసుకున్నవారికి అనుమతులు రావాల్సి ఉంది. అర్హత కలిగి ఉన్న ఎవరన్నా పీఎంఏవైను సద్వినియోగం చేసుకోవచ్చు. ఎలాంటి పరిమితులు లేవు. అవకాశం సద్వినియోగం చేసుకోవాలి.

దరఖాస్తులను గృహ నిర్మాణ సంస్థ, సచివాలయాల్లో అందించవలసి ఉంటుందని అధికారులు తెలిపారు. ఇళ్లు లేని పేదలు సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను కలిసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. సొంత స్థలంలో ఇంటి పట్టా తీసుకుని ఉండాలి. లేదంటే ఈనెలాఖరులోపు అందించేలా ఉండాలి. నివాస స్థలంలో లబ్ధిదారు ఫొటో తీసుకోవాల్సి ఉంటుంది. ఇళ్లు లేనట్లు, ఉన్నట్లయితే పాడైపోయిన ఇంటి ఫొటో జత చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగత వివరాల కింద పేరు, లింగం, ఆధార్ కార్డు నంబర్, చరవాణి నంబరును పూరించాలి. బ్యాంక్ ఖాతా నంబర్, పేరు నమోదు.

నరేగా జాబ్ కార్డు నంబరు వివరాలు అందించాలి. ఆధార్ నంబర్‌ను ఉపయోగించే అధికారం ఇవ్వడానికి సమ్మతి పత్రం అప్‌లోడ్ చేయాలి. పీఎంఏవై ఐడీ, ప్రాధాన్యత ఎంపికను ఉపయోగించాలి. ఆపై నమోదు చేసుకోవడానికి ఎంచుకోండి అనే ఐచ్ఛికం వద్ద క్లిక్ చేయడం. ఈ ప్రకియను ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా పూర్తి చేసుకునే సౌలభ్యం ఉంటుంది.

# ఆరోగ్య ఆంధ్రా సాకారానికి ప్రభుత్వం కృషి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ: రక్త నాళాల జబ్బులపై అవగాహన అవసరం




వాస్క్యులర్ వాక్‌థాన్ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో ఆరోగ్య, సుసంపన్న, ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వ్యాధులు గురించి, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటే ఆనందంగా స్వర్ణాంధ్రను సాధించవచ్చని తెలిపారు. వాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వాస్క్యులర్ వాక్ థాన్ ను ఆదివారం నగరంలో నిర్వహించారు. విజయవాడ గవర్నర్ పేట ఐఎంఏ హాల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా విచ్చేసారు. వాక్ థాన్ ను ప్రారంభించారు. ఈ వాక్ బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ వరకు అక్కడి నుంచి తిరిగి ఐఎంఏ హాల్ వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాస్క్యులర్ వ్యాధులు, సర్జరీలు గురించి అవ గాహన కల్పించేందుకు వాక్ థాన్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. వాస్క్యులర్ వ్యా ధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కలిగే ఇబ్బందులు గురించి వాక్ థాన్ ద్వారా వివరిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పిస్తే వారు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరు దీని గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రముఖ వ్యాస్కులర్ సర్జన్ డాక్టర్ కిరణ్ మాకినేని మాట్లాడుతూ వాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా లో 800 మంది వరకు సభ్యులు ఉన్నారని చెప్పారు. నేడు దేశవ్యాప్తంగా 22 ప్రాంతాల్లో అంప్యూటేషన్ ఫ్రీ ఇండియా నినాదంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వాక్ థాన్ ను నిర్వహించినట్లు తెలిపారు. వందలో ఎనభై అంప్యూటేషన్ లు మనం మందులు వాడటం, జాగ్రత్తలు పాటించడం, రక్తనాళాలకు చికిత్స చేయడం ద్వారా నివారించవచ్చని అన్నారు. మధుమేహం ఉన్నవారిలో స్పర్శ తగ్గుతుందని, రక్త ప్రసరణ కూడా తగ్గవచ్చని తెలిపారు. న్యూరోపతి, వాస్క్యు లోపతి, డయాబెటిస్ ఉంటె కాలు పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. వీరు వైద్యుల సలహా మేరకు నడుచుకుంటే ఆ ప్రమాదం నుంచి బయటపడొచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాస్కులర్ సర్జన్ లు, వైద్యులు,

## సెకండరీ ఆస్పత్రులకు 227మంది స్పెషలిస్ట్ వైద్యులు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,నవంబరు 9,ప్రభాతవార్త:** అవసరాల మేరకు 142ఆస్పత్రుల్లో ఇన్ సర్వీసు పిజీ వైద్యుల పోస్టింగ్‌లు 35మంది చొప్పున గైనకాలజిస్టులు,జనరల్ మెడిసిన్ వైద్యులను నియమించినట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ప్రభుత్వ వైద్య సేవల్ని అందించడంలో కీలకపాత్ర వహించే సెకండరీ ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీర్చే విధంగా 227మంది పిజి పూర్తి చేసిన వైదు ్యలు విధుల్లోకి రానున్నట్లు తెలిపారు. ఆస్పత్రులు,సబ్జెక్టుల వారీగా ఈ తాజా పోస్టింగ్ వివరాలను సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు.అదనంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు 155మంది స్పెషలిస్టులు, 100 పిహెచ్‌సిల్లో 155మంది స్పెషలిస్టు వైద్యులు త్వరలో విధుల్లో చేరనున్నారు. 33ఏరియా ఆస్పత్రుల్లో 60మంది,7జిల్లా ఆస్పత్రుల్లో 10మంది,2ఎంసిహెచ్ ఆస్పత్రుల్లో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులకు కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ లిచ్చారు. మొత్తం 227మందిలో 35మంది చొప్పున గైనకాలజిస్టులు,జనరల్ మెడిసిన్ స్పెషలిస్టులు,30మంది జనరల్ సర్జరీ వైద్యులు, 26మంది మత్తు వైద్యులు,25మంది పిల్లల వైద్యనిపుణులు,18మంది ఎముకల వైద్యులు, 17మంది రేడియాలజిస్తులు,15మంది కంటి వైద్య నిపుణులు,9మంది ఇన్ఎన్‌టి స్పెషలిస్టులు సెకండరీ ఆసుపత్రుల్లో సేవలందించనున్నారు. సెకండరీ ఆసుపత్రుల్లో స్పెషలిస్టుల కొరత తీర్చే దిశగా జరిగిన పోస్టింగ్‌ల పట్ల మంత్రి సత్యకు మార్ యాదవ్ హార్షాన్ని వ్యక్తం చేశారు.మొత్తం 243సెకండరీ ఆస్పత్రులుండగా 142ఆస్పత్రుల్లో 227మంది స్పెషలిస్టులు నియమితుల య్యారు.వీరిలో పిల్లల వైద్యులు, రేడియాల జిస్టు, చర్మవ్యాధి నిపుణుడు, పాథా లజిస్ట్ ఉన్నారు.7పిహెచ్‌సీలు, 6ఏరియా ఆస్పత్రుల్లో ముగ్గురు చొప్పున స్పెషలిస్టుల్ని నియమించారు. 31సిహెచ్‌సిలకు ఇద్దరు చొప్పున మరో 13ఏరియా ఆస్పత్రులకు ఇద్దరేసి, 2జిల్లా ఆస్పత్రు లకు ఇద్దరు చొప్పున స్పెషలిస్టులను నియమించడం జరిగింది.

మరో 97ఆస్పత్రులకు ఒక్కరేసి నిపుణులను కేటాయించారు. 2022- 23ఇన్ సర్వీసు డాక్టర్లుగా వివిధ పిజీ కోర్సుల్లో చేరిన మొత్తం 257మంది పిహెచ్‌సి డాక్టర్లు తాజాగా పిజీ కోర్సుల్ని పూర్తి చేయగా వారిలో 227మందిని సెకండరీ ఆస్పత్రుల్లో నియమిం చారు.తగు ఖాళీలు లేనందున మిగిలిన 30మందిని డిఎంఈ ఆస్పత్రుల్లో ట్యూటర్లుగా నియమించబడ్డారు.

# ఒకరికి కొడుకు..మరొకరికి తండ్రి

### విద్యుదాఘాతంతో రెండు కుటుంబాల్లో విషాదం

### ఇరగవరం మండలంలో అలముకున్న విషాదఛాయలు

**తణుకు, నవంబరు 9 ప్రభాతవార్త:** ఆ ఇంటికి ఉన్న ఎకైక వారసుడు, చేతికి అంది వచ్చాడు. ఆసరాగా ఉంటాడనుకుంటున్న తరుణంలో ఆ కొడుకు చనిపోయాడనే చేదువార్త ఒక కుటుంబాన్ని విషాదంతో నింపింది. వివరాల్లోకి వెళితే ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన కరిపెద్ది సింహాద్రి అప్పన్న (53) వరికోత యంత్రాలతో ఆయా ప్రాంతాలకు తిరుగుతూ కోతలు కోయిస్తూ జీవనంసాగిస్తుంటారు. అయితే అదే మండలానికి చెందిన గెద్దం సందీప్ (20) గత కొద్ది నెలల నుంచి సింహాద్రి వద్ద వరికోత యంత్ర డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపధ్యంలో కాకినాడజిల్లా పరిసర ప్రాంతాల్లో కోతలు కోసేందుకు ఐసర్ వ్యాన్ పై కోత యంత్రం వేసుకొని ఆదివారం బయలుదేరారు. ఈ క్రమంలో గండేపల్లి మండలం రామయ్యపాలెం వద్ద వాహనానికి విద్యుత్తు తీగలు అడ్డువస్తున్నాయని వాటిని తప్పించే క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే సింహాద్రి అప్పన్న, సందీప్ మృతిచెందారు. రాపాకకు చెందిన గెద్దం సందీప్‌కు నాన్న లాజరు, అమ్మ ప్రేమలత. ఉన్నారు. నాన్న స్థానికంగా వ్యవసాయం పనులు చేసే స్తుండగా, అమ్మ ఉపాధి నిమిత్తం గల్ఫ్ ప్రాంతం వెళ్లారు. సందీప్‌కు ఇద్దరు అక్కలు పెద్ద అక్కకు వివాహం కాగా, రెండో అక్క డిగ్రీ చదువుతున్నారు. సందీప్ పదో తరగతి అనంతరం చదువు నిలిపివేసి డ్రైవర్‌గా చేరారు. కరిపెద్ది సింహాద్రి అప్పన్నకు భార్య విజయలక్ష్మి, ఇద్దరు కుమారులు వీరస్వామి, వెంకటరమణ ఉన్నారు. పెద్ద కుమారుడు ఇటీవల అమెరికాకు వెళ్లేందుకు సిద్ధపడుతుండగా, చిన్న కుమారుడు వెంకటరమణ బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నారు.

**శోకసంద్రంలో గ్రామాలు:**

ఒకరు కొడుకును, మరొకరు తండ్రిని కోల్పోయిన ఆ కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉన్న ఒక్కగానొక్క వారసుడు తమను విడిచి వెళ్లిపోతే మా కష్టార్జితం ఎవరికంటూ తన తండ్రి, మరో పక్క గల్ఫ్ లో ఉన్న తల్లి గుండెలు బాదుకుంటున్నారు.

అస్తమాను తిట్టుకుంటూ, కొట్టుకుంటూ ఇద్దరు అక్కల ముద్దుల తమ్ముడు ఇకలేడు అనే వార్త వినగానే గుండెలు బాదుకుంటూ నువ్వు మమ్మల్ని విడిచి ఎక్కడికి వెళ్లిపోయావురా, మేము ఎవరితో గోడవపడాలి అంటూ గుండెలు పగిలేలా రోధిస్తున్న వారిని చూసి గ్రామస్తులు కన్నీటిపర్యాంతమయ్యారు. మరో పక్క చేతికొచ్చిన కొడుకులు దగ్గరుండి పెళ్లిచేయాల్సిన తండ్రి వెళ్లిపోతే ఎవరు పట్టించుకుంటారు మమ్మల్ని అంటూ ఆ కుటుంబికులు రోధిస్తున్నారు.

## హిందాల్కో ఏర్పాటుతో యాపిల్ గ్లోబల్ సప్లై చైన్ లోకి ఏపి: మంత్రి లోకేష్

### వేగవంతమైన అనుమతులతోనే ఈ ఘనత

**విజయవాడ,నవంబరు 9,పభాతవార్త ప్రతినిధి:** ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన హిందాల్కో ఇండస్ట్రీట్ రాష్ట్రానికి రావడం మన ఎలక్ట్రానిక్స్ ఎకో సిస్టంలో కీలక మలుపని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో ఏపీ భాగస్వామి కానుందని తెలిపారు. కుప్పంలో రూ.586 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్ ఏర్పాటుతో 613 మందికి ప్రత్యక్షంగా, మరెందరికో పరోక్షంగా,ఉద్యోగాలు,ఉపాధి లభించనున్నాయని ఎక్స్ వేదికగా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు ఇస్తున్న వేగవంతమైన అనుతమతులు,ప్రోత్సాహాల కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. బెంగుళూరుకు 120 కి.మీ. చెన్నైకి 200 కి.మీ దూరంలో వ్యూహాత్మక స్థానంలో కుప్పం ఉంది. భవిష్యత్తులో స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ స్మార్ట్‌ఫోన్లు,ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీలో గ్లోబల్ తయారీ కేంద్రంగా మారనుంది. 2027మార్చి నాటికి ఈ యూనిట్ నుంచి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.




## కూటమి సర్కార్ చెప్పిందేమిటి? చేస్తున్నదేమిటి?

### మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, నవంబరు 9,ప్రభాతవార్త:** అసలు ఏపీలో పరిపాలన జరుగుతుందా? అంటూ కూటమి సర్కార్ వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఫైర్ అయ్యారు. ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి సర్కార్ ఉద్యోగులను మోసం చేసిందని మండిపడ్డారు. మెరుగైన పీఆర్సీ ఇస్తామని, ఉద్యోగులకు ఐఆర్ ఇస్తామన్న హామీని గాలికి వదిలేసిందన్నారు. ఏడాదిన్నర గడిచినా ముఖ్యమంత్రి చంద్రబాబు పీఆర్సీ ఊసు ఎత్తడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 2023లో 12వ పీఆర్సీ ఏర్పాటు చేశామని ఉద్యోగులకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం జీపీఎస్‌ను తీసుకొచ్చిందన్నారు. అసలు కూటమి సర్కార్ చెప్పిందేమిటి? చేస్తున్నదేమిటి? అని ప్రశ్నించారు. 2024 నుంచి గ్యాట్యుటీ, మెడికల్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని . ఇప్పుడు ఉద్యోగులకు ఓపీఎస్ లేదు, జీపీఎస్ లేదు. నో పీఎస్ అయ్యిందన్నారు. ఐదో తేదీ వచ్చినా ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని జనవరి నుంచి పోలీసులకు టీఏ పెండింగ్లో ఉంది అంటూ బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు.

# తిరుమల సమాచారం



## తిరుమలలో అధునాతన కొత్త వంటశాల

### నిర్మాణానికి ముందుకు వచ్చిన ముఖేశ్ అంబానీ

**తిరుమల,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులు ఆకలి అనేది తెలియకుండా రుచిగా,శుచిగా అన్నప్రసాదాలు అందించే తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో అధునాతన కొత్తవంటశాల నిర్మించేందుకు టిటిడి ప్రణాళికలు సిద్ధంచేసింది. ఇందుకు అవసరమైన సహాయసహకారాలను రిలయన్స్ సంస్థ అధినేత ముఖేశ్‌అంబానీ అందించేందుకు ముందుకు వచ్చారు. ఆ దేవదేవుడు శ్రీవారి దివ్యఆశీస్సులతో అత్యున్నత ప్రమాణాలతో కూడిన వంటశాల నిర్మించనున్నట్లు ప్రకటించారు.ఈ కొత్త వంటశాల అధునాతన ఆటోమేషన్‌ను కలిగి ఉంటుందని తెలిపారు. ఆదివారం వేకువజామున తిరుమలకు వచ్చిన ముఖేశ్‌అంబానీ ఆ సంస్థ ప్రతినిధులతో కలసి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. ఆలయం ముందు అంబానీతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి కొత్త అధునాతన వంటశాల నిర్మాణం విషయంగా చర్చించారు. వెంటనే అంబానీ అందుకు సానుకూలంగా ప్రకటన చేశారు. ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరిస్తున్న అన్నప్రసాద ట్రస్ట్ తరపున అధునాతన వంటశాలను నిర్మించేందుకు సహకారంఅందిస్తానని వెల్లడించారు. టిటిడితో కలసి ఈ నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. టిటిడి భాగస్వామ్యంతోబాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ రెండు లక్షలమందికి పైగా భక్తులకు అన్నప్రసాదాలను మరింత నాణ్యతగా రుచిగా తయారుచేసే అందించే సామర్థ్యం ఉండేలా నూతన వంటశాల రానుంది. ప్రతి భక్తుడికి అత్యంత భక్తి ,పరిశుభ్రతతో తయారయ్యే అన్నప్రసాదాలను అందుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాల్లో అన్నప్రసాదాలను అందించాలనే ఆలోచనను ముఖేశ్‌అంబానీ సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికే వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వంటశాలను, వంట పాత్రలను టిటిడి బోర్డు, అధికారులు మార్పుచేసి అధునాతనవి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## పార్వేటమండపంలో మలయప్ప ఉత్సవర్లకు విశేషస్నపనం

### వైభవంగా కార్తీక వనభోజనం



**తిరుమల,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి కార్తీకవనభోజనానికి పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం విచ్చేశారు. ఆదివారం ఉదయం ఆలయంలో కైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయ అర్చకులు, అధికారులు శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామిని బంగారుతిరుచ్చిపై ఆలయం నుండి పార్వేటమండపంకు మంగళవాయిద్యాల నడుమ వేంచేపుచేశారు. అక్కడ ఉత్సవర్లకు విశేష పవిత్ర జలాలతో నీరు,చందనం,కొబ్బరిజలం,పాలు,పెరుగు,తేనె, సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధూపదీపకర్పూర హారతులిచ్చారు. అనంతరం అక్కడ భక్తులకు కార్తీకవనంలో వనభోజనాలు వడ్డించారు. 16వ శతాబ్ధంలో ఈ వనభోజనం చేపట్టిన టిటిడి ఆ తరువాత 2010వ సంవత్సరం నుండి ఈ కార్యక్రమాన్ని టిటిడి పునరుద్దరించింది. భక్తులు వేలాదిమంది పాల్గొని భోజనం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పెద్దజీయ్యం, చిన్నజీయ్యం,టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారు పత్తేదార్ హిమత్‌గిరి, నాయక్, అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవారి దివ్యఆశీస్సులందరిపై ఉండాలి

### సుప్రభాతసేవలో రిలయన్స్ చీఫ్ ముఖేశ్ అంబానీ



**తిరుమల,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రిలయన్స్‌సంస్థ చీఫ్ ముఖేశ్‌అంబానీ ఆకాంక్షించారు.దేవుని నామ స్మరణ జరిగే ప్రతిచోట భక్తి వెల్లివిరుస్తుందని, భక్తులు భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తెలిపారు. ఆదివారం వేకువజామున ముఖేశ్‌అంబానీ ,ఆ సంస్థ ప్రతినిధులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. మహద్వారం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయం లోపల ధ్వజస్తంభానికి నమస్కరించిన అంబానీ ఆనందనిలయంలో శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు.మొక్కులు చెల్లించుకున్నారు .రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అదనపు ఇఒ వెంకయ్య చౌదరి అర్చకులు శ్రీవారి శేషవస్త్రం కప్పి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో ఆద్యంతం భక్తిభావంతోనే గడిపారు.

## శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన



**తిరుమల,నవంబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కపిలేశ్వర ఆలయంలో ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపిన స్వామివారిని అభిషేకం, అర్చన నిర్వ హించారు. అలంకారం తరువాత ఉదయం 7గంటల నుండి మధ్యా హ్నం 12గంటల వరకు బిల్వార్చన అర్చకులు జరిపించారు. ఇందులో లక్షబిల్వపత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం చంద్రశే ఖరస్వామి ఉత్సవమూర్తులు ఆలయ పురవీ ధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 9, ప్రభాతవార్త:** కేరళలోని శబరిమలైలో వెలసిన అయ్యప్ప స్వాముల వారి దర్శనానికి వెళ్ళే భక్తాదుల సౌకర్యార్థం రైల్వేశాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**వయా:గూడూరు, రేణిగుంట మీదుగా తిరిగే రైళ్ళు:**

**..బందరుకొల్లాంబందరు ప్రత్యేక రైళ్ళు:** మచిలీపట్నం నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07101 ప్రత్యేక రైలు ఈనెల 14 నుంచి జనవరి 02 వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 04:30 గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరి శనివారం రాత్రి 10:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి మచిలీపట్నం వెళ్ళే నంబర్ 07102 రైలు ఈనెల 16 నుంచి జనవరి 04 వరకు ప్రతి ఆదివారం తెల్లవారు జామున 02:30 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం 08:00 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. నర్సాపూర్ నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07105 రైలు ఈనెల 16 నుంచి జనవరి 18 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 03:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి మరుసటిరోజు రాత్రి 10:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి నర్సాపూర్ వెళ్ళే నంబర్ 07106 రైలు ఈనెల 18 నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం తెల్లవారు జామున 02:30 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి గురువారం ఉదయం 07:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది.

**కాకినాడ టౌన్‌కొట్టయాం ప్రత్యేక రైళ్ళు:** కాకినాడ టౌన్ నుంచి కొట్టయాం వెళ్ళే నంబర్ 07109 రైలు ఈనెల 17 నుంచి జనవరి 19 వరకు ప్రతి సోమవారం కాకినాడ టౌన్ నుంచి బయలు దేరుతుంది.

తిరుగుప్రయాణంలో కొట్టయాం నుంచి కాకినాడ టౌన్ కు వెళ్ళే నంబర్ 07110 రైలు ఈనెల 18 నుంచి జనవరి 20 వరకు ప్రతి మంగళవారం కొట్టయాం నుంచి బయలుదేరుతుంది.

**చర్లపల్లికొల్లాం ప్రత్యేక రైళ్ళు:** చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07107 రైలు ఈనెల 17 నుంచి జనవరి 19 వరకు ప్రతి సోమవారం చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07108 రైలు కొల్లాం నుంచి ప్రతి బుధవారం బయలు దేరుతుంది.

వార్త

జీవితాన్ని చక్కగా ఉపయోగించుకోవాలనుకునే వారు వృద్ధుల అనుభవం యువకులుగా ఉన్నప్పుడే అలవర్చుకోవాలి.

-విప్లార్స్

# పత్తి రైతులకు దిక్కెవరు?

ఉలవ చేను పెట్టినాయన ఊరకే ఉండక పత్తి సాగు చేసి ప్రాణం మీదకు తెచ్చుకున్నాడన్న సామెత తెలుగునాట విరివిగా వాడుతుంటారు. పత్తి వ్యవసాయానికి ఈ సామెత అక్షరాలా కుదురుతుంది. పత్తి కష్టాలు ఈ నాటివి కావు. నిన్నమొన్నటి భారీ వర్షాలైనా, అతి భారీ వర్షాలైనా, మొంథా తుఫానైనా పత్తి సాగుకు కష్టాలు తెచ్చిపెట్టాయి. పంట నీట తడిసి తేమతో నిండిపోయింది. వరుణుడి స్పర్శను ఎవరూ తప్పించుకోలేరు. ఏదోచేయాలని చూస్తే ఏదో అయ్యిందన్న చందాన కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కపాస్ కిసాన్ మొబైల్‌యాప్'ను రాష్ట్ర సిఎం యాప్‌తో అనుసంధానం చేయడంతో కొత్త చిక్కొచ్చి పడింది. నిన్న మొన్నటి మొంథా తుఫానుతో పత్తి రైతు దిగాలు పడినా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశగా చూస్తున్న సమయంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి షరతులు మరింత బాధిస్తున్నాయి. వర్షప్రభావంతో ఉభయ తెలుగు రాష్ట్రాలలో పత్తి రైతులు భారీగా నష్టపోయారు. చేతికందిన పంట నీటి పాలై పెట్టుబడులు కూడా రాని పరిస్థితులున్నాయి. అయినా ఏదో దేవులాట. ఆంధ్రప్రదేశ్‌లో 2020-2025 ఖరీఫ్ సీజన్‌లో 4.5 లక్షల హెక్టార్లలో పత్తిసాగు జరిగింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా. పత్తి పంట దెబ్బతినడంతో రైతులు కనీస మద్దతు ధరకన్నా తక్కువ ధరకే పత్తి అమ్ముకుంటున్నారు. ఈ సందర్భంగానే కపాస్ కిసాన్ యాప్‌ను కేంద్రం ముందుకు తెచ్చింది. కానీ ఇందులో బాగా తిరకాసు ఉండటం వలన 'తేమ' శాతం విషయంలో రైతులు బంబేలెత్తుతున్నారు. సిఎం యాప్, ఆధార్ ఆధారిత ఈ పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు పూర్తి డిజిటలైజ్డ్ చేయబడిన విధానంలో నిర్వహిస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. 2025-26లో పత్తి మార్కెటింగ్ సీజన్‌లో సమీపంలోని కొనుగోలు కేంద్రంలో స్లాట్ తమ ఉత్పత్తులను అమ్ముకోవచ్చునని ప్రత్యేకించి వార్తా పత్రికల్లోను ప్రకటనవచ్చింది. తెలంగాణలో రైతుల బీమా రికార్డులను డిజిటలైజ్ చేసినందున స్లాట్ బుకింగ్‌కు ముందే వారి రిజిస్ట్రేషన్‌ను తనిఖీ చేసుకోవాలని కోరింది. ఇంతవరకు బాగానే ఉంది. ఇందులో ఉదహరించిన తేమ శాతంలోనే రైతులకు అభ్యంతరాలున్నాయి. తేమ శాతం 8 శాతం మించకపోతే నాణ్యతా ప్రమాణాల ప్రకారం రైతుకు కనీస మద్దతు ధర చెల్లించగలమని సిసిఐ ప్రకటించింది. కొన్ని సడలింపులు కూడా భారీ స్థాయిలోనే ఉంటాయని భావించి రైతు కొనుగోలు కేంద్రాలకు చేరాక ఒక్కొక్కటిగా తెలిసి తమ పత్తి ఉత్పత్తులను ఇక్కడ అమ్ముకోవడం నష్టమనే భావనతో ఉన్నారు. తీరా కేంద్రంలో ఆరా తీస్తే తేమ శాతం 8శాతం మించి 12 శాతానికి చేరుకుంటే, 8 శాతం కంటే ఎక్కువ తేమ శాతం నిష్పత్తిలో మొత్తాన్ని కనీస మద్దతుధరలో తగ్గించి మాత్రమే చెల్లిస్తారని స్పష్టంగా పేర్కొంది. అంతేగాక అధిక తేమ కారణంగా తగ్గింపులు, కోతలు లేకుండా ఉండాలంటే పత్తిని ఆరుదల తర్వాతనే కేంద్రానికి తీసుకురావాలని పత్తి రైతులకు సిసిఐ విజ్ఞప్తి చేసింది. ఈ విధంగా పత్తి ఉత్పత్తులకు తేమ శాతం లింకులన్నీ బయటపెట్టారు. సిసిఐ వైఖరికి నిరసనగా గత రెండు రోజుల పాటు సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లను నిరవధికంగా నిలిపివేయాలని రాష్ట్ర కాటన్ మిల్లర్లు వ్యాపారుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. నిజానికి సిసిఐ దేశవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే తెచ్చినట్లు చెబుతున్న నిబంధనలు జిన్నింగ్ మిల్లుల యాజమానులకు ఏమాత్రం నచ్చినట్లు లేదు. వారే సమ్మెకు పిలుపునిచ్చారు. తెలంగాణలో గత యేడాది వానాకాలం సీజన్‌లో 25 లక్షల మంది రైతులు 43లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేస్తే 21 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సిసిఐ మద్దతు ధరకు కొనుగోలు చేయగలిగింది. అదే సమయంలో జిన్నింగ్ మిల్లులు యాజమానులు, దళార్లు రైతుల ఆధార్ కార్డులు, పాస్ పుస్తకాల జిరాక్స్‌లను తీసి తమవద్దే ఉంచుకొని వారి నుంచి అతి తక్కువ ధరకు ఆ పత్తిని కొనుగోలు చేశారు. తిరిగి ఆ సరుకును నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులకు తోలి మద్దతు ధరకు అమ్మేశారు. దళారులు ఇలా తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకుని లాభాల నార్జించారు. ఈ విషయాన్ని గుర్తించినందునే సిసిఐ కొత్త విధానాన్ని ఆశ్రయించింది. ఇదిలా ఉంటే మరోసమస్య కూడా పత్తి రైతును నడిరొడ్డు మీద నిలబెట్టింది. డైరక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ స్టాటిస్టిక్స్ సంస్థ అంచనాలమేరకు తెలంగాణలో సగటున ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుంది. కాగా దళారులు, జిన్నింగ్ మిల్లుల యాజమానులు అతి తక్కువధరకు రైతుల నుంచి కొన్న సరుకును లాభసాటిగా అమ్ముకోడానికి ఉన్న ఈ అవకాశాన్ని లబ్ధి చేసుకునేవారు. సిసిఐ తాజా నిబంధనల్లో ఎకరానికి 12 క్వింటాళ్ల కోటాను 7 క్వింటాళ్లుగా మార్చడం కూడా దళారులకు లాభాలు తగ్గిపోతున్నాయి. ఈ కారణంచేతనేతమ ఆటలు సాగడం లేదని జిన్నింగ్ మిల్లులు వారు సిసిఐ కొత్త విధానాలను వ్యతిరేకిస్తున్నా రు. ఏ జిల్లా జిన్నింగ్ మిల్లులు ఆ జిల్లాలోని పత్తిని మాత్రమే కొనసాగించాలని ఉన్న నిబంధన పట్ల కూడా వారికి ఆటంకంగా ఉంది. దాంతో ఇలాంటి షరతులతో తాము జిన్నింగ్ మిల్లులను నడపలేమని ఖరాఖండిగా చెప్పారు. ఏమయితేనే అన్ని విధాల పత్తి రైతు మెడమీద నే కత్తి వేటు పడినట్లుంది. పత్తిరైతు, దళారులు, జిన్నింగ్ మిల్లుల మధ్య జరుగుతున్న తేడాపాడాలను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జోక్యంతో పూర్తి అవగాహన కల్పించే విధానాన్ని ప్రభుత్వాలు చేపడితే రైతుల్లో ఆందోళన తగ్గుతుంది.

దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.



అంబేద్కర్

కృతజ్ఞత అన్నది గొప్పగా అలవర్చుకున్న గుణాల ఫలం. దీనిని మనం మోటు మనుషులలో చూడలేం. అంత నాజూకైంది.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### కలవరపరుస్తున్న రైలు ప్రమాదాలు

ఇటీవలి రైలుప్రమాదాలు దేశాన్నికలవరపరిచాయి. అనేక కుటుంబాలు దుర్ఘటనలతోదుఃఖంలో మునిగిపోయాయి. ప్రయాణం సురక్షితమై ఉండాలి కాని ప్రాణాలను ముప్పులో పెట్టే ప్రయాణ మార్గంగా మారడం అత్యంత ఆందోళనకరం. ఈనేపథ్యంలో రైల్వేశాఖ వెంటనే శూన్య ప్రమాద లక్ష్యం (జీరో యాక్సిడెంట్ మిషన్)ను అమలు చేయాలి. ఇదికేవలంఒక ప్రణాళికలేదా నినాదంమాత్రమే కాకుండా, రైల్వే వ్యవస్థ మొత్తం దృక్కోణాన్ని మారుస్తూ, భద్రతను మొదటి ప్రాధాన్యంగా మలచే విధానంగా ఉండాలి. రైల్వే వ్యవస్థలోపాతబడ్డ పట్టాలు, సంకేతాల వ్యవస్థ లోపాలు, యంత్రపరికరాల నిర్వాహణలో నిర్లక్ష్యం, సిబ్బందికి సరైన శిక్షణలో లోటు ఇలాంటి అనేక అంశాలు ప్రమాదా లకు దారితీస్తుంటాయి. వీటిని ఒక్కొక్కటిగా విశ్లేషించి కఠిన చర్యలు తీసుకోవాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వాతావరణ మార్పుల ప్రభావం

మన దేశ ఆర్థికవ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. కానీ ఇటీవలి కాలంలో వాతావరణ మార్పులు ఈరంగంపై తీవ్రప్రభావాన్ని చూపుతున్నాయి. వర్షపాతం విధానం అస్థిరంగా మారడం, ఉష్ణోగ్రతలు పెరగడం, కరవు పరిస్థితులు ఏర్పడటం, వరదలు రావడం వంటి అంశాలు రైతులకు పెద్దసవాలుగా మారాయి. వర్షాలు సమయానికి పడకపోవడం వలన పంటలు ఎండిపోతున్నాయి. మరోవైపు అధిక వర్షాలు పడి నీట మునిగే పరిస్థితులు ఏర్పడి పంటలు నష్టపోతున్నాయి. ఈ పరిస్థితులు పంట దిగుబడిని తగ్గించడమే కాకుండా రైతుల ఆర్థిక పరిస్థితిని కూడా దెబ్బతీస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### పెరుగుతున్న వాయు కాలుష్యం

దేశంలో మహా నగరాలు వాయుకాలుష్య కోరల్లో చిక్కుకునిఉన్నాయి. దేశ రాజధానిఅందులో ప్రధానంగా ఉంది. పౌరులు తమ సొంత జీవన ప్రదేశాలను విడిచి వెళ్లలేరు. నివారణ చర్యలు కాగితాలమీదే ఉన్నంత కాలం వ్యక్తుల బాధ్యత, ఇంగితం ఉండదు. ప్రకృతి రక్షణ, అవసరాల నియంత్రణ మరచిపోతే తెలియకుండానే హానికర వాయువులు ప్రవేశించి వింత వ్యాధులు ప్రబలి, వైద్యానికి నోచుకొని దుస్తితి వస్తుంది.

-బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### పెండింగ్ బకాయిలు చెల్లించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా సంస్థల బంద్ కొనసాగుతోంది. ఇప్పటికే నాలుగు రోజులు పూర్తవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఫార్మసీవంటి అన్ని ప్రొఫెషనల్ కళాశాలలు మూతపడ్డాయి. ఫీరీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నడిమాండ్‌తో 'ఫతి'(ఫెడరేషన్ ఆఫ్‌టీచర్స్ అండ్ ఇన్స్టిట్యూట్స్) పిలుపునిచ్చిన ఈ బంద్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా కొనసాగుతోంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అన్ని ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు ఏకమై బంద్‌ను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేల కోట్ల ఫీరీయింబర్స్మెంట్ బకాయిలను క్లియర్ చేయకపోవడం వల్ల పరిస్థితి విషమంగా మారిందని తెలుస్తుందిఇందులో కనీసం రూ.5వేలకోట్లు వెంటనే విడుదల చేయాలని, మిగతా రూ.5వేల కోట్లను వచ్చే పది నెలల్లో, నెలకు రూ.500కోట్ల చొప్పున చెల్లించాలి.

- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

### పాత్రికేయులతో జాగ్రత్త

జర్నలిస్టులు, పాత్రికేయుల సహాయంతో వారి అండదండలతో వారి రాతలద్వారా లభించినప్రచారంతో గతంలోకొందరు అనాయాసంగ అధికార పగ్గాలను చేపట్టి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోగలిగారు. అయితే కొద్ది కాలానికే వారికి అధికార మదం తలకెక్కింది. అహంకారంతో తమను ఎవరూ ఏమీ చేయలేరని విర్రవీగారు. నియంతలా మారి ఇష్టానుసారం పాలన చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను పాత్రికేయులను చిన్నచూపు చేశారు. వారిని తిట్టి అవమానించారు. ఆ తర్వాత ఏం జరిగింది. ఎవరివల్లనైతే అధికారంలోకి వచ్చారో వారి వల్లనే దాన్ని పోగొట్టుకుని పదవీచ్యుతులయ్యారు.

- శాస్త్రి, హైదరాబాద్

### మందాన్ని విజయం

మందాని విజయం ప్రత్యేకం. ట్రంప్ భావజాలంలో ఉన్న లోతు అయిన చేదు ఆలోచనపై మంచి సాధించిన విజయం కాబట్టి. ఇస్లామిక్ భావజాలన్ని తుడిపేయాలి అనియురప్‌తో సహా మిగితా దేశాలలో జరుగుతున్న భావజాలానికి వ్యతిరేకంగా సాధించిన విజయం కాబట్టి. అయితే ఒకటి మందానిని ఎందుకు మెచ్చుకోవాలి. పాలస్తినాలో జరుగుతున్న నరమేధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నందుకు. రాజ్యం ఎవరి సొత్తు కాదు అని నిరూపించినందుకు.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రోడ్డు ప్రమాదాలను అరికట్టేదెలా?

**ప్రమాకరదరమైన రోడ్డు మలుపులు, గుంతలు, అస్తవ్యస్త డ్రైనేజీలు, బ్రిడ్జ్ పారాపెట్ కట్టడాలు లాంటివి క్రమపద్ధతిలో సరిచేయకపోతే ప్రమాదాలను నివారించటం పోను పోను మరింత కష్టతరమవుతుంది. ఢీకొట్టే వాహనాల ప్రమాదాలు, ముందు జాగ్రత్త చర్యలు రోడ్లపరంగా 'ఇండికేటర్స్' ద్వారా హెచ్చరికలు చేసే సాధనాల ద్వారా, రోడ్ పెట్రోలింగ్ ద్వారా తలపెట్టే బాగా తగ్గిపోవచ్చు. వాణిజ్య వాహనాల మీద నియంత్రణలు చేపట్టాలి. రహదారులను టౌన్లలో రోడ్లను ఉపయోగించే పాదచారుల కోసం ప్రత్యేక రక్షణా విధానాలను, అధ్యయనం చేసి ప్రవేశపెట్టగలుగుతే చాలావరకు ప్రమాదాలు తగ్గిపోతాయి. హైదరాబాద్, బెంగళూర్, ఢిల్లీ, చెన్నయి, కోల్‌కత్తా లాంటి పెద్ద పెద్ద పట్టణాలలో 'రోడ్ ట్రాఫిక్' ఈ మధ్యకాలంలో అపరిమితంగా పెరిగిపోవటం వల్ల నివారణ, నియంత్రణ చర్యలు సరైన విధంగా లేకపోవడం వల్ల రోజురోజుకూ అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికే మించి పోయింది లేదనుకొని తక్షణం తగు చర్యలు తీసుకొంటేనే రోడ్డు ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుంది.**



రావులపాటి సీతారాం రావు

పదే పదే రోడ్డు ప్రమాదాలు సృష్టించే కుటుంబాల నష్టాలు, పసితనంలో ఉన్నవారూ, పెళ్లాడి సంతోషంగా భవిష్యత్తును ఊహించుకొంటున్న నవ వధూవరులూ రహదారులపై సమిధలుగా రాలిపోవటం వల్లించడం వల్ల లాభం ఏమిటి? పాలకులూ ప్రభుత్వాలూ, రహదార్ల నిర్మాణం చేసేవారూ, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్‌లోని ఉద్యోగస్థులూ, చివరకు రోడ్లను వినియోగించుకున్న పాదచారులూ పోలీసులూ ఎవరూ పట్టించుకోనప్పుడు ప్రమాదాల దారి ప్రమాదాలదే, బాధితుల దారి బాధితులదే అస్తవ్యస్త పరిస్థితులు, నిర్లక్ష్య ధోరణులను సమీక్షించుకోవటం వల్ల ప్రయోజనం ఏమిటి అని మనసులను కలుక్కుమనిపించే ప్రశ్నలు తలెత్తక మానవు. నవంబరు 3నాడు మరో ఘోర రోడ్డు ప్రమాదం చేవెళ్ల వద్ద జరిగింది. ఇలాంటి ప్రమాదాలు దేశమంతటా క్రమం తప్పకుండా జరుగుతూనే ఉన్నాయి. దాదాపు 400 మంది రోడ్లను వినియోగించుకుంటున్న పాదచారులూ, వాహనాలు నడిపేవారూ, బస్సుప్రయాణీకులూ ప్రతి రోజూ మన దేశంలో ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. లెక్కలు చూసుకోవటం కాదు ప్రభుత్వాలూ, సంబంధిత అధికారులు నిర్వర్తించాల్సిన కార్యక్రమం తలపెట్టాల్సిన చర్యలూ చాలా ఉన్నాయి. వాటిని విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రభుత్వాలకూ అధికారులకూ బాధ్యత గుర్తు చేసే ప్రయత్నమే ఎవరైనా చేపట్టాలి. చర్యలు సత్వరం తీసుకునే బృహత్తర ప్రణాళికలతోపాటు ఈ ప్రమాదాలు తగ్గే భాగంలోని చర్యలు ప్రతిరోజూ సమీక్షించుకొని ఎంత నిష్పత్తిలో ప్రమాదాలు తగ్గాయి అన్న అంచనాలు కూడా వేసుకుంటూ నివారణ చర్యలు తీసుకున్నప్పుడే కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. అప్పుడే ఈ రహదారులను మృత్యుదారుల పరిధుల్లోంచి మనదేశంలో కొంత వరకైనా తప్పించగలం. మన రాష్ట్రాల్లోనే కాదు మొత్తం దేశంలో చాలా వరకు రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. వీధిలైట్లు ఉండవు. రోడ్డు డివైడర్లు ఉండవు. రోడ్లలోని మలుపులూ ప్రమాదస్థలాలూ తెలిపే సైన్‌బోర్డులు ఉండవు. ఇలా లెక్కేసుకుంటూపోతే చాలా ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలపై ఎన్క్వాయిరీల్లో ఎప్పుడూ తేలేది మానవ తప్పిదాల గురించే. కానీ ప్రమాదాలు చేస్తున్న వాహనాల, వ్యవస్థీకృత తప్పిదాలను గురించి ఎప్పుడో కాని ఆ రిపోర్టులు వెలెత్తిచూపవు. లోతుగా విచారణ చేస్తేనే అసలు కారణాలు బహిర్గతమవుతాయి. అప్పుడే నివారణ చర్యలూ, లోపాలను సరిదిద్దే చర్యలు తీసుకొనే అవకాశం ప్రభుత్వాలకూ, అధికారులకూ ఏర్పడుతుంది. మనదేశంలో అసలు ప్రహసనం డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చే కార్యక్రమంతోనే మొదలవుతుంది. నిర్లక్ష్యాల మొదటిసాక్ష్యం అక్కడే దొరుకుతుంది. మొదటగా ఈ లైసెన్సులు గ్రాంట్ చేసే అధికారులు చూడాల్సింది డ్రైవింగ్ విధానాలను గురించి అప్లయి చేసిన వారికున్న అవగాహనకు సంబంధించిన థియరిటికల్ నాలెడ్జ్ కాదు, (అది అన్ని టెస్టుల తర్వాత తేలిగ్గా అధికారులకు తెలుస్తుంది) లైట్ వెహికల్, హెవీ వెహికల్ నడుపుతున్నప్పుడు నైపుణ్యాన్ని సాధించారా లేదా? జాగ్రత్తలు వాహనాలు నడిపేటప్పుడు ఏ విధంగా




తీసుకోగలరు? అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలను వారి నైపుణ్యంతో కొంతలో కొంతైనా నివారించగలరా అన్నదే ప్రమాదాల నుంచి డ్రైవింగ్ చేసేవారు ఏ విధంగా వాహనాన్ని తమతో ప్రయాణం చేసేవారిని, తమను రక్షించుకోవటానికి అవరమైన రక్షణ చర్యలు తలపెట్టగలరు అన్న విషయంలోని నాలెడ్జిని పరీక్షించే టెస్టులు, నవీన పద్ధతుల్లో రూపకల్పన చేసి, వినియోగించినప్పుడే ఈ పరీక్షలకు నిజమైన అర్థంతోపాటు ప్రయోజనం ఉంటుంది. ఎక్కువ సంఖ్యలో జరిగే సంఘటనల్లో ముఖ్యమైనవి. వెనుక నుంచి వచ్చి గుద్దే వాహనాలే ప్రమాదాలకు బహుళసంఖ్యలో దారి తీస్తున్నాయి. గొందుల్లోంచి వచ్చే ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలూ, టిప్పర్లు, ట్రాక్టర్లూ వెనుకాముందు చూడకుండా వేగంగా వచ్చి యాక్సిడెంట్స్ చేస్తాయి. వాహనాలు ఏ తీరున నడపాలో అన్న అంశాన్ని ప్రత్యేకంగా ఇతర దేశాల్లో మాదిరి అధ్యయనం చేసి, ఆ విధమైన శిక్షణను తప్పనిసరిగా డ్రయివింగ్ లైసెన్సులు పొందాలనుకున్న వారికి ఇచ్చే ఏర్పాటు వ్యవస్థ వీలైతే ప్రభుత్వపరంగా ఉండక తప్పదు. ప్రైవేట్ సంస్థలకు ఒప్పచెబుతే అవినీతికి ఆస్కారం ఉంటుంది. డబ్బులు సంపాదించటమే ధ్యేయంగా పెట్టుకొనే కొన్ని ప్రైవేట్ సంస్థలు ఈ శిక్షణ ప్రక్రియను సొంతం చేసుకొని నిజమైన శిక్షణా విధానాలకు తిలోదకాలు ఇచ్చే అవకాశం ఉంది. అందుకే ఎక్కువ శ్రద్ధ ప్రభుత్వాలు లైసెన్సు ముందు శిక్షణ విధానాన్ని పెట్టే ప్రణాళిక ఉంటే పరిస్థితులు మెరుగుకావచ్చు. డ్రైవింగ్ టెస్టు తూతూ మంత్రంగా ఆర్.టి.వోలు చేయించే అలవాటు మానుకోవాలి. అడ్డగోలుగా లేన్ మార్పులు నిర్లక్ష్య డ్రైవింగ్, సెలఫోన్లు వాడుతూ డ్రైవ్ చేయడం లాంటివి నిత్యకృత్యంగా చేసే వాహనదారులమీద కఠినమైన చర్యలు పోలీసులూ ట్రాన్స్‌పోర్ట్ సంస్థలూ తీసుకోకతప్పదు. అలాంటి సందర్భాల్లో వెనుకా ముందూ చూడకుండా లైసెన్సులు రద్దుచేస్తేనే ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణులకు నిలుపుదల ఉంటుంది. లైసెన్స్‌పొందే వారి నిపుణతను క్షుణ్ణంగా టెస్ట్ చేసే విధానాలు సంబంధిత సంస్థలు ప్రవేశపెట్టాలి. డ్రైవింగ్ లైసెన్స్ పొందటం అంత సులభం కాదు. ఒళ్లు దగ్గర పెట్టుకొని అలవాట్లు లేని చోదకులకే ప్రభుత్వం లైసెన్సులు గ్రాంట్ చేస్తుంది అన్న బలమైన సంకేతం ప్రజల్లోకి వెళ్లినప్పుడే నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు కొంతలో కొంత బ్రేక్ పడే అవకాశాలు మెరుగవుతాయి. 'సేవ్ లైఫ్ ఫౌండేషన్' అనే సంస్థ లైసెన్స్ సేవ్ కేంద్రాలు, 'పాస్‌పోర్ట్ సేవ్ కేంద్రాల మాదిరి ఉండాలి అని ఈ మధ్యబహుళ ప్రచారం చేస్తున్నది. అయిదు ప్రమాదాల్లో ఒక ప్రమాదం తప్పనిసరిగా ఒక వాహనానికి మరొక వాహనం ఎదురుగా బలంగా గుద్దుకొని భయంకరంగా జరిగేవే అని అధ్యయనం చేసిన వారు రిపోర్టులు ఇస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు ఫోర్ లేన్ హైవేస్ మీద, రాంగ్ సైడ్ డ్రయివింగ్‌వల్ల రోడ్లు డివైడర్స్ బాగాలేకపోవడం వల్ల జరిగేవే అని తేల్చి చెబుతున్నారు. నేషనల్ హైవేస్ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ మార్గదర్శక సూత్రాలననుసరించి ఉండాలి అన్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లు లేదు. మోటార్ వెహికల్ చట్టాల్లో ఇలాంటి సూత్రాలననుసరించి మార్పులు, చేర్పులూ చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రమాకరదరమైన రోడ్డు మలుపులు, గుంతలు, అస్తవ్యస్త డ్రైనేజీలు, బ్రిడ్జ్ పారాపెట్ కట్టడాలు లాంటివి క్రమపద్ధతిలో సరిచేయకపోతే ప్రమాదాలను నివారించటం పోను పోను మరింత కష్టతరమవుతుంది. ఢీకొట్టే వాహనాల ప్రమాదాలు, ముందు జాగ్రత్త చర్యలు రోడ్లపరంగా 'ఇండికేటర్స్' ద్వారా హెచ్చరికలు చేసే సాధనాల ద్వారా, రోడ్ పెట్రోలింగ్ ద్వారా తలపెట్టే బాగా తగ్గిపోవచ్చు. వాణిజ్య వాహనాల మీద నియంత్రణలు చేపట్టాలి. రహదారులను టౌన్లలో రోడ్లను ఉపయోగించే పాదచారుల కోసం ప్రత్యేక రక్షణా విధానాలను, అధ్యయనం చేసి ప్రవేశపెట్టగలుగుతే చాలావరకు ప్రమాదాలు తగ్గిపోతాయి. హైదరాబాద్, బెంగళూర్, ఢిల్లీ, చెన్నయి, కోల్‌కత్తా లాంటి పెద్ద పెద్ద పట్టణాలలో 'రోడ్ ట్రాఫిక్' ఈ మధ్యకాలంలో అపరిమితంగా పెరిగిపోవటం వల్ల నివారణ, నియంత్రణ చర్యలు సరైన విధంగా లేకపోవడం వల్ల రోజు రోజుకూ అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికే మించి పోయింది లేదనుకొని తక్షణం తగు చర్యలు తీసుకొంటేనే రోడ్డు ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుంది. ●

# వైద్యరంగంలో ఎఐ పాత్ర ప్రధానం

బి. మధుపాళి

ఇప్పుడు ప్రపంచ యావత్తు ఎఐ మాయాజాలం వైపు కన్నెత్తి చూస్తున్నది అనే మాట సత్యదూరం కాదు. ఇక ఎఐ గురించి సూక్ష్మంగా చెప్పాలంటే ఇది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంటే కృత్రిమ మేధ, ఇది ఏకంగా మనుషుల సహజమైన మేధకు పోటీగా మారబోతుంది అనే ప్రమాద ఘంటికలు ప్రస్తుతం మ్రోగుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక విధంగా చెప్పాలంటే ఇప్పుడు అన్ని రంగాలలో అంటే ఆర్థికరంగం, ఆరోగ్యరంగం, ఈ కామర్స్ రంగం, మార్కెటింగ్, టెలికం రంగం, వ్యవసాయ రంగం, పరిశ్రమల రంగం, భీమా రంగం, పర్యాటక అతిథ్య రంగాలు, మీడియా, వినోద రంగాలు ఇలా ఒకటేమిటి దాదాపు అన్ని రంగాలలోని వారు కూడా (ఏఐ) కృతిమ మేధ టెక్నాలజీని ఇప్పుడు ఉపయోగించుకునే పనిలో భాగంగా ఇప్పటికే చాలా బిజీగా పక్కా ప్రణాళికతో వున్నాయి అనే మాట అక్షరసత్యం. ప్రస్తుతం భారత వైద్య రంగంలో కృతిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ) సృష్టిస్తున్న ప్రభంజనం, విప్లవం అంతా ఇంతా కాదు. ఎందుకంటే భవిష్యత్‌లో వైద్యరంగం అంతా ఏఐ, మెషిన్ లెర్నింగ్, రోబో టెక్స్ పైనే ఆధారపడే పరిస్థితులు స్పష్టంగా మన కళ్ల ముందు కనపడుతున్నాయి. రోగ నిర్ధారణ, సర్జరీ, ఇతర చికిత్సల కోసం ఏఐ టూల్స్‌ను ఈపాటికే మన వైద్యులు వినియోగిస్తున్నారు అనే మాట సత్యం. అంతేకాదు ఇక రోగుల రికార్డులు, ఎక్స్ రే, సీటీ స్కాన్, రక్త పరీక్షలు, జన్యు క్రమ విశ్లేషణ వంటి అంశాల్లో వైద్యులు సిబ్బందికి సహాయకారిగా పనిచేసే ఏఐ ఉపకరణాలెన్నో ఇప్పుడు మనకు అందుబాటులో వుంటున్నాయి. అదేమాదిరి ఇప్పుడు జెట్ స్పీడ్ వేగంతో కూడిన వీర ప్రతాపంతో ఎనలేని సమర్థతను చూపుతున్న ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం వైద్యులు, సిబ్బందికి పని ఒత్తిడిని తగ్గించడంలో అత్యంత హితోధికమైన పాత్రను పోషిస్తున్నది అనే మాట ఎవ్వరూ కాదనలేని వాస్తవం. అంతేకాకుండా క్యాన్సర్, రెటినోపతి, ఊపిరితిత్తుల జబ్బులు, రక్తంలో ఇన్ఫెక్షన్, అరుదైన వ్యాధుల నిర్ధారణలో తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులు అన్ని కూడా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ తమ శ్రమను




తగ్గించుకోవడంతో పాటు, సర్జరీల్లో సైతం ఈ రోబోలను వినియోగించడం ఒక సాధారణ విషయంగా మారిపోవడం అనేది నిజంగా రోజురోజుకు సైన్స్ రంగం కొత్త పుంతలు త్రొక్కుతున్నది అనే వాస్తవాన్ని మనకు బహిర్గతం చేస్తున్నది. ఇంకా చెప్పుకుంటూపోతే జాయింట్ రీప్లేస్‌మెంట్, ఎముకలకు సంబంధించిన ఇతర సర్జరీల్లో రోబోటిక్ సర్జరీల వినియోగం వల్ల సర్జరీ అనంతరం కూడా రోగికి సహజ సిద్ధమైన శరీర ఆకృతి, సర్జరీ సక్సెస్ రేట్ ఎక్కువగా ఉండటాన్ని బట్టి ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం యావత్ మానవాళి ఆరోగ్యంగా జీవించడానికి, అమాంతం వారి ఆయుష్షును పెంచడానికి ఎలాంటి వెలకట్టలేని, అజారామమైన సేవలు అందిస్తుందో మనకు చాలా స్పష్టంగా విశదమవుతున్నది. పైగా ఇది మన కళ్లముందు సాక్షాత్కరిస్తున్న జగమెరిగిన సత్యం కూడా. అదే విధంగా ఈఏఐ సాంకేతిక పరిజ్ఞానం పుణ్యమా అని మానవాళికి జరుగుతున్న సర్జరీల్లో కచ్చితత్వం, తక్కువ కోతలు, రక్తస్రావం లేకపోవడంతో పాటు ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం కూడా తక్కువగా ఉండటం, రోగులకు చేసే సాధారణ చికిత్సలలో పోలిస్తే చాలా త్వరగా వారు కోలుకుంటున్నారు. ఇంకా చెప్పాలంటే ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా వినియోగంలో ఉండటంలో చికిత్సలో కొంత ఎక్కువ ఖర్చు అవుతున్న పరిస్థితి మనకు అయా ఆసుపత్రులలో కనపడుతున్నది. ఏదిఏమైన రానున్నది అంతా ఏఐ సాంకేతిక పరిజ్ఞానమే అనే పచ్చి యదార్థాన్ని రోగుల విషయంలో అవి నిరూపిస్తున్న ఊహకుకూడా అందని పలు అద్భుతమైన ఫలితాలను బట్టి మనకు ఏఐ ప్రాధాన్యత దాని సమర్థత ఏపాటిదో ఉదాహరణలతో సహా మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనడంలో ఎలాంటి సందేహనికి తావు లేదు. ఏమైనా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఇప్పటికే విజయవాడ, గుంటూరు, విశాఖ నగరాలలోని అనేక ఆసుపత్రుల్లో రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిగతా చిన్న చితక నగరాలకు కూడా ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేసే సర్జరీలు అందుబాటులోకి తేగలిగితే అయా ప్రాణాంతకర వ్యాధులతో సతమతమయ్యే రోగులకు ఎంతో కొంత ఉపశమనంలభించడం తథ్యం. అన్నింటికి మించి ఈ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం మున్ముందు వైద్యరంగంలో మరిన్ని ఊహకు కూడా అందని సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలువడం తథ్యం అనే వాస్తవం మనకు బాగా హితబోధ అవుతున్నది. ●

# విద్యుత్ శాఖలో నూతన సంస్కరణలు!

బైరబోయిన వెంకటేశ్వర్లు

కేంద్రం వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ఇటీవల ప్రవేశపెట్టిన విద్యుత్ చట్ట సవరణ బిల్లు 2025తో దేశంలో విద్యుత్ విధానాలు అన్ని మారిపోనున్నాయి. ఇది దేశ చరిత్రలో అతి పెద్ద విద్యుత్ సంస్కరణలుగా చెప్పవచ్చు. కేంద్రం ప్రభుత్వ ప్రకారం ఇప్పటికే దేశంలో అన్ని డిస్కమ్‌ల అప్పులు 6.9 లక్షల కోట్లు దాటాయి. డిస్కమ్‌లను అప్పుల భారీ నుండి తప్పించడానికి, విద్యుత్ పంపిణీ రంగంలో పోటీతత్వం పెంచడానికి , పునరుత్పాదక ఇంధన వనరులను వాడకాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి బిల్లు ముసాయిదాను అభిప్రాయాలు తెలపడానికి నెలరోజుల గడవుతో రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. ఈ చట్ట సవరణ బిల్లు అమల్లోకి వస్తే ప్రతి వినియోగదారుడు మొబైల్ నెట్వర్క్ (ఎయిర్‌టెల్, ఐడియా, బిఎస్ఎన్ఎల్)ల తమకు నచ్చిన విద్యుత్ సప్లయర్‌ను ఎంచుకోవచ్చు. కానీ ఈ బిల్లు ద్వారా కేంద్రం కొన్ని సందేహాలను నివృత్తి చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించే అవకాశం ఉంది. అందులో ముఖ్యమైనవి రాష్ట్రంలో అన్ని వర్గాల వినియోగదారులకు సార్వత్రిక సేవా బాధ్యతగా విద్యుత్ పంపిణీ చేసే ప్రభుత్వడి స్కమ్‌లుఎటిసి నష్టాల వల్ల ప్రతి సంవత్సరం రాబడి, వ్యయాల మధ్య వ్యత్యాసం ఉండి అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కానీ ఈ నూతన విద్యుత్ సవరణ బిల్లు ద్వారా ప్రైవేట్ డిస్కమ్‌లు ఏర్పడడం వల్ల ప్రభుత్వ డిస్కముల ఆదాయం తగ్గుతుంది. ఈ తగ్గిన రాబడితో ఇప్పటివరకు ఉన్న అప్పులు తీర్చడం సాధ్యం కాదు. ఈ అప్పుల గురించి బిల్లులో ఏ ప్రస్తావన కూడా లేదు. ఈ అప్పులు ఎలా తీర్చాలో సందేహం నివృత్తి చేస్తేనే బిల్లు ముందుకు సాగే అవకాశంఉంది. కొత్త విద్యుత్ చట్ట సవరణ ప్రకారం ప్రైవేట్ డిస్కమ్‌లు ప్రభుత్వ డిస్కమ్ నెట్వర్క్‌ను వాడుకొని వీలింగ్ చార్జెస్ చెల్లించి విద్యుత్ పంపిణీ చేసే వెసులుబాటు కల్పించనుంది. దీనివల్ల చాలామంది హై టెన్షన్ విద్యుత్ వినియోగదారులు ప్రభుత్వ డిస్కముల నుండి ప్రైవేట్ డిస్కమ్ మారే అవకాశం ఉంది. దానివల్ల ప్రభుత్వ డిస్కంల రాబడి తగ్గుతుంది. రాష్ట్రం అంతా గుత్తాధిపత్యంల ప్రతి వినియోగదారుడికి విద్యుత్ పంపిణీ చేస్తే వచ్చిన ఆదాయం సరిపోక అప్పులో మునిగిన డిస్కమ్‌లు, కేవలం వీలింగ్ చార్జెస్ ద్వారారాష్ట్రం అంతా విస్తరించి ఉన్న ఈ నెట్వర్క్‌ను మైంటైన్ చేయడం



చాలా కష్టతరమైనది. ఉద్యోగుల జీతాలే పంపిణీ సంస్థలకు గుదిబండలుగా మారుతాయి. ఉద్యోగుల సర్దుబాటు జీతభత్యాలు చెల్లించడం ప్రభుత్వ డిస్కమ్‌లకు పెద్ద సవాల్‌గా మారుతుంది. ఉద్యోగుల నుండి కూడా తీవ్రమైన వ్యతిరేకత వస్తుంది. కొత్త విద్యుత్ సవరణ బిల్లు ప్రకారం ఒకే ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ డిస్కమ్లు విద్యుత్ సరఫరా చేసుకోవచ్చు కానీ ఏ డిస్కమ్ నుండి ఎంత విద్యుత్ వాడారు అని లెక్కించడం చాలా కష్టతరమైనది. లక్షల మంది వినియోదారులలో ఎవరెంత వినియోగించారని లెక్కించడం మనకున్న మీటర్ సాంకేతికత ప్రకారం చాలా కష్టతరమైనది. ప్రస్తుతం డిస్కంలో ఒక వర్గం వారికి తక్కువ ధరకు (గృహాలకు రైతులకు) మరొక వర్గం(పారిశ్రామిక, వాణిజ్య) వారికి ఎక్కువ ధరకు విద్యుత్తు అందిస్తుంది. దీనినే క్రాస్ సబ్సిడీ అంటారు. కానీ కొత్త సవరణ బిల్లు ప్రకారం వీటిని క్రమంగా తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా వినియోగదారులకు ఇచ్చే అవకాశం కల్పిస్తుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తాయో లేదో చూడాలి. ఇది రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు భారం. ప్రభుత్వ డిస్కంలు ఇప్పటి వరకు సార్వత్రిక సేవా బాధ్యతగా ప్రతి వినియోగదారుడి విద్యుత్ లోడ్‌ను రాష్ట్ర కాంట్రాక్టెడ్ కెపాసిటీగా లెక్కిస్తూ దానికి అనుగుణంగా దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎఎస్) చేసుకుంటాయి. ఈ ఒప్పందం ప్రకారం విద్యుత్తు వినియోగించుకున్న వినియోగించుకోకున్న జనరేటింగ్ స్టేషనులకు ఫిక్స్డ్ చార్జీలను చెల్లించాలి. కొత్త విద్యుత్ సవరణ చట్టప్రకారం ప్రైవేట్ డిస్కమ్‌లు నూతన ఒప్పందాలు( పిపిఎ)లు చేసుకుంటే ఈ ప్రభుత్వ డిస్కంలో దీర్ఘకాలిక ఒప్పందాలు మరో ఆర్థిక భారంగా మారుతాయి. పైన పేర్కొన్న అంశాలతో పాటు ప్రైవేట్ డిస్కమ్ కేవలం అధిక రాబడి ఉన్న ప్రాంతాలకే పరిమితమై ప్రభుత్వ డిస్కమ్లో ఆదాయరాబడి తక్కువగా ఉండి, సబ్సిడీదారులకు మాత్రమే పంపిణీ చేయవలసి వస్తే ప్రభుత్వ డిస్కమ్‌లపరిస్థితి ఇంకా దయనీయంగా మారవచ్చు. దీనితో పాటు ప్రకృతి విపత్తులు తుఫాను సంభవించినప్పుడు ప్రభుత్వ డిస్కములుయుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి విద్యుత్ని పునరుద్ధరిస్తాయి. ఇటువంటి సందర్భంలో ప్రైవేట్ డిస్కాంట్‌లో స్పందనఎలా ఉంటుందో చూడాలి అన్న సందేహాలను నివృత్తి అయితేనే ఈ చట్ట సవరణ బిల్లు ఏ ఆటంకం లేకుండా ముందుకు సాగుతుంది. దీనిపై రాష్ట్రాలు ఏం అభిప్రాయాలు తెలుపుతాయో వేచి చూడాలి. ●

Main tab page 111_Main tab page 111.qxd 11/9/2025 11:15 PM Page 1



## ఖాళీ పెట్టెలు.. ఏవీ మందులు..?







**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆర్టీసీ బస్సుల్లోని 'ప్రథమ చికిత్స' పేరుకు పరిమితమైంది. వీటి పెట్టెలు ఖాళీగా దర్శనమిస్తూ సంస్థను నవ్వులపాలు చేస్తున్నాయి. వాహనాల్లో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇవి అందు బాటులో ఉంచుతారు. ఎంతో ఉపయోగకరం. బస్సుల్లో ఇవి మాత్రం చాలా కాలంగా అలంకార ప్రాయంగా ఉన్నాయి. ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్ సీటు వెనుక ఫస్ట్ఎయిడ్ ఆంగ్ల అక్షరాలతో పాటు ఎరుపు రంగు ప్లస్ గుర్తుతో ఈ పెట్టెలు కనిపిస్తుంటాయి. ఎవరైనా వీటిని తెరిచి చూస్తే బండారం బయటపడుతుంది. అవసరమైన వేళ అన్ని ఖాళీగానే కనిపించడంతో విస్తుపోతున్నారు. కొన్ని బస్సుల్లో ఈ బాక్సులే కనిపించడం లేదు. ప్రతి పెట్టెలో ప్రథమ చికిత్సకు అవసరమైన బ్యాండేజ్, దూది, ఆయిట్మెంట్, అయోడిన్, తదితరాలు ఉండేవి. ఎవరైనా గాయపడితే తక్షణం బస్సు సిబ్బంది లేదా తోటి ప్రయాణికులు వీటితో ఉపశమనంగా చికిత్స చేయవచ్చు. వీటిని ఎప్పటికప్పుడు పరిశీలించి కాలం చెల్లిన వాటి స్థానంలో కొత్తవి అందుబటులో ఉంచాలి. అధికారులు సైతం వీటిని పర్యవేక్షిస్తుండాలి. ఇవి అమలవుతున్న దాఖలాలు చాలా కాలంగా కానరావడం లేదు. ఆర్టీసీ విలీనం అనంతరం గత ఐదేళ్లుగా ఇవి నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఒంగోలు డిపోలో ఈ బస్సుల్లో పెట్టెలు ఉన్నా లోపల అంతా ఖాళీగా దుమ్ము దూళితో నిండిపోయాయి. దగ్గర ప్రాంతాల సంగతి అటుంచి దూర ప్రాంతాల బస్సుల్లో బాక్సులే లేవు. తిరుపతి సూపర్ లగ్జరీ బస్సులో విధి నిర్వహణలో ఉన్న ఒక డ్రైవర్‌ను అడిగితే ఫస్ట్ ఎయిడ్ బాక్సు లేదని సమాధానం ఇచ్చారు. మరి ప్రమాదాలు జరిగే సమయాల్లో అంటే ఉన్నతాధికారులతో మాట్లాడాలి అని ఊహించారు. కొన్ని బస్సుల్లో ఉన్న ప్రథమ చికిత్స పెట్టే ఎవరు తెరవకుండా గట్టిగా మూత వేయించి ఉంచారు. ప్రథమ చికిత్స పెట్టెలు అందరికి ఉపయోగపడేలా చూడాలని ఒంగోలు ఆర్టీసీ డిపో యూనియన్ నాయకులు కోరారు.

### ది ఒంగోలు రిటైల్ కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం



**కొత్తపట్నం, ప్రభాతవార్త**

కొత్తపట్నం మండలం నల్లూరి గార్డెన్స్‌లో ది ఒంగోలు రిటైల్ కెమిస్ట్రీ,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులుచే ప్రెసిడెంట్ గణపతి వెంకటరెడ్డి, సెక్రెటరీ కె.వి సత్య నారాయణ, ట్రెజరర్ వాజిగండ్ల ఏడుకొండలు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో వడ చైర్మన్ షేక్ రియాజ్, పి.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారావయ్య, కమ్యూనిటీ కోఆర్డినర్ కొల్లా మధు, ఏ.పీ.సి.డి. ఏ ఫౌండర్ ప్రెసిడెంట్ డి.కృష్ణారెడ్డి, పి.డి.డి.డి.ఏ మాజీ సెక్రటరీ పావులూరి శ్రీధర్, ఓ.ఆర్.సి.డి.ఏ అడ్వైస్ జి.మధుసూదన్ రావు, పి.డి.డి.డి.ఏ సెక్రటరీ వి.సుబ్బారావు, పి.డి.డి.డి.ఏ ట్రెజరర్ కే.సతీష్, ఓ.డబ్ల్యు. ఎం. ఏ సెక్రెటరీ సి.హెచ్ రవి,పి.డి.డి.డి.ఏ ప్రెసిడెంట్ వి.వెంకట్రావు, పి.డి.డి.డి.ఏ ట్రెజరర్ కృష్ణారెడ్డి,పి.డి.డి.డి.ఏ సెక్రటరీ ఎం. రామారావు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం - మంత్రి డోలా

**- లింగన్నపాలెంలో సీఎం పర్యటన ఏర్పాట్లు స్వయంగా సమన్వయం చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర**




**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో ఈనెల 11న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా ఏర్పాట్లను అంగరంగ వైభవంగా సమన్వయం చేస్తున్నారు. పర్యటన ఏర్పాట్లను మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఆదివారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. మంత్రి డోలా మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రప్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారు అని అన్నారు. దేశ, విదేశాల్లో పర్యటిస్తూ పెట్టుబడులను ఆకర్షించేందుకు లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సు ద్వారా 7.2లక్షల ఉద్యోగాల సృష్టి



సాధ్యమవుతుందని వెల్లడించారు. వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్కులు, బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈనెల 11న పీసీపల్లితో పాటు రాష్ట్రంలోని మరికొన్ని ఎంఎస్ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించనున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రకాశం జిల్లా అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించిన మంత్రి , ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి నూతన దిశగా పయనిస్తోందని అన్నారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు, వెలుగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలనే సీఎం సంకల్పం ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చూపుతున్న ప్రత్యేక దృష్టికి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను స్వయంగా చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర:**

ముఖ్యమంత్రి ఈనెల 1వ తేదీ పీసీపల్లి మండలం లింగన్నపాలెం ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులతో సమన్వయం చేసుకుని చేస్తున్నారు. పార్కు ప్రారంభించే ప్రదేశంలో కొత్తగా తారు రోడ్డు నిర్మాణం సైడు కాలవలు ఏర్పాట్లు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభించడం, తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రజలు తరలివచ్చే విధంగా పక్కా ప్రణాళికను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించడం కనిగిరి ప్రజలకు, నిరుద్యోగులకు శుభపరిణామమని, వెనుకబడిన కనిగిరి ప్రాంతాన్ని గుర్తించి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కుమార్‌కు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు అచల రవి, రేటా ఫయాజ్, బైరెడ్డి జయరాంరెడ్డి, బోయళ నారాయణరెడ్డి, ఎర్రి కోటిరెడ్డి, బోదవాడ రమణయ్య, అమీర్ బాబు, ఆంజనేయరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వేమూరి రామయ్య, శివరామయ్య, వీరయ్య, పులి ప్రతాప్, ఇతర నాయకులు, అధికారులు కలిసి కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.



ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## చెవిరెడ్డి జన్మదిన వేడుకలు



**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగ జనరల్ సెక్రటరీ ముల్లంగి రవీంద్రారెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షులు నన్నెబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరం లోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న బొమ్మరిల్లు నందు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి 52వ జన్మదిన శుభ సందర్భంగా కేక్ కటింగ్, పిల్లలకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవి బాబు ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, రాష్ట్ర పార్లమెంట్ పరిశీలకులు వై.వెంకటేశ్వరరావు, బొట్ల రామారావు, కేవీ రమణారెడ్డి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నగరికంటి శ్రీనివాస్, పల్నాటి రవీంద్రరెడ్డి, భూమిరెడ్డి రవణమ్మ, పేరం ప్రసన్న, గొల్ల నాగమణి, పాలడుగు రాజీవ్, దేవా, తాత నర్సింహా గౌడ్, నాటారు జనార్ధన్, పిగిలి శ్రీనివాస్‌రావు, షేక్ మీరావలి,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అద్దంకిలో ఘనంగా మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు

- మెగా కంటి వైద్యశిబిరం
- వెయ్యి మందికి పరీక్షలు
- పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు
- ప్రత్యేక పూజలు
- పెద్దఎత్తున కేక్ కటింగ్‌లు
- వికలాంగుల ఆధ్వర్యంలో ప్రత్యేక కేక్ కటింగ్
- మంత్రి గొట్టిపాటికి అన్నీ వర్గాలనుండి జన్మదిన శుభాకాంక్షలు




అద్దంకి, నవంబరు 9, ప్రభాతవార్త

అద్దంకి సీనియర్ శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టిన రోజు వేడుకలు అద్దంకి పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో ఒక పండుగలా జరుపుకున్నారు. మంత్రి తన రాజకీయ జీవితం ప్రారంభించిన నాటానుండే ప్రజలతో మమేకమై సేవా, సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తూ ప్రజల హృదయాలలో ప్రత్యే స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఈ నేపద్యంలో పేదలకు ప్రధానంగా




ఉచిత మెగా కంటి వైద్యశిబిర నిర్వహణతోపాటు, ఆలయాలలో మంత్రి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు, అన్నీ స్వాముల మాలధారులైన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానాలుతోపాటు ప్రత్యే కంగా వికలాంగులు కేక్ కటింగ్ నిర్వహించి, మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆయురా రోగ్యాలతోపాటు ప్రజాసేవలో ముందుకు సాగాలని, ఆకాంక్షించారు. ఈ విధంగా నియోజకవర్గంతోపాటు జిల్లా స్థాయిలో కూడ మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**మెగా కంటి వైద్యశిబిరం :**

శంకర్ కంటి వైద్యశాల, అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో ఆదివారం మెగా కంటి వైద్యశిబిరం జరిగింది. ఈ వైద్యశిబిరానికి నియోజకవర్గ మందంతటనుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. వీరికి మంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రతినిధి కుక్కపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ టిడిపి నేతల పర్యవేక్షణలో శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఆసౌకర్యం జరగకుండా భోజన, ఆల్పాహారతోపాటు అవసరమైన ఏర్పాట్ల అన్నింటీని సమకూర్చారు. ఈశిబిరానికి సుమారు 900మంది దాక హాజరై పరీక్షలు నిర్వహించుకోగ, వీరిలో 255మందికి శుక్లాల ఆపరేషన్‌కు డాక్టర్లు రిఫర్ చేశారు. ఉదయం 9గంటలకు వైద్యశిబిరం ప్రారంభం కాగ, సాయంత్రం వరకు సాగింది. శంకర నేత్ర వైద్యశాల డాక్టర్లు చేతన, తసీనాతోపాటు వారి సహకార బృందం, ఈ వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది.

మిగతా 8లో..

# చీమకుర్తి హరిహర క్షేత్రంలో అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం







**చీమకుర్తి, ప్రభాతవార్త**

శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి కలశ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం చీమకుర్తి హరిహర క్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శ్రీమతి శిద్దా లక్ష్మీపద్మావతి దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఏటా ఆనవాయితీగా చీమకుర్తి హరిహర క్షేత్రంలో నిర్వహించే కలశ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ అయ్యప్పస్వామి వారికి మహా గణపతి పూజ,గంగ పూజ, మండపారాధన మహన్యాసక పఠనం,ఆదిత్యాధి నవగ్రహ పూజ అనంతరం అయ్యప్పస్వామి వారికి సుగంధ, పంచామృత, క్షీర, పరిమళ, పుష్ప, పండ్ల రసాలతో అభిషేకాలు, అష్టోత్తర పూజలు, పుష్పాలతో అలంకరణ, స్వామి వారికి నివేదన, మంగళహారతులు, మంత్ర పుష్పం వేద పండితులు నెలభోట్ల రామ కృష్ణ శాస్త్రి,సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శిద్దా రాఘవరావు, శ్రీమతి శిద్దా లక్ష్మీపద్మావతి

**- దీక్షా స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు,శిద్దా సుధాకర్ దంపతులు.**


**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న సర్వ దీక్షా స్వాములు,భక్తులు**

**- అయ్యప్ప స్వామి శరణు ఘోషతో శబరిమల సన్నిదానం తలపించిన శ్రీ హరిహర క్షేత్రం**

దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పాండురంగారావుకుటుంబ సభ్యులు, సర్వ దీక్ష స్వాములతో కలసి అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు శ్రీ అయ్యప్పస్వామి వారిని ప్రదక్షిణపూర్వకంగా ఛత్ర చామరాలతో, మంగళ వాయిద్యాల వేద మంత్రాలతో శ్రీ అయ్యప్పస్వామి వారిని వూరేగింపు నిర్వహించి శ్రీ అయ్యప్పస్వామి అంతరాలయానికి చేర్చి విశేష పూజలు నిర్వహించి మహా హారతులు సమర్పించారు. శ్రీ హరిహర క్షేత్రంలో అయ్యప్పస్వామి కలశ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సకల దీక్షా స్వాముల అయ్యప్ప శరణు ఘోషలు హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది,శిద్దా వెంకటేశ్వర్లు,శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం లాంఛనంగా ప్రారంభించి సర్వ దీక్ష స్వాములకు స్వహస్తాలతో అన్న ప్రసాదాలు వడ్డించారు. నేటి నుండి ప్రతి రోజు సర్వ దీక్షా స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు శిద్దా రాఘవరావు,శిద్దా పాండురంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు,బోమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా నాగేశ్వరావు,శిద్దా హనుమంతరావు, శిద్దా పెద్ద బాబు,శిద్దా సాయి బాబు,,శిద్దా వెంకట ప్రసాద్,శిద్దా శ్రీనివాసరావు, శిద్దా సురేష్,శిద్దా కాశీ విశ్వేశ్వర రావు,డా.సుబ్రహ్మణ్యం, సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు, చీమకుర్తి కి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి గొట్టిపాటి జన్మదినోత్సవ వేడుకలు








**బల్లికురవ, నవంబర్ 9, ప్రభాతవార్త**

రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఆయన జన్మదినోత్సవ కేక్‌ను కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో జన్మదిన కేక్ కట్ చేసి విద్యార్ధులకు మిఠాయిలు, కాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బల్లికురవ, క్లస్టర్ ఇన్‌చార్జి మలినీడి గోవిందరావు మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల గుండెలలో అభివృద్ధి ప్రధాత గొట్టిపాటి రవి కుమార్ శాశ్వతంగా గూడు కట్టుకుపోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహంతో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా విద్యుత్ రంగంలో సంస్కరణలను చేపట్టారన్నారు. అంతే కాకుండా ఎన్నికల హామీలలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన అద్దంకిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగాను, అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనం చేసే విధంగాను పనులు పూర్తి దశకు చేరాయి అన్నారు.ఒక్కఅద్దంకి నియోజకవర్గంలోనే రూ.120 కోట్లతో విద్యుత్ పనులు కొనసాగుతున్నాయి అంటే గొట్టిపాటి అద్దంకి చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతారన్నారు. నాలుగు దశాబ్దాల నాటి శిథిలమైన విద్యుత్ స్తంభాల స్థానంలో, రెండు దశాబ్దాల పాటు సమస్యకు, తావు లేకుండా నాణ్యతయుతంగా పనులు కొనసాగాయి అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు, తెలుగింటి ఆడపడుచులకు అన్నలా, తమ్ముడిలా, అభిమానం ఆప్యాయత చూపే గొట్టిపాటి మరో మూడు దశాబ్దాల పాటు అద్దంకి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో అద్దంకి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు కోయి పేరయ్య, నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, మామిళ్ళ ప్రధాన కార్యదర్శి కత్తి అశోక్‌బాబు, సహకార సంఘాల అధ్యక్షులు ప్రవీణ్, కొమ్మలపాటి రామారావు, గొట్టిపాటి లక్ష్మయ్య, గాలం రామకృష్ణ, కస్తూరిబా కళాశాల ప్రత్యేక అధికారి సరళకుమారి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

6_6.qxd 11/10/2025 12:18 AM Page 1



## వైసిపి మాజీ మండల అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**సంతమాగులూరు నవంబర్ 9, ప్రభాతవార్త**
గుండెపోటుతో ఆకస్మిక మృతిచెందిన సంతామాగులూరు మండల వైసిపి మాజీ అధ్యక్షులు వెల్లలచెరువు గ్రామానికి చెందిన ఎర్రం రెడ్డి బ్రహ్మారెడ్డి (53) భౌతిక కాయానికి ఆదివారం పలువురు వైసిపి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విదేశీ పర్యటనలో ఉన్న అద్దంకి వైసిపి ఇన్చార్జి చింతలపూడి అశోక్ కుమార్ అంతర్జాలంలో తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ పార్టీ ఎల్లవేళలా బ్రహ్మారెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తుంది అని తెలిపారు. వెల్లలచెరువు గ్రామంలోని తన స్వగృహం వద్ద బ్రహ్మా రెడ్డి భౌతిక కాయానికి మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు, గడ్డం సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి కల్లి ఆంజనేయ ప్రసాదరెడ్డి, జిల్లా రైతు విభాగం కారానివాహక సభ్యులు కేసరి చెన్నారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పోకూరి వెంకయ్య, పార్టీ జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన వెంకట సురేంద్ర, పుట్టవారిపాలెం మాజీ సర్పంచులు అద్దంకిఆంజనేయులు, ఒగెబోయిన వీరయ్య,బత్తులరామచంద్రరావు, నంబుల కోటేశ్వరరావు తదితరులు బ్రహ్మారెడ్డి ప్రోతదేహం పై పూలు చల్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఘనంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు

### - పుట్టవారిపాలెం అతిథి గృహంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన టిడిపి క్యాడర్



**సంతమాగులూరు నవంబర్ 9, ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి అద్దంకి శాసనసభ్యులు అయినా గొట్టిపాటి రవికుమార్ 51వ జన్మదిన వేడుకను ఆదివారం అద్దంకి నియోజకవర్గంలో వాడవాడల ఘనంగా జరిపారు. సంతమాగులూరు మండలంలో పుట్టవారిపాలెం వద్ద గల మంత్రి గొట్టిపాటి అతిథి గృహంలో రవికుమార్ భారీ జన్మదిన కేకును మండల టిడిపి నాయకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ హర్షధ్వానాలతో రేకెత్తించారు. రవికుమార్ జన్మదిన కేక్ కట్ చేసి పంచుకున్న వారిలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్, మండల టిడిపి నాయకులు చేవూరి వాసు రెడ్డి, చింతా రామారావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి ,దుద్దేల చిన్నగాలయ్య, వసంత వేణుబాబు,కంచేటి మురళి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు కామాను శ్రీనివాసరావు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా చాటుకున్న కొమ్మాలపాడు ముస్లిం యువకులు





**సంతమాగులూరు నవంబర్ 9, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా కొమ్మాలపాడు గ్రామంలోఆదివారం 150 మందిఅయ్యప్ప స్వాములకు మరియు భవానీలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతమాగులూరు మండల మార్కెట్ యాడ్ చైర్మన్ త్రేలపోలు రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బక్తుల కోలాహలంమద్య మంత్రి రవికుమార్ జన్మదిన కేక్ కట్చేసి అందరికి పంచిపెట్టారు. కొమ్మాలపాడు టిడిపి నాయకులు కాలేషా గారి బుజ్జి, బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి బాజీ మసూద్, యువ నాయకులు చేన్నుపల్లి నాగుర్, మన్నేపల్లి ఖాదర్ మస్తాన్, మిన్నెకల్లు భాష, పటాన్ ఈసా, సయ్యద్ ఖాసిం, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## కాశి నాయన వృద్ధాశ్రమానికి దర్శి రోటరీ క్లబ్ భారీ విరాళం



**దర్శి, నవంబర్ 9, ప్రభాతవార్త**
మానవ సేవయే మాధవ సేవ అనే నినాద స్ఫూర్తితో దర్శి రోటరీ క్లబ్ మరో గొప్ప సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పట్టణంలోని చలివేంద్రం సమీపంలో గల కాశిరెడ్డి నాయన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అండగా నిలిచింది. రోటరీ క్లబ్ అధ్యక్షులు బోయిళ్ళ నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల సహకారంతో సుమారు రూ.40వేలు విలువైన వస్తువులను ఆశ్రమ వాసులకు వితరణగా అందజేశారు. అందజేసిన వస్తువులలో బియ్యం, కందిపప్పు, వంట నూనె, సీలింగ్ ఫ్యాన్లు, పంచలు, లుంగీలు, వృద్ధులకు అవసరమైన రోజువారీ మందులు, కొన్ని రోజులకు సరిపడా తాజా కూరగాయాలు, పండ్లు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఆశ్రమంలోని వృద్ధుల మౌలిక అవసరాలు తీర్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం. నా పిలుపుకు స్పందించి, ఈ సేవలో భాగస్వాములైన రోటరీ సభ్యులందరికి ధన్యవాదాలు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అంబవరపు నారాయణరెడ్డి, సభ్యులు కర్ణ భాస్కర్‌రెడ్డి, రెడ్డిమాసు శ్రీను, ఎదురు నారాయణరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కోటేశ్వరరావు, పాల్గొని వస్తువులను స్వయంగా ఆశ్రమ నిర్వాహకులకు అందించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ట్రస్టు మెంబర్స్ వాసుదేవారెడ్డి, దారం వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ అక్కడ నివసిస్తున్నటువంటి కొంత మంది వయోవృద్ధులు, రీత్యా పడుకోవడానికి ఇబ్బందిగా ఉండటం వల్ల వాళ్లకి మంచాలు ఏమైనా ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయగా దానికి ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రెడ్డి స్పందిస్తూ ఖచ్చితంగా అవి త్వరలో అందిస్తానని హామీ ఇచ్చారు. రోటరీ క్లబ్ అందించిన సహాయానికి ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఉగ్రని కలిసిన టీడీపీ నాయకులు



**దర్శి, నవంబర్ 9, ప్రభాతవార్త**
కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆదివారం దర్శి టీడీపీ నాయకులు అంబటి వెంకటేశ్వరరెడ్డి, అంబటి గోవిందురెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 11,12వ తేదీలలో కనిగిరికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్న సందర్భంగా కనిగిరిలో స్థలాన్ని పరిశీలిస్తున్న సందర్భంగా అక్కడికి వెళ్లి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని సభా స్థలం దగ్గర కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

**దర్శి, నవంబర్ 9, ప్రభాతవార్త**
దర్శి కెజిజి హైస్కూల్‌లో ఆదివారం జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పధాన్ని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రయోగ పూర్వకంగా నిర్ధారణ అయిన విషయాలను, రుజువులు ఉన్న విషయాలను మాత్రమే నమ్మాలని అన్నారు. సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు విద్యార్థులు చదవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్యేక తనిఖీలు



**కొమరోలు, నవంబరు 9, ప్రభాతవార్త**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొమరోలు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది భావాపురం గ్రామం, కొమరోలు పరిసర ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో ఆదివారం మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ పబ్లిక్ ప్లేస్‌లలో మద్యం సేవించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలు ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగిస్తాయని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలను అరికట్టడానికి పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, కలహాలు సృష్టించడం వంటి చర్యలను నివారించాలని, ఎటువంటి అనుచిత చర్యలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో సీఐటీయు బలోపేతానికి ప్రతినిధులు కృషి చేయాలి

### - సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు




**దర్శి, నవంబర్ 9, ప్రభాతవార్త**
జిల్లాలో సీఐటీయు బలోపేతానికి ప్రతినిధులు కృషి చేయాలని సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి కే.ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక పిజియన్ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో జిల్లా మహాసభలు అధ్యక్షులు కాలం సుబ్బారావు, డీకేఎం రఫీ, పి.కల్పన, కొర్నెపాటి శ్రీనివాసరావు అధ్యక్ష వర్గంగా జరిగాయి. ఈ సందర్భంగా సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి రేపు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం కార్మిక పక్షాన సీఐటీయు పోరాడుతుందని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని విమర్శించారు. అదే విధంగా నిరంతరం కార్మిక పక్షాలన పోరాటం చేసేది సీఐటీయుది అని అన్నారు. ఈ సందర్భంగా కొన్ని తీర్మానాలను మహాసభలు ఆమోదించాయి. అందులో.. జిల్లాను పారిశ్రామిక అభివృద్ధి చేయాలని, ఉపాధి పెంచాలని, గ్రానైట్ పరిశ్రమను రక్షించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, కార్మిక ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధంను ఆపాలని, పెన్షనర్స్ కనీస టెన్షన్ తొమ్మిది వేలుగా నిర్ణయించాలని, ఎలక్ట్రిక్ బస్ పాలసీ ఆర్టీసీల ఉనికే ప్రమాదం, శ్రీ శక్తి పథకం అమలులో వస్తున్న సమస్యలను పరిష్కరించాలి, ఈఎస్ఐ హాస్పిటల్ జిల్లా కేంద్రంలో నిర్మించాలి, సంక్షోభాన్ని నివారించే పలకల పరిశ్రమను కాపాడాలి వంటి మొత్తం 40 తీర్మానాలను సభ ఆమోదించింది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు, సీఐటీయు పోరాటాలు కార్మికుల ఐక్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి, మరొక ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంకణాల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఆశా వర్కర్స్, యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.కల్పన, జిల్లా కార్యదర్శి తాండవ రంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెల్లంపల్లి ఆంజనేయులు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దేవి పిచ్చయ్య, రైతు సంఘం దర్శి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు, సీఐటీయు దొనకొండ మండల కన్వీనర్ చిరుపల్లి అంజయ్య, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బోడపాటి హనుమంతరావుతో పాటు స్థానిక సీఐటీయు నాయకులు షేక్ కాలేభాష, ఉప్పు నారాయణ, జిల్లా ప్రతినిధులు 280 మంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడం అన్యాయం

### - కోటి సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు




**మార్కాపురం, నవంబ ర్ 9, ప్రభాతవార్త**
ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం అన్యాయమని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసిపి సమన్వయకర్త అన్నా రాంబాబు అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మార్కాపురం పట్టణంలోని 31వ బ్లాక్ రాజ్యలక్ష్మి కాలనీ ప్రాంతంలో ఆదివారం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ప్రైవేటు పరం చేసే నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకునేలా ఈ కోటి సంతకాల ఉద్యమం ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. అనంతరం ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు షేక్ సలీం, వార్డు ఇంచార్జ్ దొండపాటి ఏడు కొండలు యాదవ్, వార్డు అధ్యక్షుడు షేక్ కరీముల్లా, గోలమారి శ్రీనివాసరెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ బాలా మురళీ కృష్ణ, సత్యం రెడ్డి, షేక్ గౌసేమోద్దీన్, పిఎల్ పి యాదవ్, 9వ బ్లాక్ సిరాజ్, పత్తి రవిచంద్ర, ముక్తార్ రెడ్డి, ఆసిఫ్ ఖాన్, కొత్త కృష్ణ, సుబ్బారెడ్డి, 17వ బ్లాక్ ఇంచార్జ్ కరీముల్లా, 8వ బ్లాక్ ఇంచార్జ్ గోలమారి శ్రీనివాసరెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు స్వదేశీ వస్తువులను వాడాలి

### - బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జేవి నారాయణ



**గిద్దలూరు, నవంబరు 9, ప్రభాతవార్త**
ప్రతిఒక్కరు స్వదేశీ వస్తువులను వాడాలని భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జేవి నారాయణ సూచించారు. భారతీయ జనతాపార్టీ అధిష్టానం పిలుపు మేరకు గిద్దలూరు పట్టణ ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమ ఇంచార్జి బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిధిగా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ (మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మాయ బజార్‌లో డోర్ టు డోర్‌కు స్వదేశీ స్టిక్కర్ అంటిస్తూ స్వదేశీ వస్తువుల వాడాలని ప్రజలకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రతిఒక్కరు చైతన్యవంతులు కావాలని సూచించారు. స్వదేశీ వస్తువుల వాడకం వలన కలిగే ప్రయోజనాలను అందరూ తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, మాజీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీ, సీనియర్ నాయకులు కె చంద్ర మోహన్,కొప్పుల నర్సింహులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిపల్లిలో విద్యుత్ నిలిపివేత

**కొమరోలు, నవంబరు 9, ప్రభాతవార్త**
మండలంలో ఆర్‌డిఎస్‌ఎస్ కొత్త లైన్లు వేస్తున్న కారణంగా మండలంలోని తాటిచెర్ల మోటు 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పొట్టి పల్లి గ్రామంలో నేడు (9వ తేదీ సోమవారం) ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## లాడ్జిలో అదనపు రూము కోసం గొడవ

### - యజమానిపై చేయి చేసుకున్న వినియోగదారులు





**యర్రగొండపాలెం, నవంబరు 9, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని అర్టీసీ ప్రయాణ ప్రాంగణం అవరణలోని దుర్గ ఏసి లాడ్జిలో శనివారం రాత్రి జరిగిన గొడవలో లాడ్జి యజమాని గ్రంధిశిల వెంకటసుబ్బయ్యపై దాడిజరిగింది. యర్రగొండపాలెం మండలం మురారిపల్లె గ్రామానికి చెందిన చెందిన శ్రీనీవాస రెడ్డి ఓ వివాహ కార్యక్రమానికి వచ్చిన తన మిత్రుల కోసం ఇక్కడి లాడ్జిలో ఒక రూమును బుక్ చెసి ఉంచాడు. రూములో దిగిన అతని మిత్రబృందం రాత్రి ఫ్లూటుగా మద్యం సేవించి మరో రూము కావాలని లాడ్జిలో బాయ్‌గా పనిచేసే హనుమంత నాయక్ మీద గొడవకు దిగారు. దాంతో హనుమంత నాయక్ విషయం లాడ్జి యజమాని దృష్టికి తేవాడంతో అక్కడికి చేరుకున్న యజమాని రూములు ఖాళీ లేవని సర్దిచెప్పె ప్రయత్నం చెశారు. ఆలకించని వారు మాకు రూము కావాల్సిందే నంటూ పట్టుపట్టడంతో వారిమధ్య మాట మాట పెరిగి తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఎంతకు శాంతించని వారు గొడవకు దిగి లాడ్జి యజమాని వెంకట సుబ్బయ్య ను పరుష పదజాలంతో తూలనాడుతు అతని మీద చెయ్యి చేసుకున్నట్లు సమాచారం. దీంతో వెంకట సుబ్బయ్య తన లాడ్జిలోని సీసీపుటెజ్‌తో పోలీసులను అశ్రయించడంతో విచారించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. విచారణలో నిజానిజాలను తేలడంతో భూమిరెడ్డి చిన్న సుబ్బారెడ్డి, మద్దుల శ్రీనీవాసారెడ్డి, గుంటూరు జిల్లాకు చెందిన మల్లిఖార్జున రెడ్డిలపై కేసు నమోదు చెసినట్లు యస్సై చౌడయ్య తెలిపారు.

## కోడి పందెం రాయుళ్ల అరెస్టు

**పొన్నలూరు,నవంబర్ 9, ప్రభాతవార్త**
మండలంలోని బాలిరెడ్డిపాలెం గ్రామ శివారులో ఆదివారం కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారంతో స్థానిక పోలీస్ సిబ్బంది దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ అనుక్ తెలిపారు. అదే విధంగా వారి వద్ద నుండి ఒక పందెం కోడిని మరియు 1610 రూపాయలు నగదును స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి వారిని సింగరాయకొండ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

## 19వ వార్డులో కోటిసంతకాల కార్యక్రమం



**అద్దంకి నవంబర్ 9, ప్రభతవార్త**
అద్దంకి పట్టణంలో ఆదివారం రాత్రి 19వ వార్డులో వైసిపి నాయకులు వెంగళశెట్టి శ్రీనివాసరావు (నాయుడు) ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రవేటి కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తితో పాటు పట్టణంలోని అన్నీ విభాగాల పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం



**అద్దంకి నవంబర్ 9, ప్రభతవార్త**
అద్దంకి సీమ బ్రాహ్మన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మాధవస్వామి దేవాలయం లో బ్రాహ్మణ కార్తీకమాస సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సేవా సంఘంతోపాటు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సోదర,సోదరీమణులు, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్ని అన్న సంతర్పణకు పెద్దలు ఆర్థిక సహాయ సహకారాలను అందించారు. ఈ సందర్భంగా సేవా సంఘం ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలోసేవాసంఘం బాధ్యులుశ్రీపతి రంగానాధచార్యులు, కారుమంచి వెంకటరమణారావు, లక్కరాజు విశ్వమోహన్,పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, వారణాసి రఘురామశర్మ, గొర్రెపాటి శంకర్, సాయికుమార్, జమ్మలమడక హనుమంతరావు, టంగుటూరి ప్రకాశం, ఈదర వెంకట శివప్రసాద్, వామరాజు వెంకటేశ్వరరావు, సింగరకొండ దేవస్థాన పాలకమండలి సభ్యులు గొర్రెపాటి పద్మజ, కస్తూరి లక్ష్మీ ప్రసూన, కెవిఎస్‌డి శ్రీనివాస్, ఎన్. శ్రీనివాసరావు, అర్చకులు వెంకటాచార్యులు, కంఠంరాజు శంకరావు, కొలలపూడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

### - కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు, నవంబరు 9, ప్రభాతవార్త :**
ప్రజలందరూ అడవులను కాపాడుకోవడం ద్వారాపర్యావరణ సమతుల్యతను కాపాడాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. కార్తీక మాసం సందర్భంగా గిద్దలూరు అటవీ శాఖ ఆధ్వర్యంలో వన విహారి ప్రాంగణంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వన విహారి ఓపెనింగ్ కూడా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అడవుల ప్రాముఖ్యత గురించి వివరించి అడవుల సంరక్షణను ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అనంతరం గిద్దలూరు డిప్యూటీ డైరెక్టర్ (టైగర్ ప్రాజెక్ట్) నిషా కుమారి మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. అలాగే నంద్యాల, ఆత్మకూరు డివిజన్ టైగర్ ప్రాజెక్ట్ అధికారులు కూడా మాట్లాడి, వన్యప్రాణుల రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్తీకమాస ప్రత్యేక పూజలు






**రాచర్ల, నవంబరు 9, ప్రభాతవార్త**
కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా నేడు మండలంలోని పలుశైవక్షేత్రాలలో భక్తులు పూజలు నిర్వహించేందుకు ఆలయాల కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలోని సత్యవోలు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో, సోమిదేవిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ సిద్ధిభైరవేశ్వర స్వామి దేవస్థానం, అక్కపల్లి గ్రామ సమీపంలోని శ్రీ కనక సురభేశ్వర కోన దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించేందుకు సిద్ధం చేశారు. కార్తీక మాసం సందర్భంగా మొదటి రెండు సోమవారాలు, కార్తీక పౌర్ణమి రోజులలో భక్తులు ఆలయాలకు విరివిగా పాల్గొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా నేడు సైతం ఆలయాల్లో పూజలు జరుపుకునేందుకు ఆలయాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించినట్లు ఆయా ఆలయాల పెద్దలు తెలిపారు.

## టైర్ పేలి బోల్తా కొట్టిన బొలెరో వాహనం



**గిద్దలూరు రూరల్, నవంబరు 9, ప్రభాతవార్త**
టైర్ పేలి బోలెరో వాహనం బోల్తాపడిన సంఘటన గిద్దలూరు పట్టణంలోని చీతిరాల కళ్యాణ మండపం సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. అరటిపండ్ల లోడుతో వెళ్తున్న ఏపి39టిజే 1726 నంబర్‌గల బొలేరో వాహనం టైరు పేలడంతో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తాపడింది. డ్రైవర్ తెలివిగా వాహనాన్ని పక్కకు ఆపడంతో లోడ్ ఎక్కువ ఉండడం వలన ఒక సైడ్‌కు పడిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

## మార్కండేశ్వర స్వామికి అన్నాభిషేక కార్యక్రమం



**దొనకొండ,నవంబర్ 9,ప్రభాతవార్త**
శ్రీ శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి వారి దేవస్థానం లో కార్తీకమాసం ఆరుద్ర నక్షత్ర ని పురస్కరించుకొని మార్కండేశ్వర స్వామికి అన్నాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు వరుణ్ తేజ శర్మ మరియు ఆంజనేయ శర్మ నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమ ఉభయ దాతలుగమద్దెల సీతారామయ్య వారి ధర్మ పత్ని ఉమా విజయదుర్గ గార్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఆలయ ఈ ఓ ఈదుల.చెన్నకేశవ రెడ్డి పర్యవేక్షణ లో జరిగింది.

## నంద్యాల జిల్లాలో వజ్రాల వేట కోసం పోటెత్తిన జనం..

**దొనకొండ,నవంబర్ 9,ప్రభాతవార్త**
గాజులపల్లె గ్రామ సమీపంలోని వాగులో వజ్రాలు దొరుకుతున్నాయన్న పుకారుతో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. వేలాది మంది ప్రజలు వాగుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వజ్రాల కోసం వెతికారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో చిరు దుకాణాలు వెలిశాయి. కొంతమంది వ్యాపారులు కావాలనే ఇలా పుకార్లు పుట్టించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఫ్రీ బస్సు ఈ జనసంద్రానికి వారధిలా మారిందని, సుదూర ప్రాంతాలనుంచి ఇక్కడికి బస్సుల్లో మహిళలు వస్తుండటంతో గిద్దలూరునంద్యాల బస్సులో రద్దీపెరిగిందని పలువురు ప్రయాణికులు వెల్లడిస్తున్నారు...

## కడియాల రమేష్ పుట్టిన రోజు



**దొనకొండ,నవంబర్ 9,ప్రభాతవార్త**
గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్ సాగర్ ఆదర్శంలో కడియాల రమేష్ పుట్టిన రోజు సందర్భంగా దొనకొండ మండలం వీరపనేని వెంకన్న చౌదరి శారద్యంలో కేకు కట్ చేసారు ఈ కార్యక్రమంలో కామేపల్లి చెంచయ్య వల్లపునేని వెంకటస్వామి తోట కోటేశ్వరావు దుగ్గింపూడి కోటేశ్వరవు సింగమనేని హనుమంతుచౌదరి వల్లపునేని ఆదినారాయణ బోయపాటి వెంకట సుబ్బయ్య మోడీ వెంకటేశ్వర్లు పురుషోత్తం సత్యానందం కుందుర్తి లక్షుమన్ పత్తి సుబ్బయ్యటీడీపీ వివిధ పదవులలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

7_7.qxd 11/10/2025 12:19 AM Page 1



## ఘనంగా అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవం

**మార్కాపురం, నవంబర్ 9, ప్రభాతవార్త**
మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూట (రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ – రూట) జిల్లా గౌరవాధ్యక్షులు జనాబ్ షేక్ సమీవుల్లా బాషా అధ్యక్షత వహించారు. ఉర్దూ భాషా ప్రాముఖ్యత, అభివృద్ధి, విద్యావసరాలు వంటి అంశాలపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. ఉర్దూ కవి మరియు తత్వవేత్త డా మహమ్మద్ అల్లామా ఇక్బాల్ జయంతి సందర్భంగా ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. రూట జిల్లా అధ్యక్షులు షేక్ అన్వర్ బాషా మాట్లాడుతూ ఉర్దూ భాష భారతదేశంలో పుట్టిన విలువైన భాష అని, ప్రభుత్వము ఉర్దూ భాషాభివృద్ధికి మరింత సహకరించాలన్నారు. యుటిఎఫ్ అధ్యక్షులు ఓ వీరా రెడ్డి కూడా ఉర్దూ పోస్టుల భర్తీ, పాఠశాలల అభివృద్ధి విషయాలలో ప్రభుత్వ సహకారం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా డా అల్లామా ఇక్బాల్ రచించిన "సారే జహాన్ సే అచ్ఛా" గేయాన్ని విద్యార్థులు రాగయుక్తంగా ఆలపించారు. ఉర్దూ విద్యార్థులు ఉర్దూ గీతాలతో కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఉర్దూ నేషనల్ గాలిబ్ అవార్డు గ్రహీత సయ్యద్ ఫాతిమాబీ, అలాగే ఇటీవల ఉర్దూ డాక్టరేట్ పొందిన డా రైజ్ ఫాతిమా ను ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉర్దూ ఉపాధ్యాయుడు భాషా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చివరగా బురానీ పీరాన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూట నాయకులు సయ్యద్ సమీవుల్లా బాషా, పఠాన్ ముర్తుజా, షేక్ బురాని పీరా, పటాన్ అయూబ్ ఖాన్, సయ్యద్ అష్రఫ్ అలీ, షేక్ రఫీ, జామియా మస్జిద్ ముతవల్లి ఎం సబ్దర్ అలీ బేగ్, ఉర్దూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పటాన్ అబ్దుల్ వహీద్ ఖాన్, ఇతర ఉర్దూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, భాషాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి

### - గంగమ్మ తల్లి తెప్పోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణకిషోర్ రెడ్డి

**రాచర్ల, నవంబరు 9, ప్రభాతవార్త**
గంగమ్మ తల్లి కరుణతో పుష్కలంగా వర్షాలు కురిసి గ్రామ ప్రజలందరూ పాడిపంటలతో, సుఖ సంతోషాలతో జీవించాలని నియోజకవం తెలుగుదేశంపార్టీ నాయకులు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి అన్నారు. మండలంలోని అనుములపల్లి గ్రామంలో ఏడు సంవత్సరాల అనంతరం చెరువు నిండి అలుగు పారడంతో ఆయకట్టు చైర్మన్ సిరిగిరి శ్రీహరి శ్రీలక్ష్మి దంపతులు గంగమ్మ తల్లికి ఆదివారం తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గంగమ్మ తల్లికి వస్త్ర నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ కటిక యోగానంద్ మండల మాజీ జెడ్పిటిసి కుప్ప రంగసాయి, గ్రామ మాజీ సర్పంచులు వెనుతుర్ల రామకృష్ణారెడ్డి, భూపని కాశయ్య, టిడిపి నాయకుడు సిరిగిరి వెంకటపతి, స్థానిక పెద్దలు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, పెద్ద గురువయ్య, వెంకటరంగయ్య, పెద్ద నారాయణరెడ్డి, చిన్న నారాయణరెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



### ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం లక్ష్మక్కపలి పంచాయతీలో గల లింగన్నపాలెం గ్రామంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 11న ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొని పార్కుని ప్రారంభించడం జరుగుతుందని, కావున అన్ని పంచాయతీల కేఎస్ఎస్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్, క్లస్టర్ కన్వీనర్, గ్రామ పార్టీ, మండల పార్టీ, నియోజకవర్గ పార్టీ, జిల్లా పార్టీ, రాష్ట్ర పార్టీ వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ సంఘ నాయకులు, మహిళా కమిటీ సభ్యులు విధిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారంగా టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీలో గల లింగన్నపాలెం గ్రామంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 11న ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొని పార్కుని ప్రారంభించడం జరుగుతుందని, కావున అన్ని పంచాయతీలలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### మంగళంపాయలో గిరిజనులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ

**పెద్దదోర్నాల, నవంబర్ 9, ప్రభాతవార్త**
మొంథా తుఫాన్ బాధితుల సహాయార్థం స్పందించిన వాయిస్ ఆఫ్ జీసస్ గాస్పెల్ టీం మిషనరీ హైదరాబాద్ సభ్యులు పి.సరోజ్, లీగల్ సర్వీసెస్ సోషల్ వర్కర్ భాస్కర్ ఆదివారం పెద్దదోర్నాల మండలం మంగళంపాయ గిరిజన కుటుంబాలకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేసి ఆదుకున్నారు. ఇమ్మానియేల్ ట్రైబల్ మినిస్ట్రీస్ ప్టార్ ఇమ్మానియేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 35 మంది గిరిజన కుటుంబాలకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి మనిషి అవసరంలో ఉన్నప్పుడు సహాయం చేయడం మన కర్తవ్యం అని ఏసుక్రీస్తు ప్రబోధించారు. అదే క్రమంలో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుమని చెప్పారు. తుఫాన్ ప్రభావం, చలికాలం దృష్ట్యా గిరిజనులు ఇబ్బంది పడకుండా ఈ చిన్న సహాయం అందించామని నిర్వాహకులు తెలిపారు. గిరిజనులకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ వాయిస్ ఆఫ్ జీసస్ గాస్పెల్ టీం సభ్యులు మా గూడెనికి చేరి సేవ చేయడం ఎంతో ఆనందం కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పాస్టర్ సుందరరావు, గిరిజనులు పాల్గొన్నారు.




### జగనన్న హయాంలో వేశారు.. చంద్రన్న హయాంలో తీశారు..!

### - పేదల కోసం ఇచ్చిన జగనన్న కాలనీల్లో విద్యుత్ స్తంభాలు, పరికరాలు తీసేస్తున్న వైనం

### - గృహ ప్రవేశాలు జరగలేదు.. ప్రజల ఆశలు తీరలేదు

**పుల్లలచెరువు, నవంబర్ 9, ప్రభాతవార్త**
పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేదిశగా సాకారం చేస్తూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను తొలగిస్తున్న సంఘటన మండల కేంద్రమైన పుల్లలచెరువులో చోటుచేసుకుంది. గత ప్రభుత్వంలో దాదాపుగా 300 మంది లబ్దిదాఉలకు ఒక్కొక్క లబ్దిదారునికి సెంటున్నార చొప్పున ఇంటి స్థలాలు కేటాయించడం జరిగింది. అయితే రోడ్లు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. కాబట్టి కొందరు లబ్దిదారులు అనివార్య కారణాల వలన జగనన్న కాలనీ బేస్ మట్టాలకే పరిమితమై ఇళ్ళ నిర్మాణాలు చేపట్టలేకనిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు జగనన్న కాలనీలోని విద్యుత్ స్తంభాలు వేసిన అన్ని లైన్ వైర్లు, స్తంభాలు, పరికరాలు తొలగించి మరోచోటికి తరలించారు. దీంతో ఆ కాలనీలోని లబ్దిదారులు ఈ విద్యుత్ తొలగింపుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలను ఆదుకోవాల్సిన అధికారులే ఇంతటి దారుణాలకు పాల్పడుతుంటే ఒక మేము ఎవరివద్దకు వెళ్ళాలి, ఎవరిని అడిగితే న్యాయం జరుగుతాది అంటూ ఆ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.





**విద్యుత్ ఏఈ పిల్లి కిషోర్ వివరణ :**
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు లేకపోవడంతో అక్కడ వైర్లు తొలగించాల్సి వస్తుంది. మళ్లీ ఇళ్ల నిర్మాణాలు జరిగిన తరువాత యధావిధిగా లైన్లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## వెయ్యి మందికి రూ.9 కోట్ల సాయం - మంత్రి స్వామి

**టంగుటూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి స్వామి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మర్రిపూడి మండలం పలువురికి మంజూరైన చెక్కులను ఆదివారం ఆయన అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యం పట్ల సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరువ తీసుకొని నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే కొండపి నియోజకవర్గంలో దాదాపు వెయ్యి మందికి రూ.9కోట్ల వరకు సాయం చేశామని వెల్లడించారు.



## డాక్టర్ సుదర్శన్‌బాబుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు

**టంగుటూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**
న్యూలైఫ్ హోలి యూత్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో న్యూలైఫ్ హోలీ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా అధినేత, అంతర్జాతీయ దైవజనులు, న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరం దైవసేవకులు రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ బాబు జన్మదిన వేడుకలను న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరం, పాకల రోడ్డు, టంగుటూరులో ఘనంగా నిర్వహించారు. న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరం దైవసేవకులు కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా టంగుటూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న యాచకులకు, అనాధలకు వాటర్, భోజన ప్యాకెట్లను యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సేవకురాలు ఎస్తేరు ప్రభుదాస్, దైవ సేవకురాలు అమృత సుదర్శన్, సమూయేలు, ఎస్తేర్, యూత్ సభ్యులు తేళ్ళ విజయ్, క్రాంతి కుమార్, మహేష్, జాన్ పాల్, కోటేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చింతం బాలరాజు పార్ధివదేహానికి దద్దాల నివాళి

**హనుమంతునిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం మహమ్మదాపురం గ్రామంలో వైసీపీ నాయకులు చింతం బాలరాజు ఆదివారం ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అక్కడికి చేరుకుని బాలరాజు పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాపురం పంచాయతీ కన్వీనర్ పల్లపోలు కొండారెడ్డి, సర్పంచ్ పల్లపోలు శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కొదమల బెంజిమెన్, మద్ది తిరుపతయ్య, గుంటక రమణారెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, మల్లెల వెలుగొండయ్య, గుంటకల పెద్దన్న, ఆకుతోట ప్రతాప్, బూతపాటి దేవయ్య, కొదమల దేవయ్య, మల్లెల పవన్, నవీన్, సురేష్, శ్యామల వెంకటేశ్వరరెడ్డి, పేరూరి వెంకటేశ్వర్లు, కొండపురెడ్డి నారాయణరెడ్డి, చింతం ఆవులయ్య, చింతం వెంకటేశ్వర్లు, చింతం పిచ్చయ్య, బండ్లమూడి నారాయణ, గంగ్ర సీతయ్య, కాయకోకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**వెలిగండ్ల, నవంబర్ 9, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈనెల 11న ప్రారంభించనున్న పీసీపల్లి మండలం లింగన్నపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివార పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి చోట ఉపాధి కల్పనకు అనుకూలమైన పరిస్థితులను కల్పిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా నియోజకవర్గంలోని పీసీపల్లి మండల పరిధిలో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**అద్దంకి నవంబర్ 9, ప్రభతవార్త**
కూటమి ప్రభుత్వం ఎన్నికలలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జిల్లా ఎ.ఐ.టియుసి ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యేల్ డిమాండ్ చేశారు. ఆదివారం అద్దంకిలో ఎ.ఐ.టి.యుసి నియోజకర్గ సమావేశం చిలక ఏసోబు అధ్యక్షతన జరిగింది. పిపిపి విధానం తీసుకవచ్చి కార్మికులకు, ప్రజలకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని శామ్యేలు అన్నారు. ఇప్పటి వరకు 8గంటలగా వున్న పనిదినాలను 10 గంటలకు మార్చిందని, పదవీ విరమణ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను కూడ సకాలంలో చెల్లించడం లేదని ఆయన అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం కార్మికుల కోపోద్రిక్తికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. జిల్లాలోవున్న కార్మికలంతా సమీకరించి మండల స్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు యూనియన్‌ల మహాసభలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర స్థాయి మహాసభలు వచ్చే ఏడాది మార్చిలో జరుగుతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముస్తాఫా, నియోజకవర్గ అధ్యక్షులు కెఎల్‌డి ప్రసాద్, పిచ్చియ్య, గురవయ్య, ఎన్ఎస్‌పి శ్రీనివాస్, నిమ్మల అప్పారావు, రమణయ్య, కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ ఆధ్వర్యంలో ఫ్యామిలీ మీట్

**అద్దంకి నవంబర్ 9, ప్రభతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో అద్దంకి, ముండ్లమూరు రోడ్డులోని సయ్యద్ మౌలాలి ఫాంహౌస్‌లో రోజంతా హంగామా ఫ్యామిలీ మీట్ జరిగింది. ఉదయం 9గంటలనుండి సాయంత్రం 5గంటల వరకు కార్తీకమాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు, రోటరీ ప్రత్యేక సమావేశం జరిగింది. మధ్యాహ్నం తరువాత ఆటపాటలు, నృత్యాలు, ఉత్సహాబరితంగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించి, ఆట పాటలలో గెలుపొందిన వారికి లక్కీ డీప్ ద్వారా ప్రత్యేక గిఫ్ట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించి, ప్రతి ఒక్కరికీ అధ్యక్షులు బాచిన శివధరపూర్ణచంద్రరరావు, కార్యదర్శి అళహరి హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సయ్యద్ మౌలిలాని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి రుద్రయ్య, కాకాని రాధకృష్ణమూర్తి, బివి కృష్ణారెడ్డి, హెచ్ఎం పి.గంగాధర్, సింగరకొండ చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, భువనేశ్వరి, పిపి రమేష్, జాగర్లమూడి శ్రీలక్ష్మి, దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, పువ్వాడ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చివరిగా ఫాంహౌస్‌లో ఉసిరి, తదితర మొక్కలను నాటారు.





## జాలర్లుకు రేషన్ పంపిణీ

**అద్దంకి నవంబర్ 9, ప్రభతవార్త**
మండలంలోని మణికేశ్వర గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన జాలర్లు 20 కుటుంబాలకు ఆదివారం నిత్యవసర సరుకులను అందజేశారు. 50కేజీలు బియ్యం, కెజి కందిప్పు, కెజి పంచదార, కెజి నూనె, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, ఆదినారాయణ, అశోక్, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సింగరకొండ నిత్య అన్నదానానికి నగదు డొనేషన్

**అద్దంకి , నవంబరు 9, ప్రభాతవార్త**
సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న నిత్యఅన్నదానానికి యర్రిబోయిన బాబురావు,వెంకట సుబ్బారెడ్డిలు ఒక రోజు అన్నదానం కొరకు రు.20,232 రూపాయలను ఆలయ చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావుకు ఆయన ఆలయ కార్యాలయంలో వీరు అందజేశారు. ఏడాది మొత్తంలో దాతలు ఎంపిక చేసుకున్న రోజునఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని చైర్మన్ వెల్లడించారు. దాతలు స్వామివారి ఆలయంలో నిర్వహించిన పూజలలో పాల్గొనగా పూజారులు వారికి స్వామివారి అశీస్సులతోపాటు, తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతల బంధువులు, కుటుంబసభునయలతోపాటు పాలకమండలి సభ్యులు సురేష్‌బాబు, సింగరకొండ పాలెంకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులకు సత్కారం

**అద్దంకి నవంబర్ 9, ప్రభతవార్త**
రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘ అధ్యక్షులు, సనారీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశ్రమ ట్రస్టు చైర్మన్ డాక్టర్ చింతాడ బ్రహ్మానందరావు ఆదివారం అద్దంకి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా, మండల, విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు దుశ్శాలువాతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి, కొండవర్తి రాజశేఖర్, పొన్నపల్లి బ్రహ్మానంద, పల్నాడు జిల్లా అధ్యక్షులు కంచర్ల విష్ణువర్ధన్‌చారి, శ్రీశైల సత్ర ఉపాధ్యక్షులు రావూరి కోటేశ్వరరావు, ఏలూరి వీరబ్రహ్మానంద చారి తదితరులు వున్నారు.



## చెన్నైలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**సీఎస్‌పురం, నవంబర్ 9, ప్రభాతవార్త**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం చెన్నైలోని ఓఎంఆర్ షోలింగ్ నెల్లూరులో చేపట్టారు. మండలానికి చెందిన వ్యాపార రీత్యా చెన్నైలో ఉంటున్న ముండ్లపాడు గ్రామానికి చెందిన పులి మాల్యాద్రిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రవాస ఆంధ్రుల నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పులి మాల్యాద్రి, చిన్నపరెడ్డి, కళ్యాణ్, కొండయ్య, సాంసన్, ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.




### నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల సీజ్ - సంతమాగులూరు సిఐ కె వెంకట్రావు

### - రాత్రిపూట ప్రయాణించే వాహనాలను పోలీసుల విస్తృత తనిఖీలు

**సంతమాగులూరు నవంబర్ 9 ప్రభాతవార్త,**
ప్రైవేటు ట్రావెల్ బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా రాత్రివేళ ప్రధాన రహదారులల్లో ప్రయాణించే బస్సులు లారీలు, కార్లు అన్ని రకాల వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. సంతమాగులూరు సిఐ కె వెంకటరావు ఆధ్వర్యంలో సంతమాగులూరు బల్లికురవ ఎస్సైలు ఎం పట్టాభిరామయ్య వై నాగరాజు తమ సిబ్బందితో ఆదివారం రాత్రి పుట్ట వారి పాలెం కూడలు వాహనాల తనిఖీ చేపట్టారు. గుంటూరు కర్నూలు,చెన్నై హైదరాబాద్ మార్గాల్లో ప్రయాణించే వాహనాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. వాహనాల రికార్డులు, బస్సులలో తీసుకుంటున్న భద్రత చర్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర తనిఖీలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సి ఐ వెంకటరావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నడిపే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



### ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### - ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు పిలుపు

### - సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం

**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**
ప్రకాశంజిల్లా పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కుప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 11న రానున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పామూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు ఆదివారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరువతో వెనుకబడిన ఈ ప్రాంతంలో ఏర్పాటైన ఎంఎస్ఎంఈ పార్కు ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. స్థానిక యువతకు విస్తృతంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి అని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు కేఎస్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యారవ రమా శ్రీనివాసులు పిలుపునిచ్చారు.



### ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి


### - డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి



**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 11న రానున్నారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరువతో వెనుకబడిన ఈ ప్రాంతంలో ఏర్పాటైన ఎంఎస్ఎంఈ పార్కు ద్వారా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. స్థానిక యువతకు విస్తృతంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి అని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు కేఎస్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్యామల కాశిరెడ్డి పిలుపునిచ్చారు.

## ఘనంగా ఉరుసు మహోత్సవం

**హనుమంతునిపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**
మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సద్గురు నాసర్ భగవాన్ వారి పావన సన్నిధిలో 25వ వార్షిక గంధ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు చిన్న నరసారెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరకెడ్డి, కార్యనిర్వహకులు ముక్కు నాసర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డిలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సద్గురు నాసర్ భగవాన్ వారి సన్నిధి సుమారు 400 సంవత్సరాలు ప్రాచీన క్షేత్రం, స్వామివారు అనేక ధ్యాన శక్తులు ఆత్మ అనుభవం, దైవ శక్తులు సంపాదించి చివరికి జీవ సమాధి పొందిన మహానుభావులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూడిలి అరుణ దశరధ, సొసైటీ అధ్యక్షులు కుందూరు నారాయణరెడ్డి, సానికొమ్ము రాఘవరెడ్డి, మండల కార్యనిర్వహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, మండల కార్యదర్శి సుమిత్రి తిరుపతిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు ముక్కు శ్రీనివాసరెడ్డి, పగడాల శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు దోసపాటి వెంకట నరసయ్య, రాయ వెంకటేశ్వరరెడ్డి తదితరులు టీడీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



8_8.qxd 11/10/2025 12:20 AM Page 1



## శ్రీ భైరవేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుపాటి వెంకటేష్

**పామూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**

పవిత్ర పుణ్యక్షేత్రమైన సీఎస్‌పురం మండలంలోని భైరవకోనలో వెలసి ఉన్న శ్రీ భైరవేశ్వరునికి సందర్శించుకున్న ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం. ఆకుపాటి వెంకటేష్ స్వామివారికి కుంకుమ పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో దుశ్శాలువాతో సన్మానం చేసి దీవించి ఆశీర్వదించారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో గుత్తి మహేష్, ఆకుపాటి వెంకటేష్, వారి మిత్రబృందం పాల్గొన్నారు.



## వాసవి అమ్మవారి ఆశీర్వాదాలతో వైభవంగా ఆర్యవైశ్యుల కార్తీక వనభోజనోత్సవం

**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**





కనిగిరి పట్టణం ఆవుల తిరుపతిరెడ్డి కార్డెన్స్ భక్తి, ఆనందాల నిండిన వేదికగా మారింది. కార్తీక మాసం శుభసందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆర్యవైశ్యుల కార్తీక వనభోజన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం శ్రీశైలం నుండి ప్రత్యేకంగా తీసుకొచ్చి మరకత లింగముతో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ పుణ్యకార్యాన్ని శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యులు వాసవి సత్రం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, అమ్మవారి ఆలయ అధ్యక్షుడు దేవకి శ్రీనివాసులు, కోశాధికారి బచ్చు రమేష్, కార్యదర్శి కొలిపర్తి వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శి కోట కొండలు, సభ్యులు నార్లపాటి మల్లిఖార్జున దంపతులు సమిష్టిగా నిర్వహించారు. శ్రీశైల పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య రుద్రాభిషేకాన్ని, లలిత సహస్రనామ పారాయణ జరిపి భక్తులను భక్తిరసంలో ముంచేశారు. తరువాత రంగురంగుల సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, పిల్లల నృత్య ప్రదర్శనలతో వేదిక ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి అన్ని విధాల సహకరించిన దేవకి వెంకటేశ్వర్లు దంపతులను దేవస్థానం కమిటీ ఘనంగా సన్మానించింది. అలాగే ఈ వనభోజన మహోత్సవానికి దాతృత్వం చూపిన అనేక మంది సేవకులను కూడా కమిటీ అభినందించింది. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు బచ్చు వెంగళరావు గుప్తా, అంగులూరి అనిల్ కుమార్, పీఎం కృష్ణ, తాళ్లూరి కిరణ్, గర్రె శ్రీనివాసులు, ఆర్.నరేష్, తాళ్లూరి రామసుబ్బయ్య, పైడిమర్రి సత్యనారాయణ, శ్రీరామ్ మురళి, ఒగ్గు రాము, మునగ ప్రసాద్, కోటా సురేష్, రాచపూడి వెంకటేశ్వర్లు, పాల్వాది జయరాం, పాల్వాది జగదీష్, అద్దంకి వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు. కార్యక్రమం విజయవంతం కావడానికి దేవస్థానం కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు విశేషంగా శ్రమించారు. కనిగిరి పట్టణం నుంచి పెద్ద ఎత్తున హాజరైన ఆర్యవైశ్య కుటుంబాలు స్వామివారిని దర్శించుకుని, వనభోజనంలో పాల్గొని, భక్తి- బంధుత్వ స్ఫూర్తిని ఆస్వాదించాయి. భక్తిరసంతో, ఆనందోత్సాహంతో సాగిన ఈ వనభోజనం కనిగిరి ప్రజలకు ఒక ఆధ్యాత్మిక పండుగలా మారింది.

## నూతన మజీద్ అరబిక్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి డాక్టర్ ముక్కు ఉగ్రను ఆహ్వానించిన షరీఫ్ మౌలానా

**పామూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**



పామూరు అరబిక్ పాఠశాల నిర్వాహకులు షేక్ షరీఫ్ మౌలానా హుసేని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 24న సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ఎర్రజేలు 5వ లైన్‌లో నూతనంగా నిర్మించే మజీద్, అరబిక్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆహ్వానించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్న ప్రముఖులు మౌలానా ఇమ్రాన్ ఖాన్ సాహెబ్(ఉత్తరప్రదేశ్) అబ్దుల్ వహాబ్ సాహబ్ నెల్లూరు) బ్రదర్ సిరాజ్ రెహ్మాన్ హైదరాబాద్) ఆహ్వానించిన వారిలో మౌలాలాన షరీఫ్ హుసేని, షేక్ హాజీ గౌస్, కోడిగుంపల నాయబ్ రసూల్, సయ్యద్ అమీర్‌బాబు, షేక్ ఖాదర్, షేక్ రసూల్, షేక్ హజరత్, మదర్సా కమిటీ.

## అంబేద్కర్ స్మృతి వనాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలి

### - వైఎస్ జగన్‌పై కోపంతో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానిస్తున్న కూటమి ప్రభుత్వం

**చీరాల, నవంబర్ 9, ప్రభాతవార్త**



వైఎస్ జగన్‌పై కోపంతో అంబేద్కర్ విగ్రహాన్ని కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల ఆవరణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు లాభం కంటే నష్టమే ఎక్కువ చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఆత్మగౌరవానికి సంబంధించి చేసిన పని ఏదైనా ఉంది అంటే, అది అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటు అన్నారు. జగన్ ప్రభుత్వం చారిత్రాత్మక పిడబ్ల్యుడి గ్రౌండ్‌లోని 18.81 ఎకరాల్లో సామాజిక న్యాయం విగ్రమం పేరుతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. నిర్మాణాలకు రెండు దశల్లో 404.35 కోట్ల రూపాయలు కేటాయించి, 394.35 కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు .2021 జనవరిలో అగ్రిమెంట్ చేసిన ఈ ప్రాజెక్టు 2025 మార్చితో పూర్తి కావాలన్నారు. ఇంకా 32.15 కోట్ల రూపాయల బిల్లుల పెండింగ్‌లో ఉన్నాయన్నారు. స్మృతి వనం ఎంట్రన్స్ ఫీజు మొదట 5 రూపాయలుగా నిర్ణయించారని,ఇప్పుడు పర్యాటకులు స్మృతి వనంలోకి వెళ్లేందుకు వెనుకాడుతున్నారన్నారు. అంబేద్కర్ స్మృతి వనంలో పారిశుధ్య పనుల నిర్వహణ లోపం కారణంగా, పర్యాటకులు రావడం లేదన్నారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర పూసలు పిన్నీసులు అమ్మిస్తూ, అంబేద్కర్ విగ్రహ ప్రాముఖ్యతను అవమానిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల సబ్సిడీ రుణాలను కూడా ప్రకటించి నిధులు నిలిపివేసి ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామన్న ఎన్నికల హామీని తుంగలోకి తొక్కింది చంద్రబాబు ప్రభుత్వమే అన్నారు. స్మృతి వనం నిర్వహణ పూర్తిగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనే ఉండాలని, స్మృతి వనాన్ని ప్రభుత్వ నిధులతో పర్యాటక కేంద్రంగా మార్చాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జులియన్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవికుమార్, గొర్రె ముచ్చు ఏలియా, తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**మార్టూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**



మార్టూరు కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా అమరావతి రియల్టర్స్ అండ్ బిల్డర్స్, మైత్రి వైన్స్ వారిచే ఆశ్రమంలో వృద్దులకు అన్నదానం నిర్వహించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోపూరి శ్రీనివాసరావు, ఏల్చూరి వెంకటేష్(సాంబశివ పెయింట్స్ మార్టూరు), నార్ని, రామాంజనేయులు, పోపూరి శ్రీనివాసరావు, చెరుకూరి అనిల్‌కుమార్ పాల్గొని అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివరాజేష్ పాల్గొని దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

### అమ్మ ఆశ్రమంలో :

విద్యుత్ శాఖ మంత్రి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పుట్టిన రోజు వేడుకలను స్థానిక అమ్మ ఆశ్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, అమరావతి రియల్టర్స్ అండ్ బిల్డర్స్, మైత్రి వైన్స్ అధిపతులు ఏల్చూరి వెంకటేష్ పోపూరి శ్రీనివాసరావు, నార్నె రామాంజనేయులు, చెరుకూరి అనిల్, స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్దులకు అన్నదానం జరిపించారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

మొదటి పేజి తరువాయి

## అద్దంకిలో ఘనంగా మంత్రి గొట్టిపాటి జన్మదిన వేడుకలు








### వికలాంగులు, పార్టీ నేతలచే కేక్ కంటింగ్‌లు

స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో వికలాంగుల ఆధ్వర్యంలో మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కేక్‌ను కట్‌చేశారు. వికలాంగుల అధిక సంఖ్యలో హాజరై కేక్ కటింగ్‌లో పాల్గొని మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక ప్రధానంగా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో 53కేజీల ప్రత్యేక కేక్‌ను జూనియర్ కళాశాల అవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కట్‌చేసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పిఎస్ కుక్కపల్లి శ్రీనివాసరావు, నాగినేని రామకృష్ణ,చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు, కర్రి పరమేష్, మురళీ మోహన్‌దాస్, కాకాని అశోక్, అరిగెల నాగరాజు, కుందారాపు రామారావు, మన్నం త్రిమూర్తులు,గార్లపాటి శ్రీనివాసరావు, సందిరెడ్డి రమేష్, మాగులూరి గోపి, గుంజి శ్రీనివాసరావు,రంగిశెట్టి సాంబశిరావు(లహరి), వై.రామాంజనేయులు, ఎం. రామాంజనేయులు, వడ్డవల్లి పూర్ణ, పెంట్యాల రామాంజనేయులు, నాగరాజు, గోపి, శాంయ్యేలుతోపాటు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా జె.పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంత్రి పుట్టిన రోజు పురస్కరించుకొని ఆదివారం రాత్రి ప్రత్యేక కేక్‌కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రత్యేక పూజలు అన్నదానాలు

మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టిన రోజులో భాగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, పాలకమండలి సభ్యులు మంత్రి గోత్రనామాలతో వేదపండితుల ద్వారా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహింపచేశారు. అదేవిధంగా నాగులపాడు తెలుగుయువత ఆధ్వర్యంలో వేయ్యిస్తంభాల ఆలయంలో మాలలు ధరించిన 800మంది స్వాములకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా ముప్పవరం ఆలయంలో కూడ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా గురుస్వామి కర్నాటి సుబ్రమణ్యస్వామి సారద్యంలో 350 మంది అయ్యప్ప మాలధార స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహింపచేశారు.















## తైక్వాండోలో ప్రతిభ చూపిన విద్యార్థికి నగదు అందజేత

**చీరాల, నవంబర్ 9, ప్రభాతవార్త**



చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌వీఎస్ అండ్ ఎస్‌జేఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వాకర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. దానికి ముఖ్య అతిధులుగా డిస్ట్రిక్ట్ 203 గవర్నర్ పెద్ది శివరామప్రసాద్, ట్రెజరర్ లఘువరపు సత్యనారాయణ విచ్చేశారు. చీరాల వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవాకార్యక్రమాలకు మరికొన్ని అవార్డులు బహుకరించిందన్నారు. వారి చేతుల మీదుగా కేజీఎం గర్ల్స్ హైస్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ షేక్ తాహిరా స్టేట్‌లో గోల్డ్ మెడల్ సాధించి, నేషనల్‌కి సెలెక్ట్ అయి అరుణాచలప్రదేశ్, ఇటానగర్‌లో ఈనెల 26, వచ్చే నెల 2 వరకు తైక్వాండో పోటీలలో పాల్గొనుటకు ఖర్చుల నిమిత్తం రూ.25వేలు నగదు అందజేసి మరిన్ని బంగారు పతకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, శివ రామ ప్రసాద్, లయన్ మద్దు, వెంకట సుబ్బారావు, చేబ్రోలు బాబాజీరావు, సుభాషిణి, గోపు సాంబశివరావు, అమరా వీరాంనేయులు, గుర్రం బద్రినాథ్, చింతా రమేష్, డీవీ సురేష్, దరియా సాహెబ్, నాగ వీరభద్రాచారి, సుధాకరరావు,లాల్, డాక్టర్ బాబురావు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన దద్దాల

### - చెవిరెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**



ఒంగోలు వైసీపీ పార్లమెంటరీ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి దద్దాలనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కనిగిరి శివారు ప్రాంతమైన కాశిరెడ్డి కాలనీలో సుమారు 300 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజును ప్రజా సేవకు అంకితం చేస్తున్నాం. భగవంతుడు వారికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాం. అలాగే వారు అక్రమ నిర్బంధం నుండి త్వరగా విడుదల కావాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల వైసీపీ అధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, తమ్మినేని సుజాత, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, రామనబోయిన శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

### - దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**



రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేతులకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలతో కలిసి ఆ కుట్రలను తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. కనిగిరి పట్టణం 11వ వార్డు కాశిరెడ్డి కాలనీలో ఆదివారం జరిగిన కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలన్న నిర్ణయం ప్రజల ఆరోగ్యంపై నేరుగా దెబ్బ. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల వైద్య సేవ కోసం 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వాటిలో ఐదు ఇప్పటికే పూర్తి అయ్యాయి. మిగతావి పూర్తి చేసి పేదల వైద్య విద్య కలలను సాకారం చేయాల్సిన ఈ ప్రభుత్వం మాత్రం దోపిడి పథకం పన్నుతోంది. దీన్ని అడ్డుకోవడానికి ప్రజలంతా కోటి సంతకాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల వైసీపీ అధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి, పిల్లి లక్ష్మీనారాయణ, గోవర్ధన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, తమ్మినేని సుజాత, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, రామనబోయిన శ్రీను వాసులు, అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరంలో 130 మందికి చికిత్సలు

**సంతనూతలపాడు, నవంబర్ 9, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని పోలీసు స్టేషన్ సమీపంలో గల సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో ఆదివారం నాడు ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో సంతనూతలపాడు కు చెందిన సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 130 మంది రోగులకు వివిధ పరీక్షలు చేసి చికిత్సలు అందించారు. ట్రస్టు ఫౌండర్ పాతూరి సంపత్ తండ్రి గోవిందయ్య జ్ఞాపకార్థం ఈ మెగా వైద్యశిబిరంను నిర్వహించారు. ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు చాపల వంశీకృష్ణ పర్యవేక్షణలో డాక్టర్ కొప్పోలు సౌమిత్యా పల్లవ్ రోగులకు చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, తదితర పరీక్షలను రోగులకు ఉచితంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు అందించారు. సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగులకు ఒక నెలకు సరిపడి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి నెల రెండో ఆదివారం వీరి పర్యవేక్షణలో ఈ మెగా క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఇది రెండో మెంగా వైద్య శిబిరం. ఈ కార్యక్రమంను సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శనగల వెంకటరమణ, వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్టు సభ్యులు వేమా నాగరాజు, ఆర్.జార్జి, కొత్తపల్లి ఆంజనేయులు, ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కెటిగ్ మేనేజర్ షేక్ కాశీం సాహెబ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ అనిల్, గోపి, రజనీకాంత్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. షుగర్, బీపీ, థైరాయిడ్, ఆర్థోపెడిక్, సీజన్ వ్యాధులకు సంబంధించి వైద్యులు కే.సోమిత్య పల్లవ్ రోగులకు చికిత్సలు అందించారు. సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద వర్గాలకు ఉచితంగా అందిస్తున్న అన్నదాన వేడుకలు, వైద్య శిబిరాలు, తదితర వాటి పట్ల పలువురు ట్రస్టు ప్రతినిధులను ప్రత్యేకంగా ఈ సందర్భంగా అభినందించారు.

## యుటీఎఫ్ మండల శాఖ అధ్యక్షునిగా రామానాయక్

**బల్లికురవ, నవంబర్ 9, ప్రభాతవార్త**



మండల యూటీఎఫ్ శాఖ నూతన అధ్యక్షుడిగా రామా నాయక్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక విద్యా వనరుల భవనంలో యుటీఎఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి రామా నాయక్ అధ్యక్షత వహించగా, భాస్కర్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో 9 మందిని జిల్లా కౌన్సిలర్లు గాను, 17 మంది మండల కార్యదర్శులుగా నూతన యుటీఎఫ్ కమిటీ ఆవిర్భవించింది. ఈ సందర్భంగా జరిగిన కమిటీ ఎన్నికకు పి.రామాంజనేయులు ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. జిల్లా కౌన్సిల్‌కు ఎన్నికైన దూళిపాల వీరాంజనేయులు, గాలం వీరాంజనేయులు, అనంతలక్ష్మీలను ప్రత్యేకంగా అభినందించారు. అచ్యుత మోహన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం కమిటీ సభ్యులు ప్రమాణం చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పోరాటం చేస్తామన్నారు.

## నాలుగు తరాల సంతతి అపూర్వ కలయిక

**బల్లికురవ, నవంబర్ 9, ప్రభాతవార్త**

దాదాపుగా నాలుగు తరాల గుంటుపల్లి వంశస్థులు, అపూర్వ కలయికకు మండలంలోని చెన్నుపల్లి గ్రామం వేదిక అయింది. రెండు రోజులు ఈ వంశస్థులు, వంద మందికి పైగా కుటుంబ సభ్యులు ఆత్మీయ పలకరింపుల పులకరింత కొనసాగింది. ఉపాధ్యాయులు, న్యాయవాదులు ఇంజనీర్లు డాక్టర్లు లెక్చరర్లు ఇందరి కలయికకు చెన్నుపల్లిలోని గుంటుపల్లి వారి పవిత్ర ప్రాంగణం వేదిక కావటం నేటి తరం వారికి ఆదర్శప్రాయమైంది. సంస్కృతి, సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక భావనలు పంచుకుంటూ తాతాయ్య, అమ్మమ్మ, నాయనమ్మ, పెద్దమ్మ, చిన్నమ్మ, అక్క, చెల్లి, బావ, మేనమామ, బావలు, మరదళ్ళు, పండు ముదుసలి నుండి బుడిబుడి అడుగుల చిన్నారుల వరకు ఈ ఆత్మీయ కలయికలో సందడి చేశారు. ఒకే వంశానికి చెందిన వీరందరి కలయికతో చెన్నుపల్లి గ్రామం పులకరించింది.



## ఆర్యవైశ్య కార్తీక వనభోజనంలో ఆర్యవైశ్యుల దంపతులకు ఘన సన్మానం

**కనిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలో ఆదివారం ఏటీఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఆర్యవైశ్యుల కార్తీక వనభోజన మహోత్సవం భక్తి- ఆనందాల నడుమ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి శాల దేవస్థానం కమిటీ సభ్యులు, శ్రీశైలం పాలకవర్గ సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు, శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు కొప్పరపు సత్యాలు - పరమేశ్వరి దంపతులను, అలాగే ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు రాచపూటి వెంకటేశ్వర్లు- వెంకటలక్ష్మమ్మ దంపతులను కమిటీ తరుపున ఘనంగా సన్మానించారు. సన్మానిత దంపతులు సంఘ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, మహిళా సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

**PASSPORT MISSING**

I, Seelam Avinash Reddy, S/o Ramireddy,residing at PathaMaguluru Village, Santhamaguluru Mandal, Bapatla District, PIN 523302,hereby declare that my passport bearing number Y8218824 has been lost/misplaced. If found, kindly contact: 9360640485.

10-11Pg5 9_10-11Pg5.qxd 09/Nov/25 9:43 PM Page 1





# వ్యక్తులు, పార్టీలకు అతీతంగా ఆర్ఎస్ఎస్

## కేవలం విధానాలకే మద్దతు

### సంస్థ అధ్యక్షుడు మోహన్ భగవత్

**బెంగళూరు, నవంబరు 9:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కేవలం విధానాలకు మాత్రమే మద్దతు ఇస్తుందని, ఏ ఒక్క వ్యక్తికో లేదా రాజకీయ పార్టీకో కాదని ఆ సంస్థ అధ్యక్షుడు మోహన్ భగవత్ స్పష్టం చేశారు. అయోధ్యలోని రామమందిర నిర్మాణం డిమాండ్‌కు కాంగ్రెస్ మద్దతిస్తే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి మద్దతు ఇచ్చేవాళ్లని వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ ఎస్ వందేళ్ల వార్షికోత్సవం సందర్భంగా బెంగళూరులో ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో మోహన్ భగవత్ మాట్లాడుతూ తాము ఏ ఒక్క రాజకీయ పార్టీకి విధేయులం కాదని తేల్చిచెప్పారు. మేం ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వమని, ఎన్నికల రాజకీయాల్లో పాల్గొనమని, సమాజం ఐక్యత కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని అన్నారు. రాజకీయాలు విభజిస్తాయి మేము కేవలం విధానాలకే మద్దతు ఇస్తాం ఉదాహరణకు మేము అయోధ్యలో రామమందిరం కోరుకున్నాం కాబట్టి ఆలయం ఎవరు నిర్మిస్తే వారికే మా స్వయంసేవకులు మద్దతుగా ఉన్నార అని తెలిపారు. కాంగ్రెస్ దానికి మద్దతు ఇచ్చి ఉంటే, మా స్వయంసేవకులు ఆ పార్టీకి ఓటు వేసేవారని ఆయన వ్యాఖ్యానించారు.

మాకు ఒక పార్టీతోనే ప్రత్యేకమైన అనుబంధం లేదు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పార్టీ కాదు అన్ని పార్టీలు మావే ఎందుకంటే అవి భారతీయ పార్టీలు, మేము కేవలం విధానాలకు మాత్రమే మద్దతు తెలుపుతాం రాజకీయాలకు కాదు, మాకు మా అభిప్రాయాలు ఉన్నాయి. ఈ దేశం ఒక నిర్దిష్ట దిశలో వెళ్లాలని మేము కోరుకుం టున్నాం. దేశాన్ని ఆ దిశలో నడిపించే వారికి మేము మద్దతు ఇస్తామని మోహన్ భగవత్ ఉద్ఘాటించారు. ఎవరూ బ్రాహ్మణులుగా ఉండ టానికి అనుమతించం ఎవరూ ఏ జాతికి చెందిన వారిగా ఉండటానికి కూడా అనుమతించం ముస్లింలకు అనుమతి లేదు, క్రైస్తవులకు అను మతి లేదు అయితే, భిన్న మతాలకు చెందినవారు వాళ్లు ముస్లింలైనా, క్రైస్తవులైనా తమ మతపరమైన భిన్నత్వాన్ని వదిలిపెట్టి ఆర్ఎస్ఎస్‌లోకి రావచ్చు మీరు అందులోకి వచ్చినప్పుడు భారతమాత బిడ్డగా వస్తారు. ముస్లింలు, క్రైస్తవులు వస్తారు, కానీ మేము వారి సంఖ్యను లెక్కించం, వారు ఎవరో అడగబోమని ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యానించారు.

అలాగే, పలువురు కాంగ్రెస్ నాయకులు తరుచూ లేవనెత్తుతోన్న 'ఆర్ఎస్ఎస్ నమోదు' అంశంపై కూడా మోహన్ భగవత్ స్పందించారు. 'దీనికి సమాధానం చాలాసార్లు చెప్పాం కానీ, ఈ ప్రశ్నను తిరిగి తిరిగి అడుగుతారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1925లో ప్రారంభమైంది. అప్పట్లో మేము బ్రిటిష్ ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ చేసుంటామని భావిస్తున్నారా? స్వాతంత్ర్యం అనంతరం చట్టాలు కూడా నమోదు తప్పనిసరి చేయలేదు. 'బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్' (వ్యక్తుల సమూహం)అనేరూపంలో కూడాచట్టబద్ధ హోదా ఉంది. సంఘ్‌ను కూడా అటువంటి సమూహం గా వర్గీకరించాం, మేము గుర్తింపు పొందిన సంస్థే' అని పేర్కొన్నారు.

'మూడుసార్లు ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించారంటే ప్రభుత్వం మమ్మల్ని గుర్తించినట్టే మేము లేకపోతే, ఎవరిని నిషేధించారు? ప్రతిసారీ కోర్టులు ఆ నిషేధాన్ని రద్దు చేశాయి. అసెంబ్లీ, పార్లమెంటులోనూ ఆర్ ఎస్ఎస్‌కు అనుకూలంగానూ, వ్యతిరేకంగానూ ఎన్నోసార్లు ప్రశ్నలు అడిగారు. చట్టపరంగా, వాస్తవపరంగా చూస్తే సంఘ్ సంస్థే. మేము రాజ్యాంగ విరుద్ధం కాదు కాబట్టి, రిజిస్ట్రేషన్ అవసరం లేదు. ఎన్నో సంస్థలు ఉన్నాయి, అవి కూడా నమోదు కాలేదు. హిందూ ధర్మం కూడా నమోదు కాలేదు'అని ఆయన అన్నారు. ఆర్ ఎస్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా పలువురు నాయకులు విమర్శలు గుప్పిస్తోన్న వేళ భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.




# షట్‌డౌన్ సంక్షోభం

## అమెరికాలో 1700పైగా విమానాలు రద్దు

**వాషింగ్టన్, నవంబరు 9:** అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. ఎయిర్ ట్రాఫిక్‌ను తగ్గించాలన్న ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) ఆదేశాలతో విమానయాన సంస్థలు వరుసగా 1700కి పైగా విమానాలను రద్దు చేశాయి. దీంతో దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఫ్లైట్ అవేర్ వెబ్‌సైట్ ప్రకారం నిన్న మధ్యాహ్నానికే 1700కి పైగా విమానాలు రద్దయ్యాయి. ముఖ్యంగా నార్త్ కరోలినాలోని షార్లెట్ విమానాశ్రయంలో అత్యధికంగా 130 విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. అట్లాంటా, చికాగో, డెన్వర్, నెవార్క్ వంటి ఇతర ప్రధాన ఎయిర్‌పోర్టులలో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. న్యూయార్క్ నగర పరిసరాల్లోని విమానాశ్రయాల్లో సిబ్బంది కొరత కారణంగా విమానాలు ఆలస్యంగా నడిచాయి. షట్‌డౌన్ కొనసాగితే రానున్న రోజుల్లో రద్దయ్యే విమానాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం 40 విమానాశ్రయాల్లో 4 శాతం విమానాలను తగ్గించామని, మంగళవారం నుంచి ఈ సంఖ్యను మరింత పెంచి, శుక్రవారం నాటికి 10 శాతానికి చేర్చుతామని ఎఫ్ఏఏ తెలిపింది. షట్‌డౌన్ కొనసాగి, మరింత మంది ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు విధులకు దూరమైతే మరిన్ని కోతలు విధించాల్సి వస్తుందని రవాణా శాఖ కార్యదర్శి సీన్ డఫీ హెచ్చరించారు. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా దాదాపు నెల రోజులుగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు జీతాలు అందడం లేదు. దీంతో చాలామంది అనారోగ్య కారణాలు చూపి విధులకు గైర్హాజరవుతున్నారు. ఇప్పటికే ఉన్న సిబ్బంది కొరతకు ఇది తోడవడంతో విమానాల నిర్వహణ కష్టంగా మారింది. జీతాలు లేకుండానే వారానికి ఆరు రోజులు తప్పనిసరిగా ఓవర్ టైమ్ చేయాల్సి వస్తోందని, కొందరు తమ కుటుంబ ఖర్చుల కోసం రెండో ఉద్యోగం కూడా చేసుకుంటున్నారని నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ ఆకస్మిక పరిణామాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "మనమందరం ప్రయాణాలు చేస్తాం. అందరికీ ఎక్కడికో ఒకచోటికి వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తుందని ఆశిస్తున్నాను' అని మియామి నుంచి డొమినికన్ రిపబ్లిక్‌కు వెళుతున్న ఎమ్మా హోల్గిన్ అనే ప్రయాణికురాలు తన ఆవేదన వ్యక్తం చేశారు.

# వంతెన నిర్మిస్తేనే మేం ఓట్లేస్తాం..

## బీహార్‌లో మూడు గ్రామాల ప్రజల భీష్మప్రతిజ్ఞ

**పాట్నా, నవంబరు 9:** బీహార్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి, మహిళా సంక్షేమం, యువత ప్రధాన ప్రచారాస్త్రాలుగా మారాయి. కానీ, గయకు సుమారు 150 కిలోమీటర్ల దూరంలోని కొన్ని గ్రామాలకు మాత్రం అభివృద్ధి అనేది 77 ఏళ్లుగా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. తమ దశాబ్దాల డిమాండ్‌ను నెరవేర్చని పాలకులపై వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మోర్హార్ నదిపై వంతెన నిర్మించే వరకు ఓటు వేసే ప్రసక్తే లేదని తేల్చిచెబుతున్నారు. పత్రా, హెర్హంజ్, కేవల్‌డిహ్ అనే మూడు గ్రామాలకు చెందిన సుమారు 8,000 మంది ప్రజలు తరతరాలుగా ఒకే ఒక్క కోరిక కోరుతున్నారు. తమ గ్రామాలను బాహ్య ప్రపంచంతో కలిపే మోర్హార్ నదిపై ఒక వంతెన నిర్మించాలన్నదే వారి డిమాండ్. ఆ నదిని వారు "నిస్సహాయ నది"గా పిలుచుకుంటున్నారు. "బ్రిడ్జి కట్టేంత వరకు ఓటు వేయం. 'పుల్ నహీ తో వోట్ నహీ' (వంతెన లేకుంటే ఓటు లేదు)" అని ఓ మహిళా ఓటరు స్పష్టం చేశారు. "77 ఏళ్లుగా అందరూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నాయకులు వస్తుంటారు, పోతుంటారు కానీ హామీలు మాత్రం నెరవేర్చరు. వర్షాకాలంలో నదిలో నీటి మట్టం భుజాల వరకు వస్తుంది. మాకు అభివృద్ధి అంటే ఈ వంతెన నిర్మాణమే" అని ఆమె తెలిపారు. ప్రతి ఏటా వర్షాకాలంలో దాదాపు నాలుగు నెలల పాటు ఈ గ్రామాలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పూర్తిగా సంబంధాలు కోల్పోతాయి. నిత్యావసరాల కోసం మార్కెట్‌కు వెళ్లాలన్నా, పిల్లలు బడికి వెళ్లాలన్నా, రైతులు తమ పంటను అమ్ముకోవాలన్నా ప్రాణాల మీద ఆశ వదులుకుని నదిని దాటాల్సిందే. అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లడం వీలుకాక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల పత్రా గ్రామానికి చెందిన సునీల్ విశ్వకర్మ అనే వ్యక్తికి



అనారోగ్యం పాలవగా, నది దాటలేక సరైన సమయంలో వైద్యం అందక నది ఒడ్డునే ప్రాణాలు విడిచాడు. 'నది వల్లే వాడిని ఆసుపత్రికి తీసుకెళ్లలేకపోయాం. అంబులెన్స్ రాలేదు. ప్రైవేట్ వాహనం మాట్లాడితే అది నదికి అవతలి వైపు ఉండిపోయింది' అని విశ్వకర్మ తల్లి కన్నీరు పెట్టుకున్నారు. గర్భిణులు 39 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలోపే మార్గమధ్యంలో మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. 'వర్షాకాలంలో ఏటా ఇక్కడ కనీసం ఇద్దరు ప్రాణాలు కోల్పోతారు. మా బతుకులు ఇంత దుర్భరంగా ఉన్నాయి' అని మరో గ్రామస్థుడు వాపోయారు.

# బిజెపి ఎమ్మెల్యేపై పోక్సోకేసు నమోదు

## ఆయన సహాయక సిబ్బందిపైనా కిడ్నాప్ బెదరింపుల కేసు



**సిమ్లా, నవంబరు 9:** హిమాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. చురా నియోజక వర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ హన్స్‌రాజ్‌పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. మైనర్‌గా ఉన్నప్పుడు తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని, పెళ్లి పేరుతో మోసం చేశారని ఓ యువతి ఆరోపించడంతో ఈ పరి ణామం చోటుచేసుకుంది. ఈ కేసు నమోదు కావ డానికి ఒక రోజు ముందే, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడితో పాటు మరో సన్నిహితుడిపై కిడ్నాపింగ్ కేసునమోదవడం గమనార్హం. బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్న అనంతరం ఎమ్మెల్యే హన్స్‌రాజ్‌పై కేసునమోదు చేశారు. చిన్నారులపై లైంగిక నేరాల నిరోధక (పోక్సో) చట్టంలోని సెక్షన్ 6 (తీవ్రమైన లైంగిక దాడి), భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 69 (పెళ్లి పేరుతో మోసగించి లైంగిక దాడి) కింద ఈ కేసు ఫైల్ చేసినట్లు చంబా అదనపు ఎస్పీ హితేష్ లఖన్‌పాల్ ధ్రువీకరించారు.

# ట్రంప్ జోక్యంవల్లే భారత్ పాక్ ఉద్రిక్తతల సర్దుబాటు

## బాకు విక్టరీ పెరేడ్‌లో పాక్‌ప్రధాని షరీఫ్



**బాకు, నవంబరు 9:** భారత్, పాకిస్థాన్ మధ్య గత మే నెలలో తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలను చల్లార్చి, యుద్ధాన్ని నివారించింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపేనని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ప్రశంసించారు. ఆయన 'ధైర్యవంతమైన, నిర్ణయాత్మక నాయకత్వం' వల్లే కాల్పుల విరమణ సాధ్యమైందని కొనియాడారు. అజర్‌బైజాన్ రాజధాని బాకులో జరిగిన విక్టరీ డే పరేడ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగంలో షెహబాజ్ మాట్లాడుతూ "ట్రంప్ జోక్యంతో దక్షిణాసియాలో శాంతి పునరుద్ధరించబడింది. ఒక పెద్ద యుద్ధం నివారించబడింది, తద్వారా లక్షలాది మంది ప్రాణాలు నిలిచాయి" అని పేర్కొన్నారు. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చల అనంతరం మే 10న ఇరు దేశాలు 'పూర్తి, తక్షణ కాల్పుల విరమణ'కు అంగీకరించినట్లు ట్రంప్ అప్పట్లో ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పాకిస్థాన్ ఈ ఘనతను ట్రంప్‌కు ఆపాదిస్తుండగా, భారత్ మాత్రం ఈ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ విషయంలో ఏ మూడో వ్యక్తి ప్రమేయం లేదని, నాలుగు రోజుల పాటు సరిహద్దుల్లో డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిగిన అనంతరం ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చల ద్వారానే ఒక అవగాహనకు వచ్చాయని న్యూఢిల్లీ మొదటి నుంచి స్పష్టం చేస్తోంది. ఇదే కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని కూడా ప్రస్తావించారు. కరబాఖ్‌లో అజర్‌బైజాన్ సాధించిన విజయం కశ్మీర్ అణచివేతకు గురైన అన్ని దేశాలకు ఆశాకిరణం అని ఆయన అభివర్ణించారు. ఈ విక్టరీ డే పరేడ్‌లో అజర్‌బైజాన్ సైనిక దళాలతో పాటు పాకిస్థాన్, తుర్కియే సైనికులు కూడా కవాతు నిర్వహించారు. పాకిస్థాన్‌కు చెందిన జేఎఫ్17 థండర్ జెట్ల వైమానిక ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసింది.

# ఓటు చోరీని దాచేందుకే 'సర్'



## ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపైనే దాడి

### నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగితే విజయం మాదే

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

### బీహార్‌లో మార్పు ఖాయం: తేజస్వి

**న్యూఢిల్లీ, నవంబరు 9:** దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడి జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానా మాదిరే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలోనూ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. వాటిని త్వరలోనే బయటపెడతామని హెచ్చరించారు. ఓటు చోరీని కప్పిపుచ్చుకునేందుకే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) నిర్వహించారని రాహుల్ వ్యాఖ్యానించారు. బిజెపి, ఇసి ఉమ్మడి భాగస్వామ్యంతోనే ఇదంతా జరుగుతోందని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరంలోనూ, ఆ తర్వాత బీహార్ ఎన్నికల సభల్లోనూ రాహుల్ గాంధీ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా, ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే బీహార్‌లో ఖచ్చితంగా ఇండియా కూటమి బంపర్ మెజారిటీతో గెలుస్తుందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) అనేది ఓట్ల చోరీని కప్పిపుచ్చే ప్రయత్నమని విమర్శించారు. దీంతో ఓట్ల చోరీని సంస్థాగతం చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి జరుగుతోంది. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కలిసి ఈ చర్యను సమన్వయం చేస్తున్నారు. ఫలితంగా దేశం తీవ్రంగా నష్టపోతోంది. భారత మాతకు నష్టం జరుగుతోంది" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

**మార్పు కోసమే ఓటేయండి: తేజస్వి:** బీహార్ ఎన్నికల్లో ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు, ఖచ్చితంగా ఇండియా కూటమి విజయం సాధించనుందని కూటమి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. తొలి దశ పోలింగ్‌లో బీహార్ ప్రజలు మార్పు కోసం ఓటేశారని, రేపు జరిగే మలివిడత ఎన్నికల్లో కూడా ఓటర్లు అదే చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరి రోజు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో తేజస్వి యావద్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బీహార్‌లో ఎన్‌డిఏ పాలనలో ఏంచేశారో చెప్పడం లేదని ప్రధాని మోడీ, సిఎం నితీశ్‌కుమార్‌లను లక్ష్యం గా చేసుకుని విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం ఉన్న 17 నెలల సమయంలో ఇచ్చిన రిజర్వేషన్‌గురించి ప్రధాని, మరె వరైనా మంత్రులుగానీ మాట్లాడటం లేదని, ప్రజలకు లభించాల్సిన 65 రిజర్వేషన్‌ను ప్రధాని ఇవ్వలేదని విమర్శించారు. ఆయన బీహార్‌కు, గుజరాత్‌కు ఏమి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.



ప్రధాని సనాయే తకాయిచి సంచలన నిర్ణయం

# జపాన్‌లో మంత్రుల జీతాలు 'కట్'

**టోక్యో, నవంబరు 9:** జపాన్‌లో నూతన అధ్యాయానికి తెరలేపారు ఆ దేశ ప్రధాని సనాయె తకాయిచి. తనతో పాటు పార్లమెంట్‌లోని క్యాబినెట్ సభ్యులందరికీ చెల్లించే అదనపు భత్యాలపై ఇకపై కోత విధిస్తున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. దీనిపై మంగళవారం ఆ దేశంలో జరగబోయే క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. మంత్రుల జీతాలను తగ్గించాలని ఎంతో కాలంగా వాదిస్తున్న తకాయిచి అక్టోబర్‌లో జరిగిన తన ప్రారంభ సమావేశంలోనే ఈ విషయం పట్ల ఆమె వైఖరిని స్పష్టం చేశారు. క్యాబినెట్ సభ్యులకు జీతాలకు మించి అదనపు భత్యాలు చెల్లించకుండా ఉండేందుకు చట్టసవరణ తీసుకొచ్చేందుకు తాను పనిచేస్తానని నాడు ఆమె పేర్కొన్నారు. జపాన్‌లో పరిపాలనా సౌలభ్యత, ఆర్థిక సంస్కరణల పట్ల నిబద్ధతను ప్రదర్శించ డంలో భాగంగానే తకాయిచి చేస్తున్న విస్తృత ప్రయత్నాల్లో ఇదొక చర్య. ప్రస్తుతం, అక్కడ ఒక్కో చట్టసభ సభ్యునికీ నెల జీతం 1.294 మిలియన్ యెన్‌లు ఉండగా ప్రధాని అదనంగా 1.152 మిలియన్ యెన్‌లు పొందుతున్నారు. క్యాబినెట్ మంత్రులకు 4,89,000 యెన్‌లు భత్యంగా చెల్లిస్తున్నారు. ఖర్చు తగ్గింపు చర్యలలో భాగంగా ప్రధాని అదనపు వేతనం నుంచి 30 శాతం, మంత్రులు 20శాతం చొప్పున తిరిగి ఇస్తున్నారని ఆ దేశ క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి మినోరు కిహారా ధృవీకరించారు. ఫలితంగా ప్రధాని 3,90,000 యెన్‌లు, మంత్రులు ఒక్కొక్కరు 1,10,000యెన్‌ల చొప్పున పుచ్చుకుంటున్నారు. నూతన ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని లిబరల్ డెమోక్రటిక్ పార్టీ కొత్త సంకీర్ణ భాగస్వామి అయిన జపాన్ ఇన్నోవేషన్ పార్టీ స్వాగతించింది.



# మరణించిన తర్వాత శరీరంలో రక్తప్రసరణ..

## వైద్య చరిత్రలోనే తొలిసారి

### ఆసియాలోనే మణిపాల్ ఆస్పత్రి వైద్యుల ఘనత

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ఢిల్లీ వైద్యులు వైద్య చరిత్రలో మరో కొత్త అధ్యాయానికి నాంది పలికారు. ద్వారకలోని మణిపాల్ ఆస్పత్రి వైద్యులు మరణించిన మహిళ శరీరంలో ఆగిపోయిన రక్తప్రసరణను తిరిగి ప్రారంభించారు. మరణించిన ఆమె అవయవాలను దానం చేసేందుకు వీలుగా ఈ ప్రక్రియను చేపట్టినట్లు వారు వెల్లడించారు. ఆసియాలోనే ఈ ఘనత సాధించిన మొదటి ఆస్పత్రి తమదేనని ఛైర్మన్ శ్రీకాంత్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. మోటార్ న్యూరాన్ వ్యాధి కారణంగా పక్షవాతం బారిన పడిన గీతాచావ్లా (55) అనే మహిళ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండగా కుటుంబసభ్యుల ఈ నెల 5న ఆమెను మణిపాల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. పరిస్థితి మరింత దిగజారడంతో మరుసటి రోజు ఆమె మరణించింది. అయితే గీతా చావ్లా అవయవాలు దానం చేయాలనుకుంటున్నట్లు మృతురాలి కుటుంబం తెలియజేయడంతో అక్కడి వైద్యబృందం నార్మోథెర్మిక్ రీజినల్ పెర్ఫ్యూజన్ (ఎన్ఆర్‌పి) అనే అరుదైన ప్రక్రియను నిర్వహించింది. ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేటర్ (ఇసిఎంఒ)ను ఉపయోగించి వైద్యులు మృతురాలి ఉదర అవయవాల్లో రక్త ప్రసరణను విజయవంతంగా పునఃప్రారంభించారు. తర్వాత అవయవాలు సేకరించారు. ఎన్ఆర్‌పిని ఉపయోగించి కాలేయం, మూత్రపిండాలను సురక్షితంగా తీసి ఇతరులకు విజయవంతంగా అమర్చినట్లు వైద్యులు పేర్కొన్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచే కాకుండా ఇకపై సహజ మరణాల తర్వాత కూడా మృతుల నుంచి అవయవాలు సేకరించడం సాధ్యమేనని నిరూపించామన్నారు.

# నిజ్జర్ హత్య కేసు.. కెనడాకు ఉప్పందించిన బ్రిటన్ గూఢచారులు!



**ఒట్టావా, నవంబరు 9:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో భారత్‌ను ఉద్దేశిస్తూ కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల దౌత్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. కెనడాలో కొత్తగా ఏర్పడిన మార్క్ కార్నీ ప్రభుత్వం న్యూఢిల్లీతో బంధాన్ని పునరుద్ధరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో నిజ్జర్ హత్యపై తాజాగా విడుదలైన ఓ డాక్యుమెంటరీ ప్రకారం బ్రిటిష్ నిఘా సంస్థ కొందరి కాల్స్‌లోకి చొరబడి సేకరించిన సమాచారాన్ని కెనడాకు అప్పగించింది. దీంతో హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యతో భారత్‌కు సంబంధాలున్నాయంటూ ఆ దేశాధికారులు ఆరోపణలు చేశారు. భారత ప్రభుత్వం కోసం పనిచేస్తున్న కొందరు వ్యక్తులు ఖలిస్థానీ ఉగ్రవాది, 'సిఖ్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జె) ఉగ్ర సంస్థ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ, నిజ్జర్ గురించి చర్చించుకుంటుండగా యుకె ప్రభుత్వ కమ్యూనికేషన్స్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఇంటెలిజెన్స్ ఏజెన్సీ వారి కాల్స్ ట్రాక్ చేసినట్లు బ్లూమ్‌బెర్గ్ ఒరిజినల్స్ విడుదల చేసిన 'ఇన్‌సైడ్ ది డెత్స్ దట్ రాక్డ్ ఇండియాస్ రిలేషన్స్ విత్ ది వెస్ట్' అనే డాక్యుమెంటరీ వెల్లడించింది. ఆ కాల్స్‌లో పన్నూ, నిజ్జర్ గురించి భారత ప్రభుత్వం తరఫున పనిచేస్తున్న వ్యక్తులు చర్చించుకున్నట్లు పేర్కొంది. అనంతరం నిజ్జర్‌ను ఎలా హత్య చేయాలనే ప్లాన్ గురించి మాట్లాడుకున్నట్లు బ్రిటిష్ నిఘా సంస్థ గుర్తించినట్లు తెలిపింది. యుకె, యుఎస్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య ఉన్న 'ఫైవ్ ఐస్' ఇంటెలిజెన్స్ షేరింగ్ ఒప్పందంలో భాగంగా బ్రిటన్ జూలై 2023 చివరలో ఈ సమాచారాన్ని కెనడాకు చేరవేయడంతో నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో పురోగతి కనిపించినట్లు వీడియో డాక్యుమెంటరీ తెలిపింది. కఠినమైన షరతుల కింద మాత్రమే ఈ దేశాలు నిఘా సమాచారాన్ని పంచుకుంటాయని.. ఎలాక్ట్రానిక్ వ్యవస్థలకు దూరంగా ఉంచుతూ ఎటువంటి సమాచారాన్ని అయినా అధికారులు వ్యక్తిగతంగా వెళ్లి అందజేస్తారని తెలిపింది. అదేవిధంగా నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన వివరాలను కూడా బ్రిటన్ అధికారులు కెనడా ప్రభుత్వానికి ఇచ్చినట్లు వెల్లడించింది. కాగా, ఈ డాక్యుమెంటరీ విడుదలైన తర్వాత సిక్కు సమాఖ్య యుకె భద్రతా మంత్రి డాన్ జార్విస్‌కు లేఖ రాసింది. అందులో నిజ్జర్ హత్యపై ఎంపిలు ప్రశ్నించినప్పుడు బ్రిటన్ ప్రభుత్వం ఈ విషయాలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించింది.

# సంక్షిప్తంగా..

## కుప్పకూలిన సైనిక హెలికాప్టర్: ఏడుగురు మృతి



**మాస్కో, నవంబరు 9:** రష్యాలో ఆర్మీకి చెందిన హెలికాప్టర్ ఒకటి కూలిపోయింది. యుద్ధ విమానాల విడి భాగాలు తయారు చేసే కంపెనీకి చెందిన సిబ్బందితో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తూ ఓ ఇంటిపై కూలింది. దీంతో మంటలు ఎగిసిపడగా హెలికాప్టర్‌లోని ఏడుగురు ప్రయాణికుల్లో నలుగురు సజీవ దహనమయ్యారు. మిగిలిన ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. సాంకేతిక లోపం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని సమాచారం. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం దక్షిణ రష్యాలోని డాగేస్తాన్ ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని రష్యా మంత్రి యారోస్లావ్ గ్లాజోవ్ తెలిపారు. ఈ హెలికాప్టర్‌లో రష్యాలోని కిజ్ల్యార్ ఎలక్ట్రోమెకానికల్ ప్లాంట్‌కు చెందిన సీనియర్ సిబ్బంది ఉన్నారని ఆయన వెల్లడించారు.

## ఆసిమ్ మునీర్‌కు విశేషాధికారాలపై వెల్లువెత్తిన నిరసనలు



**ఇస్లామాబాద్, నవంబరు 9:** పాక్ ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్‌కు అపరిమిత అధికారాలు కట్టబెట్టేలా రాజ్యాంగ సవరణకు సిద్ధమైన షహబాజ్ షరీఫ్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఆదివారం నిరసన కార్యక్రమాలకు దిగాయి. ప్రభుత్వ చర్యలతో రాజ్యాంగ పునాదులు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించాయి. పాక్‌లోని రాజ్యాంగబద్ధ వ్యవస్థల అధికారాలు, రక్షణలను సమూలంగా మార్చేలా పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణను తీసుకొచ్చింది. దీని ప్రకారం, సైన్యం, నావికాదళం, ఎయిర్‌ఫోర్స్‌కు అధిపతిగా ఆర్మీ చీఫ్‌ను నియమించేలా ప్రత్యేక చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్స్ (సీడీఎఫ్) పదవిని ఏర్పాటు చేయనున్నారు. ఫీల్డ్ మార్షల్ స్థాయి అధికారికి ఈ పదవిని కేటాయిస్తారు.

## ఎలుగుబంట్ల కట్టడికోసం రంగంలోకి సైన్యం



**టోక్యో, నవంబరు 9:** జపాన్‌లో పెరిగిపోతున్న ఎలుగుబంట్ల అరాచకాన్ని కట్టడిచేసేందుకు ఏకంగా ప్రభుత్వం సైన్యాన్నే రంగంలోకి దించింది. వాతావరణ మార్పులతో ఆహార వనరుల కొరత, శీతాకాలంలోనూ వెచ్చని ఉష్ణోగ్రతలతో హైబర్‌నేషన్ (సుషుప్తావస్థ) ఆలస్యం కావడంతో భల్లూకాలు జనావాసాల్లోకి వస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వెళ్లడంతో అక్కడ పండ్ల చెట్లు, ఇతర చెట్లు విపరీతంగా పెరగడం కూడా వీటి సంచారం పెరుగుదలకు కారణంగా నిపుణులు చెబుతున్నారు. కజనో పట్టణంలో ఎలుగుబంట్ల సంచారం ఇటీవల విపరీతంగా పెరిగింది. రైల్వే స్టేషన్లు, రిసార్టులు, సూపర్ మార్కెట్లతోపాటు పాఠశాలల్లోనూ నిత్యం తిరుగుతూ ప్రజలను భయభ్రాం తులకు గురిచేస్తున్నాయి. ఏప్రిల్ నుంచి ఎలుగుబంట్ల దాడుల్లో 13 మంది చనిపోయారని, దాదాపు వంద మందికి పైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు.

## విదేశాల్లో ఉన్న మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ల అరెస్ట్



**చండీగఢ్, నవంబరు 9:** విదేశాల్లో ఉంటూ భారత్‌లో నేర కార్యకలాపాలు సాగిస్తున్న ఇద్దరు మోస్ట్‌వాంటెడ్ గ్యాంగ్‌స్టర్స్‌ను భారత సెక్యూరిటీ ఏజెన్సీ అధికారులు అరెస్ట్ చేశారు. వెంకటేష్ గార్గ్‌ను జార్జియాలో అరెస్ట్‌చేయగా మరో గ్యాంగ్‌స్టర్ భాను రానాను అమెరికాలో అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీయ ఆపరేషన్‌లో హర్యానా పోలీసులు కూడా భాగమయ్యారు. త్వరలో వీరిని భారత్‌కు తీసుకొచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అరెస్టైన వారిలో భాను రానాకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉండటం గమనార్హం. బిష్ణోయ్ గ్యాంగ్‌లో అతడు కీలక సభ్యుడు. కర్నల్ ప్రాంతానికి చెందిన రానాపై చాలా కేసులు ఉన్నాయి. హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల్లో ఇతడు నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇక వెంకటేష్ గార్గ్‌పై దేశంలో 10కిపైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి.

## పోకిరీలు వాడేది బుల్లెట్లు,ఎస్‌యువి థార్‌లే: డిజిపి

**గురుగ్రామ్, నవంబరు 9:** అల్లరి మూకలు పోకిరీలే ఎక్కువగా బుల్లెట్లు, థార్ ఎస్‌యువిలు వాడుతున్నారని వారిని వదిలేయబోమని హర్యానా డిజిపి ఓ పిసింగ్ వెల్లడించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. గురుగ్రామ్‌లో విలేకరులతో మాట్లాడిన ఓపీ సింగ్, వాహనాల తనిఖీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మేము రోడ్డుపై వెళ్లే అన్ని వాహనాలను ఆపి తనిఖీ చేయం. కానీ, ఒక థార్ కారు కనిపిస్తే దాన్ని ఎలా వదిలేస్తాం? బుల్లెట్ బైక్ కనిపించినా అంతే. ఎందుకంటే సమాజంలో అల్లరిచిల్లరగా తిరిగే వాళ్లంతా ఇలాంటి వాహనాలనే వాడుతున్నారు.

10-11pg6exHMNWJQE 10_10-11pg6exHMNWJQE.qxd 09/Nov/25 10:39 PM Page 1



# కృష్ణకు రికార్డు వరద

**● శ్రీశైలం, పులిచింతలకీ అదే ప్రవాహం ● పోతిరెడ్డిపాడు పరిధిలో ప్రాజెక్టులు కళకళ**



రాజంపేట, నవంబరు 9 ప్రభాతవార్త: కృష్ణ బేసిన్‌లో రికార్డు స్థాయిలో వరద ప్రవాహం ఈ ఎడాది నమోదైంది. శ్రీశైలం ప్రాజెక్టుకు పులిచింతల ప్రాజెక్టు కూడా ఆల్ టైం రికార్డ్ స్థాయిలో వరద ప్రవాహం వచ్చింది. 1994-95 సీజన్‌లో 2039.87 టీఎంసీ రికార్డు ప్రవాహం నమోదు కాగా 30 ఏళ్ల తరువాత ఆ రికార్డు బ్రేక్ అయింది. ఈ సీజన్‌లో శ్రీశైలం, పులిచింతలకి కూడా ఆల్ టైం రికార్డు వరద ప్రవాహం నమోదు అయింది. శ్రీశైలం ప్రాజెక్ట్‌కి 01-06-25 నుండి 06-11-25 వరకు రికార్డు స్థాయిలో 2278 టీఎంసీల వరద ప్రవాహం వచ్చింది. 1994-95లో 2039.87 టీఎంసీ రికార్డు ప్రవాహం నమోదైంది. పులిచింతల నిర్మాణం తరువాత 2022-23 సీజన్‌లో 1285.43 టీఎంసీల వరద ప్రవాహం వచ్చింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 1477.1 టీఎంసీల వరద ప్రవాహం నమోదుకావడం విశేషం.

**రాయలసీమ ప్రాజెక్టులలో 90శాతం పైబడి నీరు**

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్ ఆధారిత రాయలసీమ ప్రాజెక్ట్‌లలో ప్రస్తుతం నీటి నిల్వ సామర్థంలో 90శాతం పైబడి నీరు నిలువ ఉంది. ఈనెల 5నాటి లెక్కల ప్రకారం గోరుకల్లు ప్రాజెక్టు 12.44 టీఎంసీ పూర్తి నిలువ సామర్థ్యం కాగా 10.68 టీఎంసీల నిల్వ ఉంది. అవుకు 4.15 టీఎంసీ పూర్తి నిలువ సామర్థ్యం కాగా 2.22 టీఎంసీల నిల్వ వుంది. గండికోట 26.85 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా 26.53 టీఎంసీల నిల్వ వుంది. వామికొండ 1.68 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా ప్రస్తుతం 1.35 టీఎంసీల నిల్వ వుంది. సర్వారాయసాగర్ 3.06 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా 1 టీఎంసీల నీరు నిల్వ వుంది. చిత్రావతి 10 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా 9.2 టీఎంసీల నిల్వ వుంది. పైడిపాలెం 6 టీఎంఎసీ పూర్తి నిలువ సామర్థ్యం కాగా 5.15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మైలవరం 6.5 టీఎంసీలు పూర్తి నిలువ సామర్థ్యం కాగా 6.15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వెలుగోడు 16.95 టీఎంసీల పూర్తి నిలువ సామర్థ్యం కాగా 15.8 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఆర్-1 ప్రాజెక్టు 2.13 టీఎంసీలు పూర్తి నిలువ సామర్థ్యం కాగా 1.75 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఆర్-2 ప్రాజెక్ట్ 22.44 టీఎంసీలు పూర్తి నిలువ సామర్థ్యం కాగా 1.68 టీఎంసీల నీరు నిల్వ ఉంది. బ్రహ్మసాగర్ ప్రాజెక్టు 17.730 టీఎంసీలు పూర్తి నిలువ సామర్థ్యం కాగా 17 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం పోతిరెడ్డిపాడు ఆధారిత ప్రాజెక్టుల పూర్తి నిల్వ సామర్థ్యం 109.93 టీఎంసీలు కాగా ప్రస్తుతం 98.53 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# రైల్వేల అభివృద్ధికి నిధులు

**తాడేపల్లిగూడెం, నవాబ్ పాలెం మధ్య రూ.80.06 కోట్లతో రైల్ ఓవర్ బ్రిడ్జి**

రాజంపేట, నవంబరు 9 ప్రభాతవార్త: విజయవాడ రైల్వే డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు వరదలా వస్తున్నాయి. అనకాపల్లి ఎంపి ఎం రమేష్ నాయుడు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రైల్వే అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నారు. ఆయన సిఫార్సులతో రైల్వే బోర్డు భారీగా నిధులను మంజూరు చేస్తోంది. తాజాగా అనకాపల్లి, తుని రైల్వే స్టేషన్‌లలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.19.61 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రీమియం వెయిటింగ్ హాల్, కొత్త బుకింగ్ ఆఫీస్ నిర్మాణం, ప్రయాణికులు విడిది చేసేందుకు రిటైరింగ్ రూమ్స్ నిర్మాణానికి రూ.10.93 కోట్లు నిధులు మంజూరు చేశారు. అలాగే అనకాపల్లి, తుని రైల్వేస్టేషన్లలో సిఒపి షెల్టర్లు నిర్మించేందుకు, మాడ్యులర్ టాయిలెట్స్ కోసం రూ.8.68 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అలాగే చెన్నై- కోల్‌కత్తా నేషనల్ హైవే-16లో పుల్ల చేబ్రోలు రైల్వే స్టేషన్ మధ్య (ఎల్‌సి నెంబర్ 363 బి) రెండు లైన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.46.23 కోట్ల నిధులు మంజూరు చేశారు. అలాగే దెందులూరు భీమడోలు రైల్వే స్టేషన్ల మధ్య రెండు లైన్ల రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి, అదేవిధంగా తాడేపల్లిగూడెం, నవపాలెం స్టేషన్ల మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.80.06 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ పనులను 18నెలల లోపు నిర్మించాలని విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు టెండర్ల ప్రక్రియను కూడా చేపట్టారు.



## పొట్టకూటి కోసం వచ్చి పరలోకానికి

**వరి కోత యంత్రానికి విద్యుత్తు వైరు తగిలి ఇద్దరు మృతి**

**కాకినాడ జిల్లా రామయ్యపాలెంలో ఘటన**

గండేపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త: వరి కోత యంత్రాన్ని వ్యాన్‌పై ఒకచోట నుండి మరొక చోటకి తరలిస్తుండగా 11 కె.వి విద్యుత్ వైరు తగిలి ఇద్దరు మృతి చెందిన సంఘటన కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రామయ్య పాలెంలో జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా నుండి పొట్టకూటి కోసం వచ్చిన వరి కోత యంత్రం యజమాని కరిపెట్టి సింహాద్రి అప్పన్న, డ్రైవర్ గడ్డం సందీప్‌లు విద్యుతాఘాతుకానికి గురై మృతి చెందారు. జగ్గంపేట సిఐ శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై కె.శివనాగబాబు తెలిపిన వివరాలు ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన కరిపెట్టి సింహాద్రి అప్పన్న(57) అదే మండలం రాపాక గ్రామానికి చెందిన డ్రైవర్ గడ్డం సందీప్(34) ఇద్దరూ గండేపల్లి మండలం రామయ్యపాలెం మీదుగా సింగరంపాలెం వరి కోత యంత్రాన్ని వ్యాన్‌పై ఎక్కించుకుని తీసుకు వెళుతున్నారు. ఈ క్రమంలో రామయ్య పాలెం శివారులోకి వచ్చేసరికి కిందకు వేలాడుతున్న 11 కె.వి విద్యుత్తు వైరు కోత మిషన్ ఇనుప గొట్టానికి తాకడంతో షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఆ వైరును తప్పిస్తుండగా విద్యుత్ ఘాతుకానికి గురై సందీప్, అప్పన్న అక్కడికక్కడే మృతి చెందారని వారు తెలిపారు. గండేపల్లి ఎస్సై శివ నాగబాబు కేసు నమోదు చేయగా జగ్గంపేట సి.ఐ శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలకు పంచమా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన తెలిసిన కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

## బాలిక మృతి... వీడిన మిస్టరీ

**● నిందితుడు ఎలక్ట్రీషియన్ శ్రీనివాసు ● ఎస్పీ రాహుల్ మీనా వెల్లడి**



రామచంద్రపురం (కోనసీమ బ్యూరో), నవంబరు 9 ప్రభాతవార్త: రామచంద్ర పురంలో ఐదో తరగతి చదువు తున్న బాలిక సిర్రా రంజిత అనుమానాస్పద మరణం మిస్టరీకి వీడింది. ఈ ఘటన ను ఆత్మ హత్యగా మలిచేందు కు చేసిన ప్రయత్నం వెనుక నిందితుడి నాటకం బయట పడిందని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. తల్లిదండ్రులతో సన్నిహి తంగా ఉంటూ ఇంట్లో ఎలక్ట్రికల్ పనులు చేసే స్థానిక పెయ్యలపేటకు చెందిన ఎలక్ట్రీషియన్ పెయ్యల శ్రీనివాసు ఆర్థిక ఇబ్బందులు, ఈఎంఐల ఒత్తిడి, చెల్లెలి వివాహ ఖర్చులకు రూపాయి దొరకడం లేదన్న ఆవేదనతో ఆ ఇంట్లో చోరీకి యత్నించాడు. ఈ నెల 3న రంజిత ఇంట్లో ఒంటరిగా ఉండగా, చోరీకి వచ్చిన శ్రీనివాసును బాలిక ప్రశ్నించడంతో అతడు గాబరా పడ్డాడు. విషయం తల్లికి చెబుతుందన్న భయంతో రంజితను గొంతు నులిమి హత్య చేశాడు. తరువాత బాలిక మెడకు చున్నీ కట్టి సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడదీసి ఆత్మ హత్యలా సర్దు బాటు చేశాడు. అనంతరం స్కూల్ వద్దకు వెళ్లి సిసి ఫుటేజ్ నకలు తీసుకుని బాలిక ఆత్మ హత్య చేసుకుందని ఒక మెసేజ్ రాసి వాట్సాప్‌లో పెట్టి దృష్టి తప్పించే ప్రయత్నం చేశాడు.

**ఆ మెసేజ్ బండారం బట్టబయలు చేసింది.**

ఆ సందేశమే పోలీసుల దృష్టిని శ్రీనివాసు పైకి తిప్పింది. అనుమానాస్పద సమాచారంపై దర్యాప్తు ముమ్మరం చేశారు. డిఎస్‌పి రఘువీర్ ఆధ్వర్యంలో ఐదు బృందాలు పగలు, రాత్రి డిస్టింక్షన్స్ లేకుండా దర్యాప్తు జరిపాయి. సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, సీసీ ఫుటేజ్ ఆధారంగా చివరకు శ్రీనివాసును పోలీసు బృందాలు అరెస్టు చేశాయి. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మూడు సార్లు రామచంద్ర పురం వచ్చి విచారణను స్వయంగా పర్య వేక్షి ంచారు. చివం ీకు పెయ్యల శ్రీనివాసు ప్రధాన నిందితుడని నిర్ధారించారు. నిందితుడిని హాజరుపరిచి వివరాలు వెల్లడించారు.

## వైద్యుల నియామకాలు చేపట్టాలి

**వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులకు సీఆర్ఎం బృందాలు**

విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వైద్య సేవలతో పాటు మాతా శిశు సంరక్షణ చర్యలు బాగున్నాయని కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వైద్యారోగ్య శాఖకు కేంద్ర బృందం పలు సూచనలు చేసింది. ఈ నెల 4 నుంచి పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల్లో పర్యటించిన కామన్ రివ్యూ మిషన్(సీఆర్ఎం) బృందాలు మంగళగిరిలోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయంలో కమీషనర్ వీరపాండియన్, సెకండరీ హెల్త్ సంచాలకులు చక్రధరబాబు, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారులతో సమావేశమయ్యాఇ. కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ జోయ ఆలీ రజ్వీ, ఉప కార్యదర్శి డాక్టర్ భవానీ సింగ్ నేతృత్వంలోని బృందాల సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వాసుపత్రులతో పాటు, జిల్లా ఆస్పత్రిల్లోని ఎన్‌సీడీ క్లినిక్‌లలో వైద్యులను నియమించాలి. వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా పునశ్చరణ తరగతులు నిర్వహించాలి. ఆస్పత్రిల్లో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, అగ్నిమాపక వ్యవస్థ సమర్థంగా సాగేలా చూడాలి. ఎన్‌సీడీ సర్వేల్లో గుర్తించిన పీడితులను సకాలంలో పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేయాలి. మానసిక సమస్యలున్న వారికి కౌన్సెలింగ్ చేరువ చేయాలి. పెండింగ్‌లో ఉన్న కాటరాక్ట్ శస్త్రచికిత్సలు త్వరగా పూర్తి చేయాలి. టీవీ స్క్రీనింగ్‌ను సమర్థంగా నిర్వహించాలి. క్షయ రోగులకు ఎక్స్‌రే సేవలు, నగదు సాయం అందచేతలో అడ్డంకులు అధిగమించాలి. రెండు జిల్లాల్లో 19 ఆసుపత్రులను పరిశీలించిన కేంద్రబృందం, వైద్య సేవలు, ఎఫ్ఆర్ఎస్, డేటా నమోదు, ఆశా, ఏఎన్ఎం యూప్‌ల నిర్వహణ, ప్రసూతి, శిశు సేవలు తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేసిందని వైద్యారోగ్య శాఖ కమీషనర్ వీరపాండియన్ తెలిపారు. సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు స్థానికులతో మమేకపై సేవలందిస్తున్న తీరు, విద్యా శాఖ, అంగన్‌వాడీల సమన్వయం బాగుందని బృందం పేర్కొన్నట్లు చెప్పారు.



స్వామి అమ్మవార్ల లక్షబిల్వ, కుంకుమార్చనలు

## శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట

**స్వామికి బిల్వార్చన... అమ్మవారికి లక్ష కుంకుమార్చన**

శ్రీకాళహస్తి, నవంబరు 9 ప్రభాతవార్త: కార్తీక మాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట లాడుతోంది. ఆదివారం కదలి తరంగాల్లా భక్తులు కదలి వచ్చారు. ఓ వైపు భక్తుల తాకిడి. రాహుకేతుదోష నివారణ పూజలకు రద్దీ. విఐపిల తాకిడి, సేవలతో పునీతం. ముక్కంటీశునికి లక్ష బిల్వార్చన, దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఆదివారం స్వామి అమ్మవార్లకు అలంకార మండపంలో ప్రత్యేకంగా నియమించిన వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా, ఆలయ ప్రధాన అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ అచ్చితా గురుకుల్, ఆలయ ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి అభిషేక గురుకుల్ సూరి వేద మంత్రాలను పఠిస్తుండగా బిల్వాలను సమర్పిస్తూ పూజించారు. కాగా అమ్మవారికి ప్రత్యేకంగా రాజమండ్రి నుంచి అందించిన కుంకుమతో అభిషేకించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు.

## క్షేత్ర పర్యటనకు ట్రైయినీ ఐఏఎస్‌లు

**మార్గనిర్దేశనం చేసిన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ**



విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: ట్రైనీ ఐఏఎస్‌లు పర్యటనలో భాగంగా జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవాలని ఈ అవగాహన మున్ముందు విధి నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ముస్సోరిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఏఎస్ అధికారులు మూడు బృందాలుగా ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించ నున్నారు. ఈ నేపథ్యంలో ట్రెయినీ ఐఏఎస్‌లకు కలెక్టర్ జి.లక్ష్మీ ్మశ ఆదివారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సమావేశం నిర్వ హించి ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ (ఎఫ్ఎస్ఆర్పీ) కింద ఆరు రోజుల క్షేత్ర పర్యటనను విజయవంతంగా పూర్తిచేసేందుకు మార్గనిర్దేశనం చేశారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, మండలాలు, గ్రామాల వివరాలతో పాటు సాంస్కృతికంగా, పర్యాటకంగా కీలక ప్రాంతాల గురించి వివరించారు. నిర్దేశ టూర్ షెడ్యూల్‌కు అనుగుణంగా జరిగే క్షేత్ర పర్యటనలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం, వివిధ శాఖల అధికారులతో సమావేశాలతో పాటు స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా క్షేత్రస్థాయిలో ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన పెంపొందించేలా నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు వంటి వాటి సందర్శనతో పాటు స్వయం సహాయక సంఘాలు, హస్తకళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులతో సమావేశాలతో ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలు, సామాజిక ఆర్థిక పరిస్థితులు, సహజ వనరుల నిర్వహణ తదితరాలపైనా అవగాహన పెంపొందించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో డీఆర్ఎఏ పీడీ ఏఎన్ఏవీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తిలో అభివృద్ధికి అటవీ వివాదాలు తొలగించండి

**డిప్యూటి సిఎం పవన్‌కు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి విన్నపం**

శ్రీకాళహస్తి, నవంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏళ్ళ తరబడి జటిలంగా ఉన్న అటవీశాఖకు సంబంధించిన వివాదాలతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని వాటిని పరిష్కరించాలని డిప్యూటి సిఎ, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్‌కు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి విన్నవించారు. శ్రీకాళహస్తి అభివృద్ధిలో భాగమైన ఎస్ఎస్ కెనాల్, అలాగే శ్రీకాళహస్తి మండలంలోని సింహాచల కండ్రిగ గ్రామాల్లో రిజర్వ్ ఫారెస్టు భూ వివాదాలు జటిలంగా మారి శాంతి భద్రతల సమస్యగా పరిణమించిందని ఎంఎల్ఏ డిప్యూటి సిఎంకు విన్నవించారు. కాగా బివిపురంలో అటవీశాఖ భూములు రైతులకు మధ్య వివాదం నడుస్తుందన్నారు. కాగా సింహాచల కండ్రిగలో దళితులకు సంబంధించిన భూములకు పట్టాలిచ్చారని అయితే ఆభూములు రిజర్వ్ ఫారెస్టు అంటూ రైతులను తరిమివేసి వనసంరక్షణ సమితి సారధ్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలను అటవీశాఖ చేపట్టగా దళిత రైతులు అడ్డుకున్నారని వారికి చూపుతామన్న అధికారులు చివరకు ఆరుకిలో మీటర్ల దూరంలోని అంజనేయ పురం గ్రామానికి సమీపంలో భూములు కేటాయిస్తే ఎలా వెళతారని దాంతో రైతులు కోర్టును ఆశ్రయించి వనసంరక్షణ సమితి పనులను అడ్డుకున్నారని డిప్యూటి సిఎం దృష్టికి తెచ్చారు. కాగా ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవటానికి అటవీ పరిధిలో ట్రెంచ్‌లు ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ దృష్టికి తెచ్చారు. ఈ వివాదాలకు సంబంధించి సంబంధిత అధికారులతో చర్చించి సత్వరం పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ భరోసా ఇచ్చారు.

## వేదోక్తంగా కార్తీకమాస పూజలు



ఇంద్రకీలాద్రి, నవంబరు 9 ప్రభాత వార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. సకల లోకాలు, సకల జీవరాశులు సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ దుర్గమ్మవారి సన్నిధిలో ఆదివారం సూర్య ఉపాసన సేవ నిర్వహించారు. కార్తీకమాసం ఆదివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా ఇఓ వికె శీనానాయక్ మధ్యాహ్నం వరకు అంతరాలయ దర్శనాలు రద్దు చేశారు. భక్తులకు మంచినీరు తదితరాలు అందిస్తూ త్వరితంగా క్యూలైన్లు కదిలేలా చర్యలు తీసుకున్నారు.

**దాతల విరాళాలు**

దుర్గమ్మ ఆలయంలో జరిగే ఉచిత ప్రసాద వితరణ పథకానికి మంగళగిరికి చెందిన పోలవరపు వెంకట సాయి, మనోజ్ చౌదరి, నీరజ వారి కుటుంబీకులు రు.1,00,501ల విరాళాన్ని శనివారం అందించారు. అలాగే విజయవాడకు చెందిన కొడాలి సుబ్బారావు, వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం ను వారి కుమార్తు కొడాలి నగేష్‌బాబు పేరిట అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త ్రం, మెమంటోఅందించారు. వేదపండితులు ఆశీర్వచ ీనాలందించారు.

**దుర్గమ్మవారి ఆలయానికి రావాలని కంచిపీఠాధిపతికి ఆహ్వానం**

దుర్గమ్మవారి ఆలయానికి వచ్చి శ్రీ అమ్మవారిని దర్శించుకుని భక్తులకు అనుగ్రహభాషణం ఇవ్వాలని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనానాయక్, చైర్మన్ రాధాకృష్ణలు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారిని కోరారు. ఆదివారం తాడేపల్లిలో



వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కంచికామ కోఠిపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారిని కలిసి వారిని ప్రార్థించగా వారు మన్నించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ రెండు రోజుల్లో ఆలయానికి శ్రీ స్వామివారు వచ్చే అవకాశముందన్నారు.



## వాడపల్లి వెంకన్న సేవలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు

ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 9 ప్రభాతవార్త: ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు, చైర్మన్, ముదునూరి వెంకటరాజు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ చైర్మన్, ఆలయ డిప్యూటీ కమిషనర్ బండారు సత్యానందరావు, తనయుడు యువనాయకులు బండారు సంజీవ్, శ్రీస్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. స్పీకర్ వెంట అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ పనుల్లో మంత్రి రామానాయుడు శ్రమదానం

పాలకొల్లు, నవంబరు 9 ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శ్రమదానం చేశారు. రూ.3 కోట్లతో జరుగుతున్న గౌడ, శెట్టిబలిజ కల్యాణ మండప స్లాబ్ నిర్మాణ పనుల్లో కార్మికులతో కలిసి పనిచేశారు. పారపట్టి ఇసుక, కంకరను గమేళాల్లో వేసుకుని నెత్తి మీద పెట్టుకొని మిల్లర్లలో వేశారు. కాంక్రీట్ పనుల్లోనూ పాల్గొన్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా పనిచేశారు. కొద్దిసేపు కార్మికులతోనూ మమేకమై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో రూ.1.50 కోట్లు మంజూరై మొదటి స్లాబు పనులు జరిగాయి అన్నారు. వైసిపి ప్రభుత్వంలో రూపాయి ఖర్చుకు అర బస్తా సిమెంట్ పని నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కల్యాణ మండప నిర్మాణ పనులు మొదలుపెట్టి పూర్తిచేసే బాధ్యత నాదంటూ మాట ఇచ్చానని... నేడు మాట నిలుపుకునేలా కూటమి ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేయడంతో మళ్లీ పనులు మొదలయ్యాయన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, గౌడ శెట్టిబలిజ కల్యాణ మండప కమిటీ నాయకులు మేకా కోటేశ్వరరావు, పితాని వెంకట్, పెచ్చెట్టి బాబు, అప్పారి ఉమామహేశ్వంరావు, అంగర చిన్న, బొక్క గంగాధర్ రావు, ఏఎంసి చైర్మన్ కోడి విజయ భాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, గండేటి వెంకటేశ్వరరావు, చిట్టూరి ఏడుకొండలు, కుక్కల సత్యనారాయణ, గోపాలకృష్ణ, గుబ్బల ఏడుకొండలు, రాచమల్ల మీరయ్య, కౌరు సందీప్ కుమార్, కేతరాజు, నున్న బోయిన సత్యనారాయణ, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఏపీకి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్

### 12న సీఎం చంద్రబాబుతో భేటీ



విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆంధ్రప్రదేశ్ రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం (నవంబర్ 10) నాడు గుంటూరు జిల్లాకు రానున్నారు. మరుసటి రోజు వాటర్‌షెడ్ జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. ఆయన పర్యటన వివరాలను అధికారులు వెల్లడించారు. కేంద్ర మంత్రి చౌహాన్ నవంబర్ 10న రాత్రి 8:40 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి కారులో బయలుదేరి రాత్రి 9:45 గంటలకు గుంటూరులోని ఐటీసీ హోటల్‌కు చేరుకుంటారు. రాత్రి అక్కడే బస చేయనున్నారు. నవంబర్ 11వ తేదీ ఉదయం 9:30 గంటలకు హోటల్ నుంచి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బయలుదేరి 9:45 గంటలకు గుంటూరు మండలం వెంగళాయపాలెం చేరుకుంటారు. అక్కడ 10:30 గంటల వరకు క్షేత్ర సందర్శన చేస్తారు. అనంతరం ఆయన నల్లపాడులోని లయోల పబ్లిక్ స్కూల్‌కు 11 గంటలకు చేరుకుని, అక్కడ వాటర్‌షెడ్ మహోత్సవ్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు అక్కడి నుంచి బయలుదేరి ఉండవల్లిలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసానికి శివరాజ్ చౌహాన్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నివాసం నుంచి తిరిగి బయలుదేరి సాయంత్రం 5:30 గంటలకు ఐటీసీ హోటల్‌కు చేరుకుంటారు. అక్కడ జరిగే వాటర్‌షెడ్ జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. సాయంత్రం 6:45 గంటలకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నివాసానికి వెళ్లి భేటీ అవుతారు. రాత్రి 7:45 గంటలకు అక్కడి నుంచి బయలుదేరుతారు. రాత్రి 8:25 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీకి శివరాజ్ సింగ్ చౌహాన్ తిరిగి ప్రయాణం అవుతారని మంత్రి కార్యాలయం తెలిపింది.

# 'హనుమాన్'ను పకడ్బందీగా అమలుచేయాలి

**- మానవ, ఏనుగుల ఘర్షణ నివారణ, జంతువుల సంరక్షణ లక్ష్యం**

**- ప్రత్యేకమైన కాలపరిమిత, కార్యాచరణ అవసరం - రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేలా చూడాలి - ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**



పలమనేరు, నవంబరు 9 ప్రభాతవార్త: మానవులు, ఏనుగుల మధ్య సంఘర్షణ నివారించడంతోపాటు సరి కొత్త సాంకేతికతతో అటవీ జంతువులకు సంరక్షణ చేపట్టేందుకు రాష్ట్ర అటవీశాఖ రూపొందించిన హనుమాన్ ప్రాజెక్ట్ వివరాలను ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ తెలుసుకున్నారు. 11 అంశాలతో కూడిన ఈ ప్రాజెక్టును అటవీ శాఖాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పవన్ కల్యాణ్‌కి వివరించారు. హనుమాన్ ప్రాజెక్టులోని ప్రతి అంశాన్ని నిర్దిష్ట కాలపరిమితి అవసరం అన్నారు. అధునాతన టెక్నాలజీతో కొత్త యాప్‌ను రూపొందించి మార్చి 3వ తేదీ లోపు అందుబాటులోనికి తీసుకురావాలని ఆదేశించారు. అటవీశాఖ, పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. దీనిపై చర్చించేందుకు నవంబర్ 3వ వారంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ మానవులు, జంతువుల మధ్య సంఘర్షణను తగ్గించేందుక తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రాష్ట్ర అటవీ శాఖ రూపొందించిన హనుమాన్ ప్రాజెక్ట్ బాగుంది అయితే ప్రాజెక్టులోని ప్రతి అంశాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు కాల పరిమితి పెట్టుకోవాలన్నారు. ఏనుగులతో తీవ్రంగా దెబ్బతింటున్న పంటల స్థానంలో ప్రత్యామ్నాయాలు ఎలా? దానికి రైతులు ఎలా ఒప్పించాలనే అంశాలపై దృష్టి సారించాలన్నారు.

**ప్రత్యేకయాప్‌ను సిద్ధం చేయండి**

మానవ, వన్యప్రాణి సంఘర్షణను తగ్గించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న గజ ప్రజాయాప్ స్థానంలో నూతన సాంకేతికతో ప్రత్యేకయాప్‌ని సిద్ధం చేయండి, తమ పరిసర ప్రాంతాల్లో సంచరించే జంతువులు సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేలా ఆ యాప్ ఉండాలి. ఏనుగులకు ప్రత్యేక రెడియో కాలర్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు కేంద్రం నుండి అనుమతి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**గ్రామస్థాయిలో సర్పమిత్ర వాలంటీర్లు**

హనుమాన్ ప్రాజెక్టులో భాగంగా పట్టణాల్లో మాదిరి గ్రామాల్లోనూ జనావాసాల్లోకి వచ్చిన పాముల నుంచి ప్రజలకు హానీ కలగకుండా సర్పమిత్రలను ఏర్పాటు చేసేందుకు ప్రతి పంచాయితీ పరిధిలో వాలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు అటవీ శాఖాధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. గ్రామస్థాయిలో ముందుకు వచ్చే సర్పమిత్ర వాలంటీర్లకు అటవీ శాఖ నుంచి ప్రోత్సాహకాలందించాలని పవన్ సూచించారు.

**ప్రజల నుండి పార్టీ శ్రేణుల నుంచి అర్జీల స్వీకరణ**

పలమనేరు పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, జనసేన, టిడిపి, బిజేపి నేతలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి ప్రజల నుండి, జనసేన శ్రేణుల నుంచి అర్జీలు వచ్చాయి. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

## తిరుమల అన్నప్రసాదాల నాణ్యత అభినందనీయం

### వైసిపి ఎమ్మెల్సీ అంబటి రాంబాబు ట్వీట్


తిరుమల, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వస్తున్న భక్తులకు రుచిగా శుచిగా అన్న ప్రసాదాలను టిటిడి అందిస్తుండటం అభినందనీయమని వైసిపి ఎంఎల్‌సి అంబటి రాంబాబు తెలిపారు. ఆదివారం ఆయన శ్రీవారి దర్శనానంతరం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో కుటుంబసభ్యులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎంతో నాణ్యమైన అన్నప్రసాదాలను భక్తులకు అందిస్తోందని, భోజనశాల పరిశుభ్రత, రోజుకు లక్షమంది భక్తులకు భోజనాన్ని అందించడం నిర్వహణ చేస్తుండటం తనకు అర్థంకాలేదన్నారు. తాను అక్కడే భోజనం చేసి యూట్యూబ్‌లో వీడియో పోస్టుచేయడం ఇప్పుడు టిటిడి పనితీరుకు నిదర్శనం అని పేర్కొన్నారు.



## రాయపూడి వద్ద కృష్ణానదిలో ఇద్దరు యువకులు గల్లంతు

### అధికార యంత్రాంగం గాలింపు చర్యలు

గుంటూరు, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: తూళ్లూరు మండలం రాయపూడి గ్రామ సమీపంలోని లాంచీల రేవు వద్ద ఇద్దరు యువకులు ఆదివారం నాడు గల్లంతయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. అమలాపురానికి చెందిన పవన్, గిద్దలూరుకు చెందిన దినేష్ రాజధాని పనులు చేసుకుంటూ ఉన్నారు. వీరు పనిచేస్తున్న కంపెనీ వద్దే పనిచేస్తున్న మరో ఇద్దరితో కలిసి ఆదివారం లాంచీల రేవు వదనద కృష్ణానదిలో స్నానం చేసేందుకు అందులోకి దిగారు. స్నానం చేస్తూ పవన్, దినేష్ నీటిలో గల్లంతయ్యారు. కాగా మణికంఠ, పవన్ బయటకు వచ్చారని తెలిపారు. తుళ్లూరు సిఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ కలగయ్య, స్థానిక రెవెన్యూ సిబ్బంది, సమీపంలోని జాలర్లు కలిసి పడవులతో గాలింపు చర్యలు చేపట్టారు.



## వెలుగులోకి వచ్చిన 60 కొత్త జాతుల సీతాకోక చిలుకలు

హైదరాబాద్, నవంబర్ 9 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ములుగు అభయారణ్యంలో 60 రకాల కొత్త జాతుల సీతాకోక చిలుకలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలోనే మొదటిసారి 8 రాష్ట్రాల వైల్డ్ లైఫ్, వరల్డ్ ఫర్ నేచర్ సంస్థలు ఈ సర్వేలో పాల్గొన్నాయి. 60 మంది పరిశోధకులు లక్నవరం, తాడ్వాయి, పస్రా అడవుల్లో 3 రోజులు పర్యటించి 60 రకాల సీతాకోక జాతులను గుర్తించారు. సీతాకోక చిలుకల గుర్తింపుతో జిల్లాకు దేశ వ్యాప్తంగా పేరు వస్తుందని స్థానిక రేంజర్ నరేందర్ తెలిపారు.

### కల్తీనెయ్యి కేసు

# సిట్ ముందుకు మాజీ చైర్మన్ వైవి?

### బ్యాంకు ఖాతాల వివరాలపై నేడు హైకోర్టు తీర్పు




తిరుమల, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి సరఫరా జరిగిందనేది దాదాపు నిగ్గుతేల్చేసిన సిబిఐ సిట్ అధికారులు, అక్రమాలకు వంతపాడిన సూత్రధారుల వ్యవహారంపై దృష్టి పెట్టింది. ఇప్పుడు టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సిట్ విచారణ చేయక తప్పదనేది తేలిపోయింది. ఆయన వ్యక్తిగత సహాయకుడు, ఆర్థికలావాదేవీలు పర్యవేక్షించిన చిన్నఅప్పన్నను సిట్ అరెస్ట్‌చేసి కటకటాల్లోకి పంపింది. అతని నుండి ఇటీవల వరుసగా రెండురోజులు రాబట్టిన సమాచారం మేరకు ఇప్పుడు కల్తీనెయ్యి వ్యవహారం వైవి వరకు చేరిందనేది తెలుస్తోంది. వైవి సుబ్బారెడ్డి 2019నుండి 2023వ సంవత్సరం వరకు టిటిడి చైర్మన్‌గా రెండు దఫాలు కొనసాగారు. ఆ కాలంలోనే నెయ్యి సరఫరాలో కల్తీ జరిగిందనేది తేలినా ఎందుకు కొనసాగించారు, దానివెనుక ఏ మేరకు లాభపడ్డారనేది అంశాలపై సిట్ విచారణకు వీలుగా వైవి, అతని సతీమణి బ్యాంకు ఖాతాల వివరాలను సిట్ సంబంధిత బ్యాంకుశాఖను కోరింది. అయితే బ్యాంకు లావాదేవీల వ్యవహారాల వివరాలు వెల్లడించలేనని, దీనిపై శనివారం సుబ్బారెడ్డి తరపున న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కల్తీనెయ్యి కేసులో సిట్ దర్యాప్తు వేగంగా సాగుతున్న తరుణంలో సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించడం కీలక పరిణామంగా మారింది. తన వివరాలను సిట్ కోరిందని, దానిపై కొంత సడలింపు కోరుతూ పిటిషన్ వేయడం సంచలనంగా మారింది. ఎవరైనా అనుమానంపై లావాదేవీలపై కొంత సమాచారం రావడానికి బ్యాంకు ఖాతాలు కోరవచ్చనేది హైకోర్టుకు సిట్ కూడా నివేదిక ఇచ్చింది. కల్తీనెయ్యిలో సుబ్బారెడ్డి పాత్రపై వివరాలు రాబట్టేందుకే బ్యాంకు ఖాతాలు వివరాలు కోరామని, సుబ్బారెడ్డి పిటిషన్ కొట్టివేయాలని సిట్ హైకోర్టుకు విన్నవించింది. అయితే నేడు హైకోర్టులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనున్నాయనేది వెలువడించనున్న తీర్పుపై ఆధారపడి ఉంది. ఇప్పటికే కల్తీనెయ్యి వ్యవహారం పలు మలుపులు తిరిగి టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పాత్ర వరకు సిట్ అధికారులు ఆధారాలు సేకరించారనేది కీలకంగా మారింది. కొందరు సూత్రధారులతోబాటు టిటిడి అధికారుల పాత్రపై కూడా సిట్ దర్యాప్తు కొనసాగించే అవకాశం స్పష్టంగా తెలుస్తోంది. 2020వ సంవత్సరం నుండి టిటిడికి తిరుమల ఆలయానికి అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న డెయిరీ సంస్థల యాజమాన్యం టిటిడి నిబంధనలు ఉల్లంఘించి నాణ్యతలేని నెయ్యి సరఫరా చేశారనేది సిట్ తేల్చిసిన రిపోర్ట్లు. ఈ వ్యవహారంలో గత బోర్డు సభ్యుల పాత్రకంటే అప్పటి టిటిడి అధికారుల పాత్ర కీలకంగా మారిందనేది సంచలనంగా మారింది. ఇప్పటికే అరెస్టయిన తొమ్మిది మంది నిందితుల రిమాండ్ రిపోర్టుల ఆధారంగా టిటిడి అధికారుల పాత్రపై సిట్ ఆరా తీసేందుకు రంగం సిద్ధమైంది. లడ్డూలను కలుషితం చేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరి పాపం పండుతుందనేది మాత్రం సిట్ అధికారుల చేతిలో కీలకం. ఈ కల్తీ కేసులో క్లైమాక్స్‌లో శిక్ష ఎంతమందికి పడనుందనేది ఈ నెలాఖరులోపు తేలిపోనుంది.

# గుంతల రహిత రహదారుల రాష్ట్రంగా ఎపిని మారుస్తాం

**రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి**



విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీని రూ. 1081 కోట్లతో గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఏపీఆర్‌డీసీ సభ్యులు పూర్తి సహకారం అందించాలన్నారు. విజయవాడ నగరంలోని ఆర్‌బి ఇఎన్‌సీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్పోరేషన్ సభ్యులందరితో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిరక్ష్యం చేసిందని, గత ఐదేళ్లలో రోడ్లను కనీసం రెన్యువల్ కూడా చేయక పోవడంతో రాష్ట్రంలో వేల కి.మీ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 5 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామన్నారు. దీనివల్ల కూటమి ప్రభుత్వం, ఆర్ అండ్ బి శాఖపై ప్రజల్లో సానుకూలత నెలకొందన్నారు. ఇటీవలి తుపాన్ ప్రభావంతో రాయలసీమ ప్రాంతంలో కొంత మేర రహదారులు బాగానే ఉన్నప్పటికీ, ఉత్తరాంధ్ర, కోస్తా, కృష్ణ, గుంటూరు జిల్లాలలో పాడైన రహదారులపై దృష్టి పెడుతున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గతంలో అధ్వానంగా ఉన్న రాష్ట్ర రహదారులకు నేడు మహర్దశ వచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాదాపు రూ. 2,500 కోట్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరో రూ.1000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి అతి త్వరలో పనులు చేపట్టనున్నామని మంత్రి వివరించారు. ఆర్డీసీ సభ్యులపై రోడ్ల బాధ్యత ఉందని, స్థానికంగా ఆయా సభ్యుల పరిధిలో ఉన్న రహదారుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆర్థిక సమస్యలను సమన్వయ పరుచుకుంటూ, నిధులను సమీకరించి రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. రహదారులకు సంబంధించి అను నిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలు నిర్వహిస్తూ ఎన్ డి బి, నాబార్డ్ వంటి బ్యాంకులు ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) మోడల్‌తో ప్రజలపై భారం పడకుండా రహదారులను అభివృద్ధి చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ నూతన సభ్యులు వారి పరిధిలో రహదారులను పరిరక్షిస్తూ సమస్యలు ఎదురైతే మంత్రి దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సభ్యులు భాగస్వామ్యులు అయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం మంత్రి సమక్షంలో 16 మంది రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వర రావు, ఏపీ ఆర్డీసీ ఎండి ఎల్.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## అర్ధరాత్రి లాడ్జిల ఆకస్మిక తనిఖీ

### 6 కిలోల గంజాయి స్వాధీనం

నెల్లూరు క్రైమ్, నవంబరు 9 ప్రభాతవార్త: నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడంలో భాగంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా లాడ్జిలు, హోటల్స్‌ను ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని అధికారులు సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో గంజాయి స్మగ్లర్లు దొరకడం విశేషం. శనివారం అర్ధరాత్రి సంతపేట పరిధిలోని ఓ లాడ్జిలో సిఐ వీరసోమయ్య తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేయగా, ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 6 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు గత రాత్రి, తెల్లవారు జాము వరకు లాడ్జీలు, హోటల్స్, డార్మెంటరీలు, గెస్ట్ హౌస్‌లు, రిసార్టులలో రికార్డులు, సిసిటివి, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ ఎన్‌ఒసి, జిఎస్‌టి, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ లైసెన్స్, విజిటర్స్ ఐడి కార్డులనుఆకస్మిక తనిఖీ నిర్వహించి, అక్కడ పరిస్థితులను పరిశీలించారు. స్థానికేతర పోలీసు అధికారులతో 77 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ఒక్కొక్క బృందంలో ఒక ఇంచార్జ్ ఆఫీసర్, ఒక ఉమెన్ పీసీతో పాటు మరో ముగ్గురు సిబ్బందితో ఏర్పాటు చేసి ఈ తనిఖీలను జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. జిల్లా వ్యాప్తంగా 77 బృందాలచే హోటళ్ళు, లాడ్జిలను ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారుల తనిఖీలలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. హోటళ్ళు లాడ్జీలలో 31 మాత్రమే ఫైర్ ఎన్‌ఒసి కలిగి ఉన్నవని, 34 మాత్రమే జిఎస్‌టి సర్టిఫికేట్ కలిగి ఉన్నట్లు గుర్తించారు. 36 మాత్రమే ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉన్నట్లు, 23 మాత్రమే ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ సర్టిఫికేట్ కలిగి ఉన్నట్లు పోలీసుల పరిశీలనలో వెల్లడైంది. 59 హోటల్లో మాత్రమే సిసిటివి కెమెరాలు కలిగి ఉన్నట్లు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘనలకు గానూ సంబంధిత పోలీస్ అధికారులు పబ్లిక్ సేఫ్టీని దృష్టిలో పెట్టుకొని చట్ట పరిధిలో తీసుకోవాల్సిన తగు చర్యల గురించి ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం సీసీ కెమెరాలు తప్పని సరిగా అన్ని హోటళ్ళు లాడ్జిలలో ఏర్పాటు చేసుకోవాలని, లేనిచో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. లాడ్జిల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగించబడతాయని, నియమాలు ఉల్లంఘించిన అన్ని స్థావరాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ, డయల్ 112కు గానీ తెలియచేయాలని ప్రజలకు ఆమె సూచించారు.




## పట్టణాభివృద్ధిలో ప్రణాళికా విభాగం కీలకం

విజయవాడ కార్పొరేషన్, నవంబరు 9 ప్రభాతవార్త: అభివృద్ధిలో పట్టణ ప్రణాళికా విభాగం కీలకమైందని, ప్రణాళికా విభాగం తోనే ఎలాంటి అభివృద్ధైనా సాధ్యమని, క్షేత్ర స్థాయి విధుల నిర్వహణలో అనేక ఒత్తిడులు, సవాళ్ళను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నగరంలో నిర్వహించిన అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్‌కు క్షేత్ర స్థాయి సిబ్బంది కొరత ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు భర్తీ కావడం లేదని, పట్టణాల్లో ప్లానింగ్ సెక్రటరీలకు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతులు కల్పిస్తే క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. సభ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులకు నూతనంగా సర్వీస్ రూల్స్ ఏర్పాటుపై ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఎసిపి మోహన్‌బాబు, జోనల్ అధ్యక్షుడు వసీంబేగ్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఆర్డీడీపీ నాయుడు, నాలుగో జోన్ అధ్యక్షులు రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, జి.కృష్ణ, రతన్‌రాజు, టీపీఎస్ సునీత, మతీన్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.



## కాపు ఉద్యమానికి ఆద్యుడు మిరియాల

విజయవాడ, నవంబరు 9 ప్రభాతవార్త: కాపుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడి ఉద్యమానికి ఆద్యుడుగా నిలిచిన మిరియాల వెంకటరావును స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. కాపు రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గాజువాక శ్రీకృష్ణ దేవరాయ కన్వెన్షన్‌లో ఆదివారం కాపునాడు వ్యవస్థాపకుడు మిరియాల వెంకటరావు 11వ వర్ధంతి సభ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా పల్లా శ్రీనివాస్, పివిఎన్ మాధవ్‌లు పాల్గొని మిరియాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపులకు రాజకీయంగా అన్యాయంగా జరుగుతోందంటూ 1988లో ఆయన విజయవాడలో ఇరవై లక్షల మందితో సమావేశం ఏర్పాటు చేసి, కాపునాడును ఏర్పాటు చేశారని, నాటి నుంచి కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షుడిగా కొనసాగారని కాపు, తెలగ, ఒంటరి, తూర్పుకాపు, మున్నూరు కాపులను ఏకతాటికిపై తీసుకొచ్చేందుకు కృషి చేసి కాపులకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాలని, విద్య, ఉద్యోగాల్లో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ పలు సందర్భాల్లో ఉద్యమించారన్నారు. కూటమి ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పారు. సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం సాగించిన వెంకటరావును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కెఆర్‌పిఎస్ రాష్ట్ర చైర్మన్ చనమళ్ల ప్రసాదరావు, రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాసరావు, అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ఎనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు, అడ్‌హక్ కమిటీ చైర్మన్ గుడివాడ అమ్మన్న, అప్పల రామ్మూర్తి, గంధం వెంకటరావు, వెంకట రమణ, నీరుకొండ రామచంద్రరావు, కర్రి నాగేశ్వరరావు, రామారావు, సిరసపల్లి నూకరాజు, బోగాది సన్యాసిరావు, కళావతి, అమ్మజీ, రౌతు గోవింద్, మహేష్ పాల్గొన్నారు.

10-11pg10exVRS 12 ong.qxd:10-11pg10exVRS.qxd 09/11/2025 10:12 Page 1



ఆట

# హాంగ్‌కాంగ్ సిక్సస్: ఛాంపియన్‌గా పాకిస్థాన్

## 43 పరుగుల తేడాతో కువైట్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ జట్టు హాంగ్ కాంగ్ సిక్సస్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన 2025 ఎడిషన్ ఫైనల్లో కువైట్‌పై 43 పరుగుల తేడాతో గెలుపొంది, ఆరోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ నిర్ణీత 6 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 135 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ అబ్బాస్ అఫ్రిది (11) కువైట్ బౌలర్లను చీల్చి చెండాడాడు. ఓపెనర్లు అబ్దుల్ సమద్ (42), ఖ్వాజా నఫే (22) సైతం చెలరేగిపోయారు. మిగిలిన బ్యాటర్లలో షాహిద్ అజీజ్ డకౌట్ కాగా, మాజ్ సదాకత్ 10, షెహజాద్ 4 పరుగులతో అజేయంగా నిలచారు. కువైట్ బౌలర్లలో మీట్ భావ్సర్ 3 వికెట్లు తీశాడు. ఇక భారీ లక్ష్య ఛేదనలో కువైట్‌కు మెరుపు ఆరంభం లభించినప్పటికీ ఆ తర్వాత




వరుసగా వికెట్లు కోల్పోవడంతో 5.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 92 పరుగులకే పరిమితమైంది. మాజ్ సదాకత్ 3 వికెట్లు తీసి కువైట్ వెన్ను విరిచాడు. ముహమ్మద్ షెహజాద్, అబ్బాస్ అఫ్రిది, అబ్దుల్ సమద్ తలో వికెట్ తీశారు. కువైట్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు అద్నాన్ ఇద్రీస్ (30), మీట్ భావ్సర్ (33) చెలరేగినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఆ తర్వాత వచ్చిన బిల్లాల్ తహిర్ (6), రవీజా సందరువన్ (1), కెప్టెన్ యాసిన్ పటేల్ (14) తక్కువ స్కోర్లకే ఔట్ అయ్యారు. మొహమ్మద్ షఫిక్ డకౌటయ్యాడు. కాగా ఈ టోర్నీలో ఇప్పటికే భారత్ నేపాల్, యూఏఈ, కువైట్, శ్రీలంక వంటి పసికూన చేతుల్లో ఓడి క్వార్టర్ ఫైనల్స్‌కు కూడా చేరకుండానే నిష్క్రమించింది.



# ఎయిర్ రైఫిల్‌లో వరల్డ్ ఛాంపియన్‌గా రవీందర్

## ఎలావెనిల్‌కు కాంస్యం


**న్యూఢిల్లీ:** పురుషుల50 మీటర్ల పిస్టల్‌లో రవీందర్ సింగ్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. అలాగే మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో ఎలావెనిల్ వలరివన్ కాంస్యం గెలుచుకుంది. భారత సైన్యంలో 29 ఏళ్ల నాయక్ సుబేదార్ అయిన రవీందర్ పిస్టల్ ఈవెంట్‌లో స్వర్ణం సాధించడం ద్వారా తన షూటింగ్ కెరీర్‌లో అతి పెద్ద విజయాన్ని సాధించాడు. అలాగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రెండు సార్లు ఒలింపియన్‌ఎలావెనిల్ వలరివన్ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి ఆకట్టుకునే ప్రదర్శనతో ముందు కొచ్చింది. ఫైనల్‌లో ఆధిక్యం సాధించిన తర్వాత 26 ఏళ్ల ఎలావెనిల్ టాప్ పోడియం స్థానాన్ని కైవసం చేసుకునే ప్రయత్నంలో ఆమె 19వ షాట్‌లో 10.0 స్కోరు చేసి 3వ స్థానానికి పడిపోయింది. 22వ షాట్‌లో పేలవమైన 9.9 స్కోరుతో 232.0 పాయింట్లు సంపాదించి మూడవ స్థానంలో నిలిచింది. దక్షిణ కొరియాకు చెందిన 2024 పారిస్ గేమ్స్ ఛాంపియన్ బాన్ హ్యోజిన్ 255 స్కోరుతో స్వర్ణం గెలుచుకుంది. అయితే 19వ షాట్ వరకు ఎలావెనిల్ కంటే వెనుకబడిన చైనా జూనియర్ ప్రపంచ ఛాంపియన్ వాంగ్ జీఫీ 254 స్కోరుతో రజతం సాధించింది. కాగా ఎలావెనిల్, మేఘన సజ్జనార్ మరియు శ్రేయ అగర్వాల్‌లతో కూడిన భారత మహిళల జట్టు 1893.3 పాయింట్లతో కాంస్యం గెలుచుకోగా, చైనా (1901.7) మరియు దక్షిణ కొరియా (1899.9) వరుసగా స్వర్ణం మరియు రజతం గెలుచుకున్నాయి.

# టీమిండియా వైఫల్యాలు

## 100 రన్స్ కూడా చేయలేని స్టార్లు.. పాఠం నేర్వని పరాభవాలు

**న్యూఢిల్లీ:** టీమిండియా తరచూ వైఫల్యాలను మూటగట్టుకుంటోంది. గత వైఫల్యాల నుండి పాఠం నేర్వకపోవడంతో ఓనమాలు రాని, పసికూన జట్ల చేతిలో కూడా దారుణంగా పరాభం పాలవుతోంది. తాజాగా క్రికెట్‌లో పసికూన కువైట్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో 5.4 ఓవర్లలో 79 పరుగులకే టీమిండియా ఆలౌటైంది. భారత జట్టు టీ20 చరిత్రలో కొన్ని మ్యాచ్‌లలో 100 పరుగుల మార్కును కూడా చేరుకోలేకపోయింది. మెల్‌బోర్న్‌లో (2008, ఫిబ్రవరి) ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 74 పరుగులు చేసిన టీమిండియా టీ20 చరిత్రలో అత్యల్ప స్కోరుగా నమోదైంది. ఆ మ్యాచ్‌లో ఇర్ఫాన్ పఠాన్ (26) మాత్రమే కొంతసేపు క్రీజులో నిలబడగలిగాడు. జట్టు 17.3 ఓవర్లలోనే కుప్పకూలి, మ్యాచ్‌ను దారుణంగా కోల్పోయింది. అలాగే న్యూజిలాండ్‌తో టీ20 ప్రపంచ కప్









2016 ప్రారంభ మ్యాచ్‌లో భారత్ దారుణంగా ఓడిపోయింది. న్యూజిలాండ్ స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌లను ఉక్కిరిబిక్కిరి చేశారు. మిచెల్ శాంట్నర్, ఇష్ సోధి బౌలింగ్ ముందు మొత్తం జట్టు 18.1 ఓవర్లలో కేవలం 79 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక కొలంబోలో శ్రీలంక (2021)తో జరిగిన మ్యాచ్‌లో 81 పరుగులే టీమిండియా కష్టం మీద చేయగలిగింది. కోవిడ్ కాలంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టులో చాలా మంది ఆటగాళ్లు ఐసోలేషన్‌లో ఉన్నారు. యువకులతో కూడిన జట్టు శ్రీలంక బౌలర్ల ముందు కష్టపడి, 20 ఓవర్లలో కేవలం 81 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇది భారత టీ20 చరిత్రలో అత్యంత బలహీనమైన బ్యాటింగ్ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచింది. దక్షిణాఫ్రికా (2015)తో కటక్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్లు విఫలమయ్యారు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్లు మొదటి నుంచీ ఒత్తిడి తెచ్చారు. మొత్తం జట్టు 17.2 ఓవర్లలో కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయింది. మరోసారి శ్రీలంక (2016) చేతిలో పరాభం చెందింది. పుణెలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత స్టార్ బ్యాటింగ్ లైనప్ మళ్లీ దారుణంగా కుప్పకూలింది. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ కసున్ రజితా తన అరంగేట్ర మ్యాచ్‌లోనే 3 వికెట్లు పడగొట్టి భారత్‌ను షాక్‌కు గురిచేశాడు. మొత్తం జట్టు 18.5 ఓవర్లలో కేవలం 101 పరుగులు మాత్రమే చేయగలిగి మ్యాచ్‌ను కోల్పోయింది.

# శ్రీలంక చేతిలో టీమిండియా చిత్తు

**న్యూఢిల్లీ:** హాంగ్ కాంగ్ సిక్సెస్-2025 టోర్నమెంట్‌ను భారత్ జట్టు ఓటమితో ముగించింది. ఆదివారం శ్రీలంకతో జరిగిన పౌల్ గ్రూప్ మ్యాచ్‌లో 48 పరుగుల తేడాతో భారత్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 6 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 138 పరుగుల భారీ స్కోర్ సాధించింది. లాహిరు సమరకూన్ (14 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లతో 52), కెప్టెన్ మధుశంక (15 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 52) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెరేగారు. భారత్ బౌలర్లలో ప్రతీ ఒక్కరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అనంతరం 139 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 90 పరుగులకే పరిమితమైంది.




భారత్ బ్యాటర్లలో భరత్ చిప్లి (13 బంతుల్లో 41) టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ స్టువర్ట్ బిన్నీ (9బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో25) మెరుపులు మెరిపించాడు. ఈటోర్నీలో భారత్‌కు ఇది నాలుగో ఓటమి. అంతకు ముందు కువైట్, యూఏఈ, నేపాల్‌వంటిపసికూన చేతుల్లో మెన్ ఇన్ బ్లూ పరాజయం పాలైంది. దినేష్ కార్తీక్, రాబిన్ ఊతప్ప, బిన్నీ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ కూడా భారత్ క్వార్టర్ ఫైనల్‌కు చేరడంలో విఫమైంది.

# మూడో టి20లో న్యూజిలాండ్ విక్టరీ

**న్యూఢిల్లీ:** మూడో టీ20లో ఉత్కంఠ భరితమైన ముగింపులో న్యూజిలాండ్ వెస్టిండీస్‌ను చిత్తుగా ఓడించింది. దీంతో ఐదు ఆటల సిరీస్‌లో న్యూజిలాండ్ 2-1 ఆధిక్యంలో నిలిచింది. ఆదివారం జరిగిన మూడో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై న్యూజిలాండ్ 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. సీమర్ కైల్ జేమిసన్ వరుసగా రెండో మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో చేసిన




స్కోరుతో ఈ విజయం సాధ్యమైంది. నెల్సన్‌లో న్యూజిలాండ్ సాధించిన తొమ్మిది వికెట్లకు 177 పరుగుల స్కోరును అధిగమించే అవకాశం ఉన్నా కానీ రొమారియో షెపర్డ్ తన కెరీర్‌లో అత్యుత్తమ 49 పరుగుల కోసం చివరి బంతికి డీప్ బౌలర్‌గా క్యాచ్ ఇచ్చి 168 పరుగుల వద్ద ఔటయ్యాడు. 13వ ఓవర్లో వెస్టిండీస్ ఎనిమిది వికెట్లకు 88 పరుగులు చేసి ఆశలు వదులుకున్నట్లు అనిపించింది. ఆ తర్వాత షెపర్డ్ తోటి సీమర్ షమర్ స్ప్రింగర్ బంతిని క్లీన్ గా బౌండరీకి కొట్టడం ప్రారంభించారు. ఈ జంట కేవలం 6.3 ఓవర్లలోనే 78 పరుగులు జోడించారు. ఆ తర్వాత స్ప్రింగర్ అద్భుతంగా బౌలింగ్ చేసి జాకబ్ డఫీ బౌలింగ్‌లో 39 పరుగులు చేసి ఒక ఓవర్ మిగిలి ఉండగానే బౌలింగ్ చేశాడు.

గెలవడానికి 12 పరుగులు అవసరమైనప్పుడు, చివరి జంట జేమిసన్ వేసిన మొదటి 4 బంతుల్లో కేవలం రెండు మాత్రమే స్కోర్ చేయగలిగింది. ఓపెనర్ డెవాన్ కాన్వే 34 బంతుల్లో 56 పరుగులు చేసి రనౌట్ కావడంతో న్యూజిలాండ్ తన లక్ష్యాన్ని కోల్పోయింది. డారిల్ మిచెల్ మిడిల్ ఆర్డర్‌లో (41) ఆకట్టుకున్నాడు. 31 పరుగులతో అలిక్ అథనాజ్, 24 పరుగులు చేసిన అకీమ్ అగస్టే వెస్టిండీస్ లక్ష్యాన్ని ఛేదించడానికి స్థిరమైన ఆరంభాన్ని అందించినా 35 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోవడం వారి ఆశలను దెబ్బతీసింది. డఫీ 36 పరుగులకు మూడు, ఇష్ సోధి 34 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టారు.

# మెహుల్‌చోక్సీ ఆస్తులు వేలానికి కోర్టు అనుమతి

**ముంబయి, నవంబరు 9:** పంజాబ్‌నేషనల్ బ్యాంకులో ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా విదేశాల్లో ఉన్న గీతాంజలి ఆభరణాల వ్యాపారి మెహుల్‌చోక్సీకి చెందిన ఆస్తులు వేలం వేసేందుకు ముంబయి కోర్టు అనుమతులు ఇచ్చింది. మొత్తం 13 అరక్షిత ఆస్తులు మెహుల్ చోక్సీకి చెందినవిగా దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈనెల నాల్గవ తేదీ కోర్టు ఈ ఆస్తులు వేలంద్వారా సమకూరిన సొమ్మును విచారణజరుపుతున్న కోర్టులో డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఎఫ్‌డిలుగా కోర్టుపేరిట డిపాజిట్‌చేయాలని, అన్ని అనుబంధ వ్యయాలు,



ఖర్చులను ఈ సొమ్మునుంచి మినహాయించుకున్న తర్వాత డిపాజిట్లుగా మార్చాలని సూచించారు. కేవలం అరక్షిత ఆస్తులు మాత్రమే వేలం వేస్తారని సెక్యూరిటీ ఉన్న రుణదాతలు చెపుతున్న ఆస్తులజోలికి వెళ్లవద్దని దర్యాప్తు ఏజెన్సీలను ఆదేశించింది. విచారణముగిసిన వెంటనే ఈసొమ్ముపై నిర్ణయం తీసుకుంటామని న్యాయమూర్తి ప్రకటించారు. బీరీవాలిలో నాలుగు ప్లాట్లు ఉన్నాయి. వాటి విలువ 2.6 కోట్లు ఉంటుందని అంచనా. భారత్ డైమండ్ బౌర్స్ పేరిట బాంద్రా కుర్లా కాంప్లెక్‌సలో ఒక యూనిట్ ఉంది. 14 పార్కింగ్ స్పేస్‌లు మొత్తం 19.7 కోట్ల విలువైనవిగా చెపుతున్నారు. అలాగే గోరేగాంవ్ ఈస్ట్‌ల ఆరు, ఉద్యోగ్‌నగర్‌లో ఒకటి, పారిశ్రామిక గేలాలు ఉన్నాయి జైపూర్ కేంద్రంగా వెండి ఇటుకల తయారీ, విలువైన రాళ్లుశుద్ధిచేసే యంత్రాలను కూడా వేలానికి ఉంచారు. 2018లో ఈ ఆస్తుల విలువను మదింపుచేసారు. ఈ విలువల ఆధారంగానే ఇపుడు ఈ ఆస్తులు వేలానికి వస్తున్నాయి.

# టాప్ ఏడు సంస్థల మార్కెట్ విలువల్లో భారీ క్షీణత

**ముంబయి, నవంబరు 9:** దేశంలోని టాప్ పది సంస్థల్లోని ఏడు సంస్థల మార్కెట్ విలువలు భారీగా క్షీణించాయి. ఈ వారంలో ఈ క్షీణత మొత్తం 88,635.28 కోట్లుగా ఉంది. భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్ సంస్థలు భారీగా దెబ్బతిన్నాయి. బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ 722.43 పాయింట్లు క్షీణిస్తే నిఫ్టీ కూడా 229.8 పాయింట్లు ఈ వారంలో క్షీణించింది. అందువల్లనే ఈక్విటీల్లోని టాప్ మార్కెట్ సంస్థల్లో విలువలు కరిగిపోయాయి. అంతర్జాతీయ పరిణామాలు, సుంకాల ఒత్తిళ్లు, డాలర్ రూపాయి మారకం విలువలే కీలకమని తెలుస్తోంది. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్,


వాణిజ్యం



ఐసిఐసిఐబ్యాంకు, ఇన్ఫోసిస్, హిందూస్థాన్ యూనిలీవర్‌లు ఎక్కువ దెబ్బతిన్నాయి. మరోవైపు భారతీయ స్టేట్‌బ్యాంకు, బజాజ్‌ఫైనలన్స్, ఎల్‌ఐసి సంస్థలు మాత్రమే ఈ వారం లాభపడ్డాయి. ఎయిర్‌టెల్ మార్కెట్ విలువలు 30,506.26 కోట్లు క్షీణించి 11,41,048.30 కోట్లకు చేరితే టిసిఎస్ కూడా 23,680.38 కోట్లు క్షీణించి 10,82,658.42 కోట్లకు చేరింది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్ 12,253.12 కోట్లుక్షీణించి 5,67,308.81 కోట్లకు చేరింది. అలాగే రిలయన్స్ కూడా 11,164.29 కోట్లు క్షీణించి 20,00,437.77 కోట్లుగా నమోదయింది. ఇక హెచ్‌డిఎఫ్‌సి ఎంక్యాప్‌కూడా 7303.93 కోట్లు తగ్గి 15,11,375.21 కోట్లుగా ఉంది. ఇన్ఫోసిస్ 2139.52కోట్లు క్షీణించి 6,13,750.48 కోట్లకు చేరింది. ఐసిఐసిఐబ్యాంకు 1587.78 కోట్లు క్షీణించి 9,59,540.08 కోట్లకు చేరింది. ఎల్‌ఐసి పరంగా 18,469 కోట్లుపెరిగి 5,84,366.54కోట్లకు మార్కెట్ విలువలుపెరిగాయి. అలాగే ఎస్‌బిఐ కూడా 17,492.02 కోట్లుపెరిగి 8,82,400.89 కోట్లకు చేరింది. బజాప్‌ఫైనాన్స్‌కుడా 14,965.08 కోట్లకుచేరి 6,63,721.32 కోట్లకు పెరిగింది. ఇక మార్కెట్‌విలువలపరంగారిలయన్స్ ఇప్పటికీ టాప్ వన్‌గానే నిలిచింది. ఆ తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బిఐ, బజాజ్‌ఫైనాన్స్, ఇన్ఫోసిస్, ఎల్‌ఐసి, హిందూస్థాన్ యూనిలివర్‌లు నిలిచాయి.

# బెజోస్ మాజీ భార్య రూ.1.70 లక్షల కోట్ల విరాళాలు!

**శాన్‌ఫ్రాన్సిస్కో, నవంబరు 9:** ప్రపంచ కుబేరుడు, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మాజీ భార్య మెకంజీ స్కాట్ తన ఉదారతతో వార్తల్లో నిలిచారు. విడాకుల తర్వాత లభించిన సంపదలో అధిక భాగాన్ని ఆమె దాతృత్వానికే కేటాయిస్తున్నారు. 2020 నుంచి ఇప్పటివరకు ఆమె ఏకంగా 19.25 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 1.70 లక్షల కోట్లు) విరాళంగా అందించి రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం మెకంజీ స్కాట్ తన యీల్డ్ గివింగ్ అనే దాతృత్వ సంస్థ ద్వారా ఈ భారీ విరాళాలను అందిస్తున్నారు.



విద్య, విపత్తు నిర్వహణ, ఇతర సామాజిక అంశాలపై పనిచేస్తున్న అనేక స్వచ్ఛంద సంస్థలకు ఆమె ఆర్థిక చేయూతనిస్తున్నారు. ముఖ్యంగా ఆమె ఇచ్చే నిధులు అన్‌రిస్ట్రిక్టెడ్ గ్రాంట్స్ కావడంతో ఆయా సంస్థలు తమ అవసరాలకు అనుగుణంగా ఆ డబ్బును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. 2019లో జెఫ్ బెజోస్‌తో విడాకులు తీసుకున్న సమయంలో అమెజాన్ కంపెనీలో ఆమెకు 4 శాతం వాటా లభించింది. దీని విలువ దాదాపు 139 మిలియన్ షేర్లు. అప్పటి నుంచి తన వాటాను క్రమంగా విక్రయిస్తూ వస్తున్న మెకంజీ, ఆ వచ్చిన డబ్బును పూర్తిగా దానధర్మాలకే కేటాయిస్తున్నారు. ఇప్పటివరకు తన వాటాలో 42 శాతం అంటే దాదాపు 58 మిలియన్ షేర్లను ఆమె విక్రయించారు. ఇంత భారీ మొత్తంలో నిరంతరం విరాళాలు అందిస్తున్నప్పటికీ, మెకంజీ స్కాట్ నికర ఆస్తుల విలువ ఇంకా 35.6 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 3.15 లక్షల కోట్లు)గా ఉంది. సంపదను సమాజ హితం కోసం వెచ్చించడంలో ఆమె ప్రపంచవ్యాప్తంగా ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

# భారత్ స్కాచ్ విస్కీకి గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్

## 19.2 కోట్ల బాటిళ్లకు పైగా ఎగుమతులు



**న్యూఢిల్లీ, నవంబరు 9:** భారత్ స్కాచ్ విస్కీ మార్కెట్ రానున్న కొన్నేళ్లలో ఇతర అన్ని దేశాలను అధిగమించి ప్రపంచ మార్కెట్ లీడర్‌గామారుతుందని స్కాచ్ విస్కీ అసోసియేషన్‌ప్రకటించింది. శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా ఉన్న భారత్ ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న ఫ్రాన్స్‌ను అధిగమించింది. 192 మిలియన్ల బాటిళ్లు ఎగుమతులుచేసింది. విలువలపరంగా ప్రపంచంలో ఐదో అతిపెద్దదేశంగా భారత్‌నిలిచింది. దిగుమతి సుంకాలు తగ్గి, కొత్త వాణిజ్య దేశాలుకలిసివస్తే ప్రపంచంలోనే అగ్రగామిగా భారత్ విస్కీ ఎగుమతుల్లో నిలుస్తుందని అసోసియేషన్ చెపుతోంది. యుకె,భారత్‌లమధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కూడా ఇందుకు కలిసొస్తున్నదని అసోసియేషన్ చీఫ్ మార్క్ కెంట్ వెల్లడించారు.

భారతీయ మాల్ట్ విస్కీ అసోసియేషన్ ఈసందర్భంగా కొత్త భాగస్వామ్యాలకు వస్తే భారత్ స్కాచ్‌విస్కీకి మరింత మార్కెట్ లభిస్తుందని చెపుతున్నారు. బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంవల్ల సుంకాలు విస్కీ, జిన్‌లపై 150 శాతంనుంచి 75శాతానికి తగ్గుతాయి. ఆ తర్వాత పదో ఏడాది నాటికి 40శాతానికి తగ్గుతాయని అంచనా. తక్కువ సుంకాలు ఉంటే అంతర్జాతీయంగా మరింత మార్కెట్ పెరుగుతుందని చెపుతున్నారు. ఇప్పటికే యూరోప్ ఇతర దేశాల్లో భారత్‌స్కాచ్ విస్కీకి మంచి మార్కెట్ ఉంది. అమెరికా సుంకాలు ఆదేశంతో వాణిజ్యడీల్‌కొలిక్కివస్తే అమెరికాతోపాటు ఇతర ఆసియా దేశాలకు సైతం మార్కెట్ పెరుగుతుందని అసోసియేషన్ చీఫ్ తెలిపారు.



# అమెరికా దిగుమతులపై 87.82 మిలియన్ డాలర్ల సుంకాలు!

**న్యూఢిల్లీ, నవంబరు 9:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విధిస్తున్న దిగుమతి సుంకాలకు ధీటుగా భారత్ కూడా అమెరికా ఉత్పత్తులపై 87.82 మిలియన్ డాలర్ల సుంకాలను ప్రతిపాదించింది. ప్రపంచ వాణిజ్యసంస్థకు ఈ ప్రతిపాదనలిచ్చింది. భారతీయ రాగి ఎగుమతులను పరిరక్షించుకునేందుకు అమెరికా సుంకాలనుంచి రాయితీలు పొందలేకపోతే ఈ సుంకాలు హెచ్చరించింది. రాగి దిగుమతులపై 50శాతం సుంకాలు విధించడాన్ని అమెరికా సమర్థించుకోవడమేకాకుండా భారత్‌సుంకాలను వ్యతిరేకించింది.

భారత్‌నుంచి అమెరికాకు దిగుమతి అవు తున్న ఉత్పత్తులపై సుంకాలవల్లసుమారు 182. 54 మిలియన్ డాలర్లు భారంపడుతుందని వీటి లోనే సుంకాల వసూళ్లు కింద 87.82 మిలి యన్ డాలర్లు ఉంటాయని వెల్లడించింది. అందుకు అనుగుణంగానే అమెరికా రాయితీలు రద్దుచేస్తే అందుకు అంతేస్థాయిలో అంతే మొత్తంలో సుంకాలను అమెరికానుంచి దిగుమ తయ్యే వాటిపై విధించకతప్పదని స్పష్టంచేసింది. రాగి ఉత్పత్తుల దిగుమతులపై జులై 30 నుంచి కూడా అమెరికా సుంకాలు విధిస్తోంది. 50శాతం సుంకాలపేరిట అన్ని రాగి ఉత్పత్తుల దిగుమతుల పైనా విధిస్తోంది.

# 15 లక్షల టన్నుల చక్కెర ఎగుమతులకు కేంద్రం అనుమతి

**న్యూఢిల్లీ, నవంబరు 9:** కేంద్రం చక్కెర మిల్లులకు 15 లక్షల టన్నుల చక్కెరను ప్రస్తుత సీజన్‌లో ఎగుమతులకు అనుమతించింది. కేంద్ర వినియోగవ్యవహారాలమంత్రి ప్రహ్లాద్‌జోషి వివరాలప్రకారం 50శాతం ఎగుమతి సుంకం మొలాసెస్‌పై విధించిన ఈ సుంకాన్ని రద్దుచేసామని కర్ణాటక సిఎం సిద్ధరామయ్యకు రాసిన లేఖలో వివరించారు. 2025-26 సీజన్‌కు మాత్రమే 15 లక్షల టన్నులు ఎగుమతులు అనుమతిస్తున్నట్లు తెలిపారు. అయితే ఎప్పటినుంచి అనుమతి ఉంటుందన్నది వివరించలేదు. అయితే మిల్లర్లు మాత్రం 20 లక్షల టన్నుల చక్కెరను అనుమతించాలని కోరుతున్నారు.



భారతీయ చక్కెర, బయో ఎనర్జీ ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ జనరల్ దీపక్ బల్లాని మాట్లాడుతూ ఈనిర్ణయం వల్ల భారత్‌లో ధరలను క్రమబద్ధీకరించే అవకాశం ఉంటుందని, అంతేకాకుండా ఈసీజన్‌లో మంచి ఉత్పత్తిని సాధించగలుగుతామని అన్నారు. కొంతమేరకయినా నిల్వలు బయటకు పోతాయని, మరికొంత దేశీయ మార్కెట్‌కు సరిపోతుందన్నారు. ఈ సీజన్‌లో 18.5శాతం చక్కెర ఉత్పతినత పెరిగి 30.95 మిలియన్ దన్నులవరకూ ఉంటుందని 3.4 మిలియన్‌టన్నులు ఇథనాల్ ఉత్పత్తికి బదలాయించినా చక్కెర ఉత్పత్తి ఈసీజన్‌లో పెరుగుతుందన్నారు. రాష్ట్రాల్లో కూడా మహారాష్ట్ర, కర్ణాటక వంటి ప్రాంతాల్లో చెరకు దిగుబడి భారీగాపెరిగిందని తెలిపారు. ఎక్స్ మిల్లుధరలు కింద క్వింటాలుకు ధరలు 3370నుంచి 37003.930కి పెంచారు. ఈసారి దిగుబడి పెరగడంతో మిగులు చెరకును ఇథనాల్ ఉత్పత్తికి వినియోగించాలని కేంద్రం సూచిస్తోంది. ఇథనాల్ 20శాతం బ్లెండింగ్‌లో 1001కోట్ల లీటర్లకు పెరిగిందని తెలుస్తోంది. ఇథనాల్ వడ్డీరాయితీ పథకం కింద కేంద్రం ఇప్పటికే 435.42 కోట్లు కేటాయించింది. ఒక్క కర్ణాటకలోనే ఇథనాల్ కేటాయింపులు డిస్టిలరీలకు 85 కోట్ల లీటర్లుగా ఉంది. ఈసారి 133 కోట్ల లీటర్ల కేటాయింపు జరిగింది. దీనివల్ల చక్కెర మిల్లులకు ప్రత్యామ్నాయ రాబడులు పెరుగుతాయని కేంద్ర మంత్రి కూడా అంచనావేసారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps